www.jagritiweekly.com

సంపుటి : 77 సంచిక : 21 పుటలు : 52

జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి ఫాల్గుణ బహుళ తదియ

17-23 మార్చి 2025

వెల : ₹20/-

'ప్రకృతి విరుద్ధమైన
ప్రగతి ప్రమాదకరమే!'

ఎస్ఎల్బీసీ

సొరంగంలో మరణ మృదంగం

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

రాయచోటి ఘటనకు నిరసనగా..

నంద్యాల
విశ్వ హిందూ పరిషత్
పశ్చిమ గోదావరి జిల్లా
పశ్చిమ గోదావరి
విజయనగరం
విశ్వ హిందూ పరిషత్
విజయవాడ
నర్సరావుపేట
కర్నూలు
తిరుపతి

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
040-27561453 / 9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - 9959991304

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 సంవత్సర చందా రూ.850

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

- సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

చిన్న చిన్న పాకిస్తాన్‌లకు ప్రపంచంలో చాలా చోట్ల విత్తనాలు పడ్డాయి. అవి చాలాచోట్ల మొలకలెత్తాయి కూడా. ఖండాంతరాలకు ఆవల ఉన్న పారిస్ శివార్లలో ముస్లిమేతరులకు ప్రవేశమే లేదని చదువుతున్నాం. ఆంగ్లేయుల రాజధాని లండన్ మేయర్‌గా మూడు పర్యాయాలు ముస్లిం ఎన్నికయ్యాడని, అక్కడ ముస్లిం మతోన్మాద గ్యాంగ్‌లు శ్వేతజాతి బాలికలను వెంటాడడమే పనిగా పెట్టుకున్నాయని నివేదికలు చూశాం. వీటన్నిటికీ ప్రాణం పోసినదే కాబట్టి పాకిస్తాన్‌లో మైనారిటీల పరిస్థితి మాటలకు అందదు. బాంగ్లాదేశ్ కూడా ఆ 'రోగ్' నేషన్‌ను వలచి అదే బాటలో అడుగులు వేస్తున్నది. ఉత్తర భారతదేశంలో కొన్ని చోట్ల చిన్న చిన్న పాకిస్తాన్‌లు మొలకలెత్తడం పాత పరిణామమే. పశ్చిమ బెంగాల్ ఆ మొలకలకి అనువైన వాతావరణం కల్పించింది. చిత్రంగా ఆ విత్తనాలు తెలుగు రాష్ట్రాలలో కూడా పడ్డాయన్న సంగతి బయటపడుతోంది. అవి కూడా మొలకెత్తడం సహజం. కొన్నేళ్లుగా తెలుగురాష్ట్రాలలో జరుగుతున్న పరిణామాలు అందుకు సంబంధించినవే. కానీ బాధితులు ఎక్కువ కాలం మౌనంగా ఉండలేరు. మనోభావాలు నిరంతరం గాయపడుతూ ఉంటే చూస్తూ ఊరుకోరు. వారూ గొంతెత్తుతారు.

ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా రాయచోటిలో మార్చి 4న జరిగిన పరిణామాలు రెండు తెలుగు రాష్ట్రాల హిందువులకు పెను నిద్దుర వదిలించేవే. ప్రభుత్వాలకు గట్టి హెచ్చరికలే. శతాబ్దాల నాటి వీరభద్రస్వామి ఉత్సవం మసీదు దరిదాపులకు కూడా రాకూడదని ఆ పట్టణంలో ముస్లింలు ఆంక్షలు పెట్టడం తెంపరితనమే. తమకూ మత స్వేచ్ఛ ఉందని ప్రకటిస్తూ ముందుకు నడిచిన హిందువుల మీద పోలీసులు దురుసుగా ప్రవర్తించడమే అసలు విషాదం. స్త్రీలు, పిల్లలు అని కూడా చూడకుండా చావగొట్టారు. పైగా ఒక పోలీస్ అధికారి అడ్డగోలుగా చేసిన వాదన నీచంగా ఉంది. తమ మీద హిందువులే దాడికి దిగారని ఆయన ఆరోపణ. వీరభద్రస్వామికి చెందిన దైవమాన్యంలోనే మసీదు కట్టి, ఆ మసీదు సమీపం నుంచే ఆ దేవుడి ఊరేగింపు సాగరాదని ఆంక్షలు పెట్టడం దుండగీడుతనం కాదా? అయినా హిందువులు, హిందూ సంఘాలు మాత్రం రాజ్యాంగబద్ధ చర్యలనే కోరుకుంటున్నారు. తమపై జరిగిన దాడిని రాజ్యాంగబద్ధంగానే ఖండిస్తున్నారు.

శాలివాహన 1946 శ్రీ క్రోధి ఫాల్గుణ బహుళ తదియ

లోపలి పేజీలలో...

ముఖపత్ర కథనం
సారంగంలో మరణ మృదంగం
6లో

18
ధారావాహిక నవల
తూర్పు-పడమర
- గన్నవరపు నరసింహమూర్తి
20లో

నివాళి
గరిమెళ్ల గళార్చనకు శాశ్వత విరామం
44లో

గమనిక: 10-16 మార్చి 2025 సంచికలో 'ధీర' కథా రచయిత్రి జి.వి. హేమలత శర్మ అని తప్పుగా ముద్రితమైనది. రచయిత్రి మావూరు విజయలక్ష్మి. పొరపాటుకు చింతిస్తున్నాం.

జాగృతి

సంపాదకీయం

వీహెచ్‌పీ, హిందూ చైతన్య వేదిక (ఆంధ్రప్రదేశ్) అన్నిట జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రం సమర్పించడమే ఇందుకు నిదర్శనం. ఇందులో విషయాలు విస్తుగొలిపే విధంగా ఉన్నాయి. వారు ఇచ్చిన పత్రికా ప్రకటనలో కూడా ఈ అంశాలను పొందుపరిచారు.

వీరభద్రస్వామి పార్వేట ఉత్సవంలో భాగంగా మసీదు వద్ద నుంచి వెళుతున్న పల్లకీ మీద ముస్లిం మతోన్మాదులు రాళ్లతో దాడి చేసి మసీదులోకి పారిపోయారు. ఇదంతా పోలీసుల కళ్లెదుటే జరిగిందని వేదిక ఆరోపిస్తున్నది. తమ పట్ల ఇంత కనికరం చూపిన పోలీసులను కూడా ముస్లిం మతోన్మాదులు

రాయచోటి పాఠాలు

వదిలిపెట్టలేదు. తర్కీదు పొంది వచ్చిన నేరగాళ్ల రీతిలోనే పోలీసుల మీద దాడి చేశారు. ఈ పోలీసులు హిందువుల మీద కేసులు బనాయించారు. రాజ్యాంగబద్ధంగా వ్యవహరిస్తూ ప్రభుత్వాలకు సర్వదా సహకరించే హిందువుల పట్ల ఇదీ పోలీస్ వైఖరి. నిరంతరం ఈ దేశాన్నీ, ఈ ప్రభుత్వాలనీ, ఈ రాజ్యాంగాన్నీ నిరాకరించే, ఎద్దేవా చేసే ముస్లిం మతోన్మాదులకు స్వేచ్ఛను ఇస్తున్నారు. ప్రస్తుతం పరిస్థితి ఏమిటి? హిందువుల ఉత్సవాలలో ఎంతమంది పాల్గొనాలి? వారి ఊరేగింపులు ఏ తీరున జరగాలి? ఏ దారిలో వెళ్లాలి? ఇవన్నీ ముస్లిం మతోన్మాదులు శాసిస్తున్న మాట నిజం. రోడ్ల మీద, రైల్వే స్టేషన్‌లలో, పేవ్‌మెంట్ల మీద, నదులలో నమాజ్‌లు చేస్తూ, మొత్తం ప్రజానీకానికి ఇబ్బందికరంగా తయారైన సమూహం అవతలి మతం వారు ప్రశాంతంగా చేసుకునే ఉత్సవాల మీద ఆంక్షలు పెట్టడం ఏమిటి? ఈ ధైర్యం ఎక్కడిది? ఈ ధోరణిని ప్రభుత్వాలు చూస్తూ ఊరుకోవడం ఏమిటి? హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, బౌద్ధులు, జైనులు మరెవరికైనా మతస్వేచ్ఛ ఒక్కటేనన్న సంగతి ప్రభుత్వాలు కూడా ఎందుకు మరచిపోతున్నాయి? 'మేం కూడా ఓటేస్తేనే ఈ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. మేం ఓటేస్తేనే ప్రభుత్వం ఏర్పడింది!' అని వేదిక తన వినతిపత్రంలో ప్రభుత్వాలకు గుర్తు చేయడం అవసరమేననిపిస్తుంది. దీనిని అంతా సమర్థించాలి.

ఇటీవలి కాలంలో తెలుగు రాష్ట్రాలలో కనీసం 150 హిందూ దేవాలయాల మీద దాడులు జరిగాయి. ఏపీలో రాయచోటి ఉదంతానికి ముందు, ఆరు మాసాలలోనే పెడన, వి.కోట, దాచేపల్లి తదితర ప్రాంతాలలో ఇలాగే ఉత్సవాల మీద ముస్లింలు ఆంక్షలు పెట్టారు. ఇంతకు ముందు ఉన్న వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం హయాంలో వరస పెట్టి ఆలయాలను అపవిత్రం చేసే పని అప్రతిహతంగా సాగిపోయింది. ఇలాంటి హిందూ వ్యతిరేక ధోరణులకి తెలంగాణ కూడా పెట్టింది పేరు. కనిపించని హైదరాబాద్ పాత బస్తీ అల్లర్లు, కనిపించే ఖైంసా అల్లర్లు, సాయిబాబా మందిరంలోనే పూజారి హత్య, ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ధ్వంసం ఇవన్నీ హిందువుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచినవే.

జిహాదీ మనస్తత్వంలో శుద్ధి చేసి వెదజల్లిన పాకిస్తాన్ విత్తనాలు భారత్‌లో చాలాచోట్ల మొలిచి, పెరుగుతున్నాయి. అందుకు తెలుగు రాష్ట్రాలు మినహాయింపు కాదు. ఆ వాస్తవం రెండు రాష్ట్రాల యంత్రాంగాల దృష్టికి రాలేదని అనుకోవడం వ్యర్థం. వీరికి ఇప్పుడు రొహింగ్యాలు తోడయ్యారు. ఏం జరిగినా, హిందువుల మనోభావాలు గాయపడుతున్నా కనీసం స్పందన ఉండడం లేదు. మతోన్మాదం పాకిస్తాన్ భక్త ముస్లింల జన్మహక్కనీ, మనోభావాలు ఎంత దారుణంగా గాయపడినా కిమ్మనకుండా ఉండడం హిందువుల కర్తవ్యమనీ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు భావిస్తూ ఉంటే అది సరికాదు. చిన్న చిన్న పాకిస్తాన్‌లను ఇప్పటికైనా గుర్తించాలి. కూకటి వేళ్లతో పెకలించాలి. లేకపోతే పెను ముప్పు తప్పదు. ★

38లో

కథ

మహావీరుడు

- జి.వి. శ్రీనివాస్



మండలి ఎన్నికల్లో 'కమల' వికాసం (తెలంగాణ)	-	14
విశ్వసనీయతే విజయాలకు మూలం (ఆంధ్రప్రదేశ్)	-	16
అధిక సుంకాలతో అమెరికాకే నష్టం (అంతర్జాతీయం)	-	22
పాకిస్తాన్‌లు పుట్టుకొస్తున్నాయి! (ఉన్మాదం)	-	26
ఇదీ సాధికారత... (మహిళ)	-	28
మణిపూర్‌లో అరాచకశక్తుల ఏరివేత (జాతీయం)	-	30
మినీ ప్రపంచ కప్‌లో భారత్ 'సూపర్ హిట్' (క్రీడ)	-	43
కవితా ప్రక్రియకు పట్టం (సాహిత్యం)	-	45
బాలజాగృతి	-	46
మళ్లీ మొదలైన రీ-రిలీజ్ హంగామా! (సినిమా)	-	50

సొరంగ మరణ మృదంగం

శ్రీశైలం ఎడమ ఒడ్డు కాలువ-ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ఫిబ్రవరి 22న ప్రమాదం జరిగింది. మార్చి 8న ఎట్టకేలకు ఒక నిపుణుడి మృతదేహాన్ని కనుగొనగలిగారు. అంటే వెలికితీత పనులు కూడా ఫలితమివ్వడం లేదు. దీంతో, ఆ ఎనిమిది ప్రాణాలు మట్టిలో సజీవ సమాధి అయ్యాయన్న వాస్తవాన్ని జీర్ణించుకోక తప్పడం లేదు. వారు ప్రాణాలతో ఉండే అవకాశమే లేదని ప్రభుత్వం కూడా నిర్ధారణకు వచ్చింది. కనీసం వాళ్ల అవశేషాలు బయటకు తెచ్చేందుకు నిపుణుల బృందాలు, సాంకేతిక సాయంతో అన్వేషిస్తున్నాయి. 12 సంస్థలు 18 రోజుల నుంచి సాగిస్తున్న వెతుకులాటలో, కేరళ నుంచి రప్పించిన కడావర్ కుక్కల సాయంతో గురుప్రీత్ సింగ్ అనే రాబిన్స్ సంస్థ ఉద్యోగి భౌతికకాయం కనుగొన్నారు. దీనిని వెలికితీయడానికి పది గంటల సమయం పట్టిందని అంటున్నారు. మొదటి రోజు చేయి కనిపించిన చోటే మృతదేహం కనిపించింది. ఇతడు ఆపరేటర్. పంజాబ్‌కు చెందినవారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయన కుటుంబానికి రూ. 25 లక్షలు పరిహారం ప్రకటించింది.

రోజు రోజుకూ రెస్క్యూ ఆపరేషన్ నివేదిక సమర్పించడం తప్ప అందులో చిక్కుకున్న వాళ్ల ఆనవాళ్లు దొరకడంలేదు. అత్యంత భారీ సొరంగ మార్గం కావడం, నీళ్లు, బురద పూర్తిగా నిండి పోతుండటం వంటి పరిణామాలతో రెస్క్యూ ఆపరేషన్ కష్టమవుతోందంటున్నారు.

ప్రమాదం జరిగిన ఫిబ్రవరి 22వ తేదీ నుంచే సహాయక చర్యలు మొదలుపెట్టారు. రెండురోజుల్లో దేశంలోని కీలకమైన రెస్క్యూ బృందాలు, నిపుణుల బృందాలు ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్దకు చేరుకున్నాయి. ప్రకృతి వైపరీత్యాల సమయంలో సహాయక చర్యలను నిర్వహించడంలో ప్రసిద్ధి చెందిన దేశంలోని అగ్రశ్రేణి సంస్థలు నిరంతరం పనిచేస్తున్నాయి. వాటిలో భారత సైన్యం(Indian Army), భారత నావికాదళం (Indian Navy), జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (NDRF), రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (SDRF), జాతీయ జల పరిశోధన సంస్థ, బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ (BRO), సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (SCCL) రెస్క్యూ బృందాలు, SCCL సిల్డ్ క్లియరింగ్ బృందాలు, దక్షిణ మధ్య రైల్వే మెటల్ కటింగ్ నిపుణుల బృందం, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (GSI), భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ సెంటర్ ఫర్ సీస్మోలజీ (NCS)బృందం, గ్రౌండ్ ప్రోబింగ్ రాడార్ అధ్యయనం కోసం నేషనల్ జియోఫిజిక్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (NGRI) బృందం, నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (NDMA), నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (NRSC) వంటి సంస్థల సుశిక్షితులైన నిపుణుల బృందాలు, సహాయక బృందాలు ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్ద రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయి. ఈ నిపుణులందరితో పాటు.. కేరళ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన కడావర్ డాగ్స్ కూడా సొరంగంలో చిక్కుకున్న వాళ్ల ఆనవాళ్ల కోసం అన్వేషిస్తున్నాయి.

టన్నెల్ బోరింగ్ మెషిన్

ఈ ఊహించని ప్రమాదం రాష్ట్రంలోనే కాదు.. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అయితే, ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. సొరంగం తవ్వకం చివరి దశకు చేరింది. ఈ పరిస్థితుల్లో సొరంగం కూలిపోవడం, సొరంగమంతా బురద నిండి పోవడం సవాల్‌గా మారింది. అయితే, అసలు సొరంగం లోపలి పరిస్థితి ఏంటన్నది ఇంకా తెలియడం లేదు. ప్రభుత్వం ఈ ప్రమాదం జరిగినప్పటి నుంచీ వివరాలు పూర్తిగా

గంలా దంగం

బయటకు చెప్పడం లేదన్న అనుమానాలు కలుగుతున్నాయి. అసలు సొరంగం లోపల కూలి పోయిందా? నిర్మాణ పనులు తిరిగి కొనసాగించే అవకాశం ఉందా? ప్రాజెక్టు నిర్మాణం ముందుకు సాగించాలా, లేదా అన్న అంశంలో ఇప్పుడు స్పష్టత రావాల్సి ఉంది. లేదంటే ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు ఏమైనా చేయాలా? అన్నది కూడా ఇప్పుడు కీలకం.

ఇక, సొరంగం లోపల పనిచేస్తున్నప్పుడు ప్రకృతితో పోటీ పడి, సవాల్ చేస్తూ పని చేయాల్సి ఉంటుంది. ఈ పరిస్థితుల్లో లోపల ఉపయోగిస్తున్న మెషినరీ, టన్నెల్ బోరింగ్ మెషీన్ వంటి భారీ యంత్ర సామాగ్రి పనితీరును, వాటిలో తలెత్తే లోపాలను నిరంతరం పరిశీలించాల్సిన అవసరం ఉంటుంది. కానీ, దాదాపు పదేళ్ల పాటు ఈ ప్రాజెక్టు నిర్మాణం సాగలేదని చెబుతున్న ప్రభుత్వం.. ఇప్పుడు తిరిగి నిర్మాణ పనులు కొనసాగించే క్రమంలో యంత్ర సామాగ్రి.. ప్రధానంగా టన్నెల్ బోరింగ్ మిషన్ పనితీరును పూర్తిస్థాయిలో పరిశీలించలేదన్న విమర్శలు వస్తున్నాయి. ప్రాజెక్టును తాము పూర్తి చేస్తున్నామంటూ తమ ఖాతాలో వేసుకునేందుకు ప్రస్తుత ప్రభుత్వం ఆదరా బాదరాగా పనులు చేయిస్తోందని, ఈ క్రమంలో రక్షణ, భద్రతలను గాలికి వదిలేసిందన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

సొరంగంలో చిక్కుకుపోయిన వాళ్ల అవశేషాలను కుటుంబసభ్యులకు అందించే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అలాగే, సొరంగం లోపల ప్రస్తుతం పరిస్థితి ఏంటి? ప్రాజెక్టు నిర్మాణ పనులు మళ్లీ మొదలు పెట్టేందుకు ఎంత సమయం పడుతుంది? లోపల ఎదురయ్యే సవాళ్లు ఏంటి? అన్న వాటిపై సమగ్రంగా అధ్యయనం చేయించిన తర్వాతే తిరిగి పనులు మొదలు పెట్టాలన్న సలహాలు, సూచనలు వస్తున్నాయి.

– గోపగోని సప్తగిరి
ఎంఫిల్, పీహెచ్‌డీ

ఎస్ఎల్‌బీసీలో వెలికితీత చర్యలు

'ప్రకృతి విరుద్ధమైన ప్ర



ఇవాళ తెలంగాణలోనే కాదు భారతదేశ వ్యాప్తంగా శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ నిర్మాణంలో జరిగిన ప్రమాదం చర్చకు వచ్చి, అందరినీ కలచివేస్తున్నది. ఆ ఎనిమిది మందిలో ఏడుగురి ఆచూకీ ఇంకా దొరకలేదు. దేశంలో చాలా నీటి పథకాల వలెనే ఎస్ఎల్బీసీ కూడా జాప్యం శాపానికి గురైంది. 42 ఏళ్ల క్రితం ప్రారంభించినప్పటికీ ఇంతవరకు పూర్తి కాలేదు. నలుగురైదుగురు ముఖ్యమంత్రులను ఈ ప్రాజెక్టు చూసింది. ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం 2026 సంవత్సరానికి పూర్తి చేయాలని సంకల్పించింది. సొరంగంలో పని జరుగుతుండగా కన్వేయర్ బెల్ట్ తెగి, పై కప్పు కూలింది. ఫిబ్రవరి 22న దోమలపెంట అనే చోట ఇది జరిగింది. టన్నెల్ నిర్మాణంలో ప్రమాదానికి కారణాలు ఏమిటి? అవి సాంకేతిక పరమైనవా? నిధుల పరమైనవా? పాలనా పరమైనవా? మరేమిటి? అంటూ ఇప్పుడు అంతా చర్చిస్తున్నారు. సొరంగ మార్గంలో జరిగిన ఆ ప్రమాదం ఏదో ఒక కోణం నుంచే చూడదగినది కాదు. దానికి అనేక కోణాలు ఉన్నాయి. జాప్యం ప్రధాన కారణం. ప్రకృతికి విరుద్ధంగా వెళ్లడం ఒక కారణం, రాజకీయ నాయకుల వైఫల్యం కూడా ఇందులో ఉంది. అలాగే ఇలాంటివి జరగకుండా ఉండాలని మనందరం కోరుకుందాం. ఈ పరిణామం గురించి నీటి పారుదల శాఖలో అనుభవజ్ఞులైన ఇంజనీర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఇంజనీర్‌గా పని చేసిన ఎం వెంకట రంగారెడ్డితో జాగృతి జరిపిన ప్రత్యేక ఇంటర్వ్యూలోని కొన్ని అంశాలు:

ఎస్ఎల్బీసీ (శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగ నిర్మాణం. ఇందులోనే ప్రమాదం జరిగింది)- దేశమంతా వినిపిస్తున్న మాట. ఆ ప్రమాదం జరిగిన తీరు అందరిని కలిచివేస్తోంది. వార్త తెలిసిన వెంటనే ప్రధానమంత్రి కూడా ఫోన్ చేసి కావాల్సిన సహాయం చేస్తామని హామీ ఇచ్చారు, తెలంగాణ ముఖ్యమంత్రికి. ఆ ప్రమాదానికీ, ఆ నిర్మాణం తీరు తెన్నులకీ సంబంధం ఏదైనా ఉందా? అది తప్పించ లేనిదా?

సొరంగమార్గం ద్వారా నీటిని తీసుకువెళ్లే పథకాలలోనే అతి పొడవైన వాటిలో ఒకటి ఎస్ఎల్బీసీ. ఈ ప్రాజెక్టు మన తెలంగాణలో ఉండడం గర్వించదగినది. అదో గొప్ప ప్రాజెక్టు. రెండవది- అంత గొప్ప ప్రాజెక్టును మనం విజయవంతంగా పూర్తి చేశామంటే ఇంకా గొప్ప. ప్రాజెక్టు అయితే మొదలు పెట్టాం. ఆ ప్రాజెక్టుకు కావలసినది టన్నెల్ బోరింగ్ మెషీన్ (టీబీఎం). దీన్ని ప్రత్యేకమైన ఆర్డర్‌తోనే తయారుచేస్తారు. ఆ ఫీల్డ్‌లో ఎంతో అనుభవం ఉంటే గాని చేయలేరు. టీబీఎంను వివిధ పరిమాణాలలో సరఫరా చేయడం కూడా ఉంది. కానీ ఇంత పెద్ద పరిమాణం సాధారణంగా ఉండదు. ఈ పథకం కోసం మాత్రమే వాళ్లు డిజైన్ చేసి తయారు చేసి ఇస్తున్నారు. కాబట్టి ఇందుకు సంబంధించిన యంత్ర పరికరాల తయారీదారులకు కూడా కొన్ని పరిమితులు తప్పవు. ఎస్ఎల్బీసీకి రాబిన్సన్ కంపెనీ (అమెరికా) యంత్రాలు తయారు చేసి ఇచ్చింది. జయప్రకాష్ అసోసియేట్స్ కాంట్రాక్టింగ్ ఏజెన్సీ. ఇక్కడ సాంకేతిక అవసరాలు ఎంత క్లిష్టమో గమనించి, కాంట్రాక్టింగ్ ఏజెన్సీ ముందస్తు జాగ్రత్తలు కూడా తీసుకుంది. అందులో ఒక జాగ్రత్త ఏంటంటే, కాంట్రాక్టింగ్ ఏజెన్సీ యంత్రం కొనుక్కున్నది. వీళ్లే దానిని ఆపరేట్ చేసుకోవాలి. కానీ ఎవరైతే ఆ యంత్రాన్ని సరఫరా చేశారో, వాళ్లతోనే ఇంకో కాంట్రాక్ట్ చేసుకొని ఆ యంత్రాన్ని ఆపరేట్ చేయమని ఇచ్చారు. అంటే ఏమన్నట్లు? మనకు కొన్ని పరిమితులు ఉన్నమాట నిజం. మనం ఆ పరిమితులను అర్థం చేసుకొని కావాల్సినంత, సరైన సహకారం అందించాలి. పెద్ద ప్రాజెక్టు నిర్మాణమంటే ఆషామాషీ కాదు. సాంకేతికంగా ఎన్నో ఇబ్బందులు వస్తాయి, మనం ఊహించని సమస్యలు ఎన్నో ఎదురవుతాయి. వాటినన్నిటిని సానుకూలంగా పరిష్కరించుకుంటూ ముందుకు సాగిపోవాలి. ప్రభుత్వం కూడా పరిపూర్ణ మద్దతు ఇవ్వాలి. ఏ కాంట్రాక్టర్ డబ్బులు పోగొట్టుకోనికి రాడు. పథకానికి ఆకృతిని ఇచ్చే ప్రభుత్వం కూడా ఆలోచించాలి. మనకు పని కావాలి, అది ఎంత తొందరగా అయితే మనకు అంత తొందరగా ఫలితాలు వస్తాయి. రెండున్నర లక్షల్లో, మూడు లక్షల ఎకరాలకో సాగునీరు వస్తుంది.

మీరు చెప్పినది వింటే సొరంగ మార్గాలలో పని, అక్కడ ఉపయోగించే సాంకేతిక పరిజ్ఞానం, టన్నెల్ బోరింగ్ మెషీన్ (టీబీఎం), యంత్రపరికరాలు ఇవన్నీ ప్రత్యేకమైనవని అర్థమవుతున్నది. ఆ విధానం గురించి కొంచెం చెబుతారా?

ఈ ప్రాజెక్టు ఆరంభంలోనే టన్నెల్ బోరింగ్ టెక్నాలజీ ప్రపంచానికి పరిచయం అయింది. అంతకు ముందు టీబీఎంలు చిన్న చిన్నవి ఉన్నాయి. పొడవు తక్కువ, పరిమాణం కూడా తక్కువ. ఎస్ఎల్బీసీ పరిమాణానికి, పొడవుకు తగ్గట్టు ప్రత్యేకంగా యంత్రసామాగ్రి రూపొందించారు. అన్నిటికంటే ఆశ్చర్యకరమైన విషయం-టీబీఎం ముందరికి మాత్రమే వెళుతుంది. వెనక్కి రాదు, రాలేదు. సొరంగం మొత్తం 42 కిలోమీటర్లు కాబట్టి రెండు పక్కల నుంచి మొదలు పెట్టారు. టీబీఎం కాలపరిమితి కూడా తక్కువే. కొద్ది కిలోమీటర్లు వరకే దాని సేవలు. అందువల్ల ఇన్లెట్ నుంచి మొదలు పెట్టారు. అలాగే అవుట్లెట్ నుంచీ మొదలు పెట్టారు. మధ్యకు వచ్చిన తర్వాత ఇవి ఏం చేయాలి? డిజ్‌మేంటిల్ (విచ్ఛిన్నం) చేయడమే. కాదంటే, సొరంగంలోనే పక్కన మళ్లీ గండి కొట్టి దానిలో తోసి పూడ్చేయాలి. అంతేతప్ప

గతి ప్రమాదకరమే!'

ఆ మెషీన్లు బయటికి తెచ్చుకోవడానికి లేదు.

ఇంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వచ్చినా 40 ఏళ్ల నుంచి పని జరుగుతోంది. సకాలంలో పూర్తి చేస్తే నల్గొండ జిల్లాలో, ఆ ఫ్లోరోసిస్ ఏరియాలో నాలుగు లక్షల ఎకరాలకి కృష్ణాజలాలు వెళ్లి ఉండేవి. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జల పథకాల్లోనే జరుగుతాయా మిగతా ఎక్కడైనా సహజమేనా?

ఇక్కడ రెండు విషయాలు అర్థం చేసుకోవాలి. నీరు అత్యంత శక్తిమంతమైనది. ఎంత మేలు చేస్తుందో, అంత ప్రమాదం కూడా తెస్తుంది. రెండవది – మనం చేస్తున్నది అండర్ గ్రౌండ్ వర్క్. అండర్ గ్రౌండ్ వర్క్ అనేసరికి, మనం సాంకేతికంగా ఎంత పురోగమించినా, ఎంత ముందుకు వెళ్లామని అనుకున్నా ఇంకా 30, 40 శాతం మనకు తెలియని ఎలిమెంట్స్ ఉన్నాయని మరచిపోకూడదు. మన టెక్నాలజీకి కూడా అవి దొరకవు. వాటన్నిటిని కూడా దృష్టిలో పెటుకోవాలి. ఏ ప్రాజెక్టు అయినా కూడా వీలైనంత తొందరగా మంచిగా పూర్తి చేసుకుంటే సమస్యలు రావు.

అంటే, ఇవాళ మనం చూసిన ఈ ప్రమాదానికీ, పరిణామానికీ ప్రధాన కారణం జాప్యమే కారణమంటారా?

ఏ స్టిచ్ ఇన్ టైమ్ సేవ్స్ నైన్ అంటారు ఇంగ్లిష్‌లో. ఆ సామెత ఊరికే రాలేదు. జాప్యమే మొట్టమొదటి కారణం. ఒకచోట కొద్దిగా కూలిపడ్డది అంటే అక్కడ ఏదో కొంచెం డామేజ్ లేదా సమస్య ఉన్నట్టే కదా! ఒకేసారి అంత దూరం వెళ్లింది అంటే అది ఏమిటి, సమస్య తీవ్రమైందనే. ఇక్కడ మీకు ఇండికేషన్ ఇచ్చింది, చెప్పింది. అది ముందే హెచ్చరించింది. దానిని మనం పట్టించుకోలేదు.

ఆ తప్పిదాన్ని ప్రభుత్వపరంగా చూడాలా? సాంకేతిక నిపుణుల పరంగానా? పథకాన్ని అమలు చేస్తున్న సంస్థలదిగా చూడాలా?

మొదటి లోపం జాప్యమే. ఈ జాప్యానికి కారకులు ఎవరు? దానిని లోతుగా దర్యాప్తు చేయాలి. ఇప్పటికే బ్లేమ్ గేమ్ మొదలయింది. ఒకరి మీద ఒకరు నెపం నెట్టుకుంటున్నారు. అది సరికాదు. ఏం చేయాలి? పని జరగాలి. ఇది చాలా క్లిష్టమైన ప్రాజెక్టు. అంతా సహకరిస్తేనే సాధ్యం. కొంత పని చేశారు. నాలుగేళ్లు అలాగే ఉంచేశారు. సొరంగం పైన 400 మీటర్ల ఎత్తున గుట్ట ఉంది. ఆ గుట్ట మీద వర్షాలు పడ్డాయి. ఆ వర్షపు నీరు లోపలికి దిగింది. ఆ నీరు ఎక్కడికి పోవాలి? ఇంతకు ముందు లేని కొత్త మార్గం దొరికింది. దాని గుండా పోతాయి. కొద్దిగా ఓపెన్ అయినాక ఇంకా ఓపెన్ చేసుకుంటూ పోతాయి నీళ్లు. ఎక్కడైనా కొద్దిగా లీకేజ్ వస్తే, శ్రద్ధగా పరిశీలించి ఉంటే ఆ సమస్య తలెత్తేది కాదు.

జరుగుతున్న సహాయక చర్యల గురించి మీరేమనుకుంటున్నారు?

మనం చెడు మాట్లాడకూడదు. వాస్తవం అందరికీ తెలిసిందే. ఈరోజు ఏమన్నారు, ఇంకా 20 అడుగుల మట్టి పేరుకొని ఉంది, ఎవరూ కనిపించడం లేదన్నారు. దురదృష్టం. ఇక సహాయక చర్యలలో జాప్యం అనేదేం లేదు. జరిగిన తర్వాత వెనువెంటనే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినారంటే పరిస్థితిని సరిగానే అంచనా వేశారు. అన్ని వనరులని అప్రమత్తం చేసుకున్నాం. అయితే జరిగే ప్రమాదాన్ని ప్రతిసారి ముందే పసిగట్టి తయారుగా ఉంచుకోలేం కదా! యాక్సిడెంట్ ఇస్ ఆన్ యాక్సిడెంట్. గవర్నమెంట్ సరిగానే పనిచేస్తున్నది.

జాప్యం, తదనంతర పరిణామాలు.. ఇవన్నీ సరే! 42 ఏళ్ల క్రితం ప్రాజెక్టు పని మొదలయింది. నలుగురు ఐదుగురు ముఖ్యమంత్రులు మారారు. ఈ పరిస్థితి ఎందుకు? నిధుల సమస్యా? రాష్ట్ర విభజన?

నిధులు పెద్ద సమస్య కాదు. ఇక్కడ ప్రాథమ్యాలు చూడాలి. ఏది ముందు? అన్నం వండుతున్నాం, నీళ్లు తక్కువైనాయి. ఒక్క గ్లాస్ నీరే ఉంది. అటు ఉడుకుతున్న అన్నం, అదే సమయంలో దాహం. ఆ గ్లాస్ నీళ్లు పోస్తే అన్నం మంచిగా ఉడుకుతుంది. లేదు దాహంగా ఉంది కాబట్టి ఆ నీళ్లు తాగేస్తే ఏమైంది? అన్నం ఉడకదు! ఇది కూడా అంతే అనుకోవచ్చు. ఎందుకంటే ఆ ప్రాజెక్టు రావడం చాలా కష్టం. ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ అనేది కష్టం. కష్టమే అయినా సంపాదించుకున్నాం. ఈ ప్రాజెక్టును ఓపెన్‌గా కూడా నిర్మించవచ్చు. కానీ అక్కడి వృక్ష, జంతుజాలానికి ఎలాంటి నష్టం వాటిల్లరాదన్నారు. అంటే ఈగలు, దోమలు కూడా చంపకుండా ప్రాజెక్టు కట్టండి అన్నారు.

ఎన్ని చెప్పినా ఎంత టెక్నాలజీ, అదెంత అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ అయినా ప్రకృతి ధర్మానికి విరుద్ధంగా వెళ్లకూడదు అన్న సూత్రం మరచిపోకూడదని అంటారు. ఆ సూత్రం ఇక్కడ వర్తిస్తుందంటారా?

కచ్చితంగా వర్తిస్తుంది. మనం ప్రకృతి విరుద్ధంగానే వెళ్తున్నాం. కానీ విషాదం ఏమిటంటే, ప్రకృతికి విరుద్ధంగా వెళుతున్న క్రమంలోనే ఆ ప్రకృతి ఎంత వినాశనం చేస్తుందో మనకు అర్థమవుతుంది, అనుభవానికి వస్తుంది. ఆ క్రమం అంతా తెలిసి కూడా మనం ప్రకృతికి విరుద్ధంగా వెళ్లరాదన్న

టన్నెల్ బోరింగ్ మెషీన్ ఇక్కడిదాకా ఎలా వచ్చింది?

అమెరికన్ కంపెనీ రాబిన్‌సన్ టీబీఎంను తయారుచేసింది. ప్రాథమిక పనుల కాలంలోనే టెండరింగ్ ఏజెన్సీ ఆ మెషీన్ తయారు చేసే సంస్థతో సంప్రతించి ఆ తర్వాత ముందుకి వెళ్లారు. మెషీన్ ఏ పరిమాణంలో ఉండాలి? ఈ సొరంగం తవ్వుతున్నాం కాబట్టి అందుకు తగ్గట్టు ఉండాలి. నేలలో రకరకాల జియోలాజికల్ ఫార్మేషన్స్ ఉంటాయి. పై నుంచి పెచ్చులు ఊడి పడొచ్చు. సీపేజ్ ఉంటుంది. ఇవన్నీ తట్టుకోవాలి. మరొకటి, సొరంగం తవ్వడం, వెంటనే లైనింగ్, కవరింగ్ జరిగిపోతాయి. లేకపోతే పైన ఊడి పడుతుంది. అలా పడిపోతే అంతే సంగతులు. ఒక మీటర్ తవ్వకం పూర్తి అయితే మరుక్షణం, ఆ వెనుకే ఆ మీటర్ మేర లైనింగ్ అయిపోతుంది. చాలా అడ్వాన్స్‌డ్. తర్వాత ఆ లైనింగ్ చేసేందుకు ఏడెనిమిది ఎలిమెంట్స్ వాడతాం. వాటి క్యూరింగ్ కూడా స్టీమ్ క్యూరింగ్, క్విక్ క్యూరింగ్. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతోనే పని మొదలు పెట్టాం. కానీ ఏ పెద్ద ప్రాజెక్ట్ అయినా అండర్ గ్రౌండ్ పని ఏదైనా కూడా జాప్యం అనేది దానికి మొట్టమొదటి శత్రువు. నీవు ఎంత సాంకేతిక పురోగతి సాధించినా సమయానికి పూర్తి చేయడం ముఖ్యం. అక్కడ ఆటలాడకూడదు.

సూత్రాన్ని పాటించం. ఆ సొరంగం పైన గుట్ట ఉంది. దాని మీద వర్షాలు పడతాయి. గుట్ట మీద రాళ్లూ రప్పలూ ఉంటాయి. మట్టి నీటిని పీల్చుకుంటుంది. నీళ్లు ఒక దగ్గర ఉండవు. నీరు పల్లమెరుగు. అది నిజం. నీరు పల్లాన్ని వెతుక్కుంటూ వెళ్లిపోతుంది. అది ఎక్కడికి వెళ్లగలుగుతుందో అక్కడికల్లా వెళ్తూనే ఉంటుంది. నువ్వు ఆపలేవు. అట్లా వెళ్లకుంటే ఇక్కడికి వస్తుంది. అది వచ్చేసరికి ఆరు నెలల సమయం పట్టొచ్చు, సంవత్సరం పట్టొచ్చు. రెండు సంవత్సరాలు పట్టొచ్చు. ఆ లోపల నీవు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకుంటే అది ఇంకో వేరే దారి వెతుక్కుంటుంది. అది మామూలుగా మా అందరి ఇరిగేషన్ ఇంజనీర్లకు తెలిసిన విషయం. తెలవాల్సిన విషయం.

ఈ విపత్తు నేపథ్యంలోనే ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు ఒక పనిచేయగలదా? ఇంకా పని చేయించుకునేందుకు ఏమైనా చేయగలమా? వంటి అంశాలన్నీ వాళ్లు చెప్పాలి. వాళ్లు అది చెప్పనంత వరకు ఏం చేయాలి అనేది ప్రశ్నగానే మిగిలి ఉంటుంది

ఇంతకుముందు ఒక టీబీఎం పాడైపోయినట్టు చెబుతారు.

అవును. ఇక్కడ ఏదైతే తవ్వుతుందో ఆ డ్రిల్లరు 10 మీటర్ల వ్యాసార్ధంలో ఉంటుంది. దానిని అత్యంత కఠినమైన ఉక్కుతో తయారు చేస్తారు. వాటిలో టంగ్‌స్టన్ కార్బైడ్ బిట్స్ అవన్నీ వాడతారు. ఆ టంగ్‌స్టన్ కార్బైడ్ అనేదే రాయిని కోయగలుగుతుంది. ఇది రొటేట్ అవుతుంది. ఇది చాలా బరువు. అన్ని టన్నుల బరువుతో రొటేట్ కావాలంటే ఎట్లా? కొన్ని బేరింగ్‌ల మీద అమర్చాలి. ఆ బేరింగ్స్ మీద మనం ఒక సంధిగ్ధావస్థలో ఉన్నాం. వచ్చే కష్టనష్టాలు ఏమిటి? యంత్రసామాగ్రినీ, సొరంగ మార్గం పనిని సరిగా అంచనా వేసుకోవాలి. ఇంకొకటి, మన వాళ్లు అది ఆలోచించారో లేదో! ఒకవైపు 20 నుంచి 22 కిలోమీటర్లు అయిపోయింది. అది వాడకంలో లేదు.

దాని పరిస్థితి ఏమిటి? ఎస్ఎల్‌బీసీకి ముగింపు ఎప్పుడు?

దాని పరిస్థితి మొత్తం పరీక్షించుకోవాలి. సమీక్షించుకోవాలి. చెప్పాను కదా! నీరు బతికించడానికి ఉపయోగపడుతుంది. సమూలంగా తుడిచేస్తుంది. నీటి ఉధృతిని ఎవరు ఆపలేరు. ఇప్పటిదాకా జరిగిన పనినంతటినీ ఒకసారి క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలి. సురక్షితమేనని నిర్ధారించుకోవాలి.

నీటిపారుదల శాఖలో ఇంజనీర్‌గా మీకు అపార అనుభవం ఉంది. ఇరిగేషన్ ప్రాజెక్టులు, పనులు ఒక నిరంతర ప్రక్రియ. అలా జరుగుతూనే ఉంటాయి. కానీ ఎస్ఎల్‌బీసీ వంటి దుర్ఘటనలు ఎదురు కాకూడదు. కాకూడదని మనస్ఫూర్తిగా కోరుకుందాం. కానీ అది మన చేతుల్లో లేదు. అయినా జాగ్రత్తలు అనివార్యం. అవి ఎలా ఉండాలంటారు?

వృత్తి ఏదైనా కానివ్వండి! ఆ వృత్తిలో ఉన్నవారు పాటించవలసిన కొన్ని నీతినియమాలు ఉంటాయి. ప్రొఫెషనల్ ఎథిక్స్ అంటారు కదా! వృత్తి అనేది దైవం. ఆ వృత్తి నిర్వహణ దైవ కార్యంలా చేయాలి. తెలిసో తెలియకనో ఎక్కడైనా తప్పు జరుగుతుంటే చెప్పే ధైర్యం వృత్తి నిపుణుడికి ఉండాలి. అప్పుడే అతను ప్రొఫెషనల్ ఎథిక్స్‌ను అనుసరిస్తున్నట్టు లెక్క. ఏది మంచిదో, ఏది చెడ్డదో, ఏది చేస్తే ఏమి ఇబ్బంది కలుగుతుందో మనకు అనుభవం నేర్పింది. ఆ అనుభవం అందరికీ లేదు. మనకే ఉంది, మనమే అక్కడ చేయగలుగుతాం. అందరికీ అన్ని ప్రాజెక్టులు కట్టే అవకాశం రాదు. మనం ఓ ప్రాజెక్టులో పని చేశామంటే అదృష్టం అనుకోవాలి. భగవంతుడు ఆ అదృష్టం ఇచ్చాడు. ఆ హోదా ఇచ్చాడు. అనుభవం వచ్చింది. ఆ అనుభవం సద్వినియోగం కావాలి అంటే నీవు ఆ వృత్తిని దైవంగా భావించి ఏది మంచో ఏది చెడో నిష్కర్షగా చెప్పాలి.

మాట అన్నారు. టన్నెల్ పనిని అంటే ఈ 42 కిలోమీటర్లలో పని చాలా వరకు పూర్తయింది. అంటే 35 కిలోమీటర్ల వరకు పూర్తయిందన్నారు. మిగిలినది ఆరేడు కిలోమీటర్లు అనుకుందాం. ఆ పని పునఃప్రారంభించడానికి ఎంత సమయం పడుతుంది?

కొన్ని సమస్యలు వచ్చాయి. వాటిని విజయవంతంగా అధిగమించి, మళ్లీ మెషీన్ బోరింగ్ ప్రారంభించాలి. ఇప్పుడు మనకు వస్తున్న న్యూస్ ప్రకారం టన్నెల్ బోరింగ్ మెషీన్ కూడా విరిగిపోయిందనో దాన్ని ముక్కలు చేసి తీస్తున్నామనో చెప్తున్నారు. అక్కడ అంతా శుభ్రపడిన తరువాత యంత్రసామాగ్రి తయారీదారులు తనిఖీ చేసి అసలు లోపల ఉన్న టన్నెల్ బోరింగ్ మెషీన్ ఇంకా ఫ్రిక్షన్ లేకుండా ఈజీగా తిరిగితేనే దాన్ని తక్కువ పవర్ తోటి తిప్పగలుగుతాం. ఆ బేరింగ్స్‌కి కూడా కాలపరిమితి ఉంటుంది. అట్లా ఒక దాని బేరింగ్ విఫలమయింది. బేరింగ్ విఫలమైతే, మెషిన్ వెనక్కి పోదు, ముందర చోటులేదు. ఎట్లా ఫిక్స్ చేయాలి? పనంతా చాలా క్లిష్టమైనది. మోస్ట్ రిస్కీ. ఏ సమస్య రాకుండా చూసుకోవాలి. వచ్చిందంటే మాత్రం మిగిలేది ప్రతిష్టంభనే.

ఇంతకీ సొరంగ మార్గంలో మిగిలిన ఆ ఐదు కిలోమీటర్లు పూర్తి కావడం అనేదాని మీద మీ అభిప్రాయం? కానీ వాళ్లకి నీళ్లు వెళ్లడం అన్నది అనివార్యం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆ నాలుగు లక్షల ఎకరాలు తడవాలి. ఆ ఫ్లోరోసిస్ బాధితులను ఆదుకోవాలి. ఇప్పుడు ఏమిటి కర్తవ్యం?

పాడైన యంత్ర సామాగ్రినే తిరిగి ఉపయోగించుకోగలుగుతామా లేదా, అది కూడా చూసుకోవాలి. అది పనికిరాదంటే మళ్లీ కొత్త యంత్రసామాగ్రి తెచ్చుకోవాలి. సరైన తీరులో పని సాగేందుకు వీలుగా సొరంగంలో లోపల తయారు కావడానికి కొద్దిగా సమయం పడుతుంది. చాలా రోజులు అట్లా ఖాళీగా వదిలేశాం కాబట్టి మొత్తం సొరంగ మార్గాన్ని తనిఖీ చేసుకోవాలి. చొక్క ఒక దగ్గర చినిగిపోయి ఉంది, వెంటనే కుట్లు వేస్తే ఉపయోగపడుతుంది. లేకుంటే చిరుగు పెద్దదవుతుంది. అది ఎంతవరకు వెళుతుందో తెలియదు.

కొత్త యంత్రసామాగ్రి అయినా అమెరికా నుంచే రావాలి కదా!

అంతే! అదైనా వాళ్ల దగ్గర సిద్ధంగా ఉండదు.

అది మేడ్ టు ఆర్డర్. ఆ యంత్ర సామాగ్రికి మార్కెట్ ఉండదు. అలాంటి పని వరకే అవి. ఎవరికి అవసరమో వాళ్లు ఆర్డర్ చేశాక తయారీ మొదలు పెడతారు. వాళ్లు మొదలు పెట్టిన తర్వాత ఎంత త్వరగా ఇవ్వగలుగుతారు అనేది వేరే అంశం.

రక్షణ చర్యలలో భాగంగా ఇంకో సొరంగం తవ్వాలన్న ప్రతిపాదన ఉన్నట్టు ఒక వార్త వచ్చింది. ఇంతక్రితం మీరు చెప్పిన టీబీఎంను పక్కకు తప్పించడానికి, ఆ టన్నెల్ లోనే ఇంకో టన్నెల్. అది నమ్మదగిన వార్తే అంటారా?

శతకోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలని సామెత. టెక్నికల్ ప్రూడెన్స్, ఫైనాన్షియల్ ప్రూడెన్స్ అంటాం. అంటే కనీసంగా సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి, కనీసంగా ఖర్చు పెట్టి కావాల్సిన ఫలితాలు తెచ్చుకోవాలి. అది విఫలమైందే అనుకుందాం! అయినా మనకు ప్రాజెక్టు అయితే కావాలి కదా. ప్రత్యామ్నాయాలు చాలా ఉన్నాయి. ఉన్న ఆ ప్రత్యామ్నాయాలలో ఏది మనకు ఉత్తమమైనది అనే దాని మీద అధ్యయనం చేసి నిర్ణయం తీసుకుంటాం.

ఇలాంటివి ప్రత్యేక అంశాలు ఒక నిపుణుడు చెబుతున్నారు, మనం కనీసం ఆలోచించాలి అన్న ఇంగిత జ్ఞానం పాలకులకు కూడా ఉండాలి కదా?

తప్పకుండా ఉండాలి. ఎందుకంటే, అతన్ని నిపుణుడు అని ఎందుకు అంటున్నావ్? మనకంటే కొద్దిగా ఎక్కువ తెలుసుననే. మనకంటే అనుభవం ఉందనే కదా. మరి అతను చెప్పినది వినాలి, అర్థం చేసుకోవాలి. సందేహం ఉంటే పునఃపరిశీలించాలి. అంతేగాని వాళ్ల మాటలు పెడచెవిన పెట్టరాదు.

దీనిని ఒక ఉదాహరణతో చెప్పగలరా?

చెప్తాను. మేము జలాశయాలు కడతాం. చిన్న, మధ్య తరహా, పెద్దవి కూడా కడతాం. మా ఎథిక్స్

ఏం చెబుతాయి! రిజర్వాయర్ పని పూర్తయినాక మొదటి సంవత్సరం 25% సామర్థ్యం మేరకు నీళ్లు నింపండి అని చెబుతాయి. ఐదు టీఎంసీల రిజర్వాయర్ అనుకోండి. పనంతా అయిపోయింది, బండ్ తయారైంది. అందులో 25% నీళ్లు నింపాలి. ఆపై దాని తీరును పరిశీలించాలి. తొలి ఏడాది మిగిలిన నీటిని జలాశయంలో ఉండకుండా వదిలేయాలి. ఒక సంవత్సరం ఒక సీజన్ మొత్తం అది ఎట్లా ఉంది? 25% నీరు నింపాక ఎక్కడైనా లీకేజ్ ఉందా, సీపేజ్ వస్తున్నదా.. ఇవన్నీ చూసుకోవాలి. తరువాతి ఏడాది 50% నీరు నింపుతాం. కానీ ఇప్పుడు! జలాశయం సిద్ధం కదా, నీళ్లు నింపండి నింపండి అంటున్నారు. సరికాదని చెప్పే ధైర్యం లేదు. అది 50 ఏళ్లు 100 ఏళ్లు ఉండాల్సిన ప్రాజెక్టు. ఒక్కరోజులో కట్టేది కాదు. వందల కోట్లు పెట్టి కట్టాం. దాని పనితీరును పరిశీలించడానికి ఒక సంవత్సరం ఆగలేరా? ఎవరైతే ఇంచార్జ్ ఇంజనీర్ ఉన్నాడో, వాస్తవం చెప్పడం అతని బాధ్యత. నిపుణులు చెప్పినదానిని వినడం పాలకుల బాధ్యత.

సొరంగం తవ్వకం పని తిరిగి ప్రారంభించి, పూర్తి చేయడానికి అంచనా వేసిన దాని కంటే ఎంత అదనంగా ఉండొచ్చు!

ప్రస్తుత పరిస్థితిలో దానిని అంచనా వేయడం కష్టం. వెంటనే దెబ్బతిన్న వ్యవస్థకు మరమ్మతులు చేయాలి. తరువాత అవసరాలు ఏమిటో సరిగా గుర్తించాలి. యంత్ర సామాగ్రి కొనుగోలు ఖర్చు కూడా మారుతుంది. ఒక టీబీఎం చాలా, రెండు కావాలా? ఒకటే అయినా వాళ్లు ఎంతకు అందిస్తారు? ఇవన్నీ చాలా వస్తాయి. నన్ను ఒకసారి ఒక పెద్ద మనిషి అడిగాడు. ఇదే ప్రాజెక్టు పైన. నేను ఆయన్ను ఒకటే అడిగాను, మీకు రాజకీయాలు కావాలా ప్రాజెక్టు కావాలా? అని. ఏమిటి అట్లా అంటున్నావ్ అన్నాడు. ఇది ఒక ప్రత్యేక ప్రాజెక్టు, దీనికి ఇదే సాటి. అక్కడ జరిగేది, జరగబోయేది ఏమిటో ఒక్క భగవంతుడు తప్ప వేరెవ్వరు అంచనా వేయలేరు. ఎంత సైన్స్ ఎంత నాలెడ్జ్ ఉన్నా అనుకోని అవంతరాలు ఎన్నో వస్తాయి. మనం అర్థం చేసుకొని కోఆపరేట్ చేస్తే మనకు ప్రాజెక్ట్ పూర్తవుతుంది. రాజకీయం చేస్తే ఖతం. ఇక్కడ జరిగింది అది.

స్పష్టంగా చెప్పారు. ఈ ప్రాజెక్టుల భవిష్యత్తు ఏమిటి? ఇట్లాంటి ప్రాజెక్టులు కొనసాగాల్సిందే, కొనసాగి తీరాలి భారతదేశంలో తడవాల్సిన భూమి చాలా ఉంది.ఈ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏ రీతిలో ఉండాలి? ఎవరు నష్టపోకుండా ఎలా మనం నిర్మించుకోవాలి, ఫలితాలు తెచ్చుకోవాలి?

ఇంత క్రితం చెప్పాను. ఇరిగేషన్ ప్రాజెక్ట్ అనేది 100 సంవత్సరాలకు పనికొచ్చే విధంగా కట్టుకుంటాం. ఆ విధంగా ప్రాజెక్టు కట్టాలంటే ప్రాజెక్టును గ్రౌండ్ చేసే ముందర చాలా అధ్యయనం చేయాలి. ఇంతక్రితం పెద్ద పెద్ద ప్రాజెక్టు చాలా కట్టాం– నాగార్జునసాగర్ కట్టాం, శ్రీశైలం కట్టాం. ఆ ప్రాజెక్టులు డిపార్ట్‌మెంటల్ ఇంజనీర్స్ ఎక్కువ ఇన్వాల్వ్ అయ్యి రూపకల్పన చేసినవి. టెక్నీషియన్స్ ముందున్నారు. అనుభవజ్ఞులు, కొత్తవారు అందరూ కలిసి పని చేశారు. ఆ అనుభవం ఉన్నవారు కొత్తవారికి నేర్పి పనిలో ఒక కొనసాగింపునకు అవకాశం ఇచ్చారు. నాగార్జున సాగర్ నిర్మించి 60, 70 ఏళ్లు అయింది. శ్రీశైలం కూడా ఆ వయసుదే. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు కూడా 50 60 ఏళ్ల క్రితానిదే. ఇవన్నీ ఒక్క రోజులోనే గ్రౌండ్ కాలేదు. ఇవాళ ప్రాజెక్టు అనుకుని, వెంటనే మొదలుపెట్టలేదు. వాటి వెనుక ఎంతో అధ్యయనం, విశ్లేషణ జరిగాయి.అప్పుడే ఆ ప్రాజెక్టుకు లైఫ్ ఉంటుంది. ఈ మధ్య 20,25 సంవత్సరాల నుంచి ఇవన్ని పక్కన పెట్టేసాం. అందువల్లనే ఈ ఇబ్బందులు. అనుభవానికీ, జ్ఞానానికీ ప్రత్యామ్నాయాలు, అడ్డతోవలు ఉండవు. అనుభవజ్ఞులను పట్టించుకోకుండా పక్కన పెడితే అవాంఛనీయ పరిస్థితులు ఎదుర్కోక తప్పదు. ★

ప్రాణాంత అడుగుకో

కరవు పీడిత ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 4 లక్షల 15 వేల ఎకరాల బీడు భూములకు సాగునీరు, ఫ్లోరైడ్ పీడిత 5 వందల పై చిలుకు గ్రామాలకు తాగునీరు, రాజధాని హైదరాబాద్ వాసులకు నీటి సరఫరా కోసం రూపొందించినదే ఎస్ఎల్బీసీ (శ్రీశైలం ఎడమ గట్టు కాలువ) సొరంగ మార్గ పథకం. అర్ధశతాబ్ద కాలంగా ఒకడుగు ముందుకు రెండడుగులు వెనక్కు అన్న తీరులో తెలంగాణలో సుదీర్ఘ కాలంగా నిర్మాణం జరుగుతూ వేరువేరు ప్రభుత్వాల పక్షపాతం, తీవ్ర నిర్లక్ష్యం, ప్రకృతి కన్నెర్రలకు గురైన బృహత్తర ప్రాజెక్టు ఇదే. ఫిబ్రవరి 22, శనివారం ఉదయం టన్నెల్ బోరింగ్ మెషీన్‌తో తవ్వకం పనులు జరుగుతుండగా పైకప్పు కూలింది. అందులో చిక్కుకున్న కార్మికుల కోసం గాలింపు చర్యలు విషాదకరంగా ముగిసినట్టే. చిక్కుపోయిన వారిలో ఆరుగురు కార్మికులు, ఇద్దరు ఇంజినీర్లు ఉండగా ఒకరి జాడ తెలిసింది.

ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు అధ్యయనానికి 1978లో నాటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి నిపుణుల కమిటీ వేశారు. సర్వే చేసిన కమిటీ సొరంగం ద్వారా నీటిని తరలించాలని తొలిసారిగా సూచన చేసింది. 1980లో అక్కమ్మ బిలం వద్ద సొరంగ నిర్మాణానికి నాటి ముఖ్యమంత్రి టి.అంజయ్య శంకుస్థాపన చేశారు. ప్రాజెక్టుకు నాటి ప్రభుత్వం రూ. 3 కోట్లు కేటాయించింది. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జూలై 29, 1982న రూ. 480 కోట్లతో సొరంగం పనులకు అప్పటి ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 306 విడుదల చేసింది. అయినా పదేళ్లు అయినా 10% నిధులు కూడా ఖర్చు పెట్టక పోవడంతో ఉద్యమాల గడ్డ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జల సాధన సమితి ఉద్యమించింది. అది ఉధృతం కావడంతో టన్నెల్‌కు తాత్కాలిక ప్రత్యామ్నాయంగా 1995 లో పుట్టంగండి వద్ద ఎత్తిపోతల పథకం తెరపైకి వచ్చి ఏఎంఆర్‌గా రూపు దిద్దుకుని 2003 నాటికి రూ. 1260 అంచనాలో రూ. 562 కోట్లు ఖర్చు చేసి తాత్కాలిక పథకాన్ని కూడా అసంపూర్తిగా ప్రారంభించారు.

ఈ ఎత్తిపోతల పథకం నిర్వహణ భారీ వ్యయంతో కూడినది కావడంతో శాశ్వత ప్రాతిపదికన శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ సొరంగం డిమాండ్ అలాగే ఉంది. ఉమ్మడి నల్గొండ జిల్లాకు శాశ్వతంగా సాగు తాగునీటి సమస్య పరిష్కారం కావాలంటే ఈ సొరంగ మార్గమే కీలకం అని జిల్లా ప్రజలు ఉద్యమించారు. దీనితో తప్పనిసరి పరిస్థితుల్లో 2004లో వచ్చిన వైఎస్ఆర్ సర్కార్ శ్రీశైలం సొరంగ మార్గానికి శ్రీకారం చుట్టింది.

కానీ టన్నెల్ ఇన్లెట్ స్థానాన్ని 1980లో టి. అంజయ్య శంఖుస్థాపన చేసిన అక్కమ్మ బిలం వద్ద నుండి 10 కిలోమీటర్లకు పైగా దూరంగా ఉన్న దోమలపెంటకు 2005లో అప్పటి సీఎం మార్చడంతో మొదటికే మోసం వచ్చింది. ఆ అనవసర 10 కిలోమీటర్ల పొడవు పెంపుతో ప్రాజెక్టు ఇన్ని సమస్యలకు, ఇప్పటి పరిస్థితులకు అంకురమైంది.



టన్నెల్ పనులకు ప్రభుత్వాల ఆలస్యంతో పాటు, ప్రకృతి కూడా ప్రతికూలంగా మారింది. ప్రకృతి కారణంగా ఏర్పడిన తొలి పెద్ద ఆటంకం 2009 నాటిది. అదెలా అంటే, నాగార్జున సాగర్ రిజర్వాయర్‌కు శ్రీశైలం జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా నీళ్లు వదలడంలో జాప్యం జరిగింది. దీనితో శ్రీశైలం డ్యామ్ వాటర్ లెవెల్ 870 అడుగులు దాటింది. దీనికి తోడు ఎగువన కుండపోత వర్షాలతో డ్యామ్ ఔటఫ్లో కెపాసిటీ (13 లక్షల)కి రెండింతల వరద నీరు వచ్చింది. శ్రీశైలం రిజర్వాయర్ నీటి మట్టం గరిష్ఠ(885 అడుగులకు)నికి 11 అడుగులకు పైగా మించి 896.5 అడుగులకు చేరడంతో ఎస్ఎల్బీసీ టన్నెల్ వరద నీటితో నిండిపోయింది. యంత్ర పరికరాలు పాడయ్యాయి. సిల్టింగ్ సమస్యలు తలెత్తాయి.

వరద జలాల వినియోగం పేరుతో వచ్చిన శ్రీశైలం కుడిగట్టు కాలువ ఈ రెండు దశాబ్దాల కాలంలో ఎన్నో దశలను పూర్తి చేసుకుని వందలాది టీఎంసీల నికరజలాలను అందులో ఇతర నదీ బేసిన్ ప్రాజెక్టులకు తరలించారు. కానీ ఈ ఐదు దశాబ్దాలలో ఎస్ఎస్బీసీ టన్నెల్ చుక్క నీటిని అందించలేదు. అసలు ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి అవుతుందో తెలియని గందరగోళ పరిస్థితి.

సొరంగ పథకానికి సంబంధించి శ్రీశైలం రిజర్వాయర్ బ్యాక్ వాటర్ నుంచి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజుల పాటు 30 టీఎంసీల నీటిని తరలించి సాగు, తాగు నీటిని తరలించాలని నిర్ణయించారు. ఆగస్టు 11,2005న పరిపాలన అనుమతులు ఇచ్చి 2006లో పనులకు శంకుస్థాపన చేశారు. జైప్రకాష్ అసోసియేట్స్ సంస్థ 2007లో పనులు ప్రారంభించింది. కానీ, ఆది నుంచి సంక్లిష్ట పరిస్థితుల మధ్యనే కొనసాగుతున్నది. ప్రధానంగా టైగర్ రిజర్వు ఫారెస్టు మీదుగా జలాలు ప్రవహించాల్సి ఉన్నందున నల్లమల అటవీ ప్రాంతాన్ని దాటే వరకు ఎక్కడా బయటికి రాకుండా భూగర్భంలో నుంచే ఈ సొరంగ మార్గాన్ని నిర్మించాలి. టన్నెల్ బోరింగ్ మెషీన్ ఆ పనికే. శ్రీశైలం నుంచి ఒక టీబీఎం (ఇన్‌లెట్), నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని మన్నెవారిపల్లి నుంచి మరో టీబీఎం

కం... ఆటంకం!

(అవుట్‌లెట్) ద్వారా పనులు జరుగుతున్నాయి. మొత్తం 43.93 కిలోమీటర్ల ప్రధాన సొరంగాన్ని తవ్వాల్సి ఉండగా నేటికీ 34.71 కిలోమీటర్లు పూర్తి అయింది. మిగతా 9.56 కిలోమీటర్ల సొరంగం పూర్తి చేయాలి. అందుకోసం శ్రీశైలం వైపు ఉన్న ఇన్‌లెట్ నుంచి పనులు మొదలు పెట్టగా ఈ భారీ ప్రమాదం చోటుచేసుకుంది

తాజాగా పెంచిన అంచనా వ్యయం సహా, మొత్తంగా ప్రాజెక్టుకు ఇప్పటివరకు కేటాయించిన 4637.75 కోట్లల్లో రూ.2647 కోట్లు మాత్రమే ఈ రెండు దశాబ్దాల కాలంలో ఖర్చు చేశారు. గత పదేళ్లలో రూ.500 కోట్లే కేటాయింపులు జరిగాయి. ముఖ్యంగా 2019, 2020, 2021లో చూస్తే మూడేళ్లలో రూ. 10 కోట్లే కేటాయించారు. ఈ నిధులు సరిపోయే పరిస్థితి లేదు అంటే రాష్ట్ర ప్రభుత్వాల అత్యంత తీవ్ర నిర్లక్ష్య వైఖరికి ప్రత్యక్ష నిదర్శనాలు ఇంకేం కావాలి.

మరి, ఇంత జాప్యం ఎందుకంటే..

ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును 2010 నాటికే పూర్తి చేయాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటివరకు ఆరుసార్లు గడువు పొడిగించుకుంటూ వచ్చారు. ప్రస్తుతం 2026 జూన్ లోపు పూర్తి చేయాలనేది లక్ష్యం. ఇన్‌లెట్ వైపు టన్నెల్ నుంచి పెద్దఎత్తున సీపేజీ (ఊట) వస్తుండటంతో పనులు చేపట్టడం ఇబ్బందికరంగా మారింది. డీవాటరింగ్, డీ సిల్టింగ్ చేసుకుంటూ పనులు చేయాల్సిన పరిస్థితి. ప్రాజెక్టులో సీపేజీని నియంత్రించడం కష్టంతో కూడుకున్నది. ముఖ్యంగా టన్నెల్ ఇన్లెట్‌లో జరుగుతున్న పనుల్లో ఊట భారీగా ఉంటుంది. ఆ నీటిని తోడిపోస్తూ పనులు చేయడం సవాలే. నిధుల సమస్య కూడా ఉంది. విద్యుత్తు బిల్లుల చెల్లింపులు సక్రమంగా జరగలేదు. అటు నిర్మాణ సంస్థ.. ఇటు ప్రభుత్వం.. ఇద్దరి వద్ద నిధుల సమస్యతో పనులపై తీవ్ర ప్రభావం పడింది. అలాగే షియర్ ట్రీట్‌మెంట్ కోసం ఏడాదిన్నరపాటు పనులు ఆగిపోయాయి. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు అంచనా మరోసారి కూడా పెంచింది. 2017లో రూ.3,152 కోట్లకు అంచనా వ్యయం పెరగగా.. దాన్ని రూ.4,637 కోట్లకు పెంచింది కాంగ్రెస్ ప్రభుత్వం. నీటి పారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ) అనిల్ కుమార్ సారథ్యంలో ప్రభుత్వం ఓ కమిటీ వేసింది. తిరిగి ప్రాజెక్టు (సొరంగం) పనులు ప్రారంభించాలంటే సీపేజీ నివారణ, బోరింగ్ మెషీన్ బేరింగులు ఏర్పాటు చేయాల్సి ఉందని కమిటీ భావించింది. ఇందుకు ముందస్తుగా రూ.50 కోట్లను నిర్మాణ సంస్థకు కేటాయించేందుకు ప్రతిపాదించింది. ఈ మేరకు నిరుడు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. అలాగే 2024-25 బడ్జెట్‌లో రూ.800 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. రెండేళ్లలో పూర్తి చేసేలా చర్యలు చేస్తామని 2024 జులైలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం నెలకు 300 మీటర్ల చొప్పున టన్నెల్ తవ్వాలనేది నిర్మాణ సంస్థ ప్రణాళిక. దానికి తగ్గట్టుగా రెండు, రెండున్నరేళ్లలో ప్రాజెక్టు పూర్తవుతుందని అని మంత్రి చెప్పారు. ఏళ్ల తరబడిగా టన్నెల్ పనులు జరుగుతుండటంతో సమస్యలు పెరుగుతూ వచ్చాయని, ప్రాజెక్టుకు సమీపంలో టన్నెల్ లోపల పనిచేయడానికి ఎన్నో సమస్యలు ఉంటాయని సొరంగం నిర్మాణ మార్గంలో భూమి 'లూజ్'గా ఉండే ప్రాంతాన్ని రాడార్ సాయంతో గుర్తించుకుంటూ వెళ్లాలి. సొరంగం లోపల కూలిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది.

టన్నెల్ మెషీన్ నడుస్తున్న సమయంలో పెద్ద శబ్దం వస్తుంది. శబ్దాన్ని గ్రహించే వాతావరణం అక్కడ ఉండదు. అది చెవులు, మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అందుకు తగ్గట్టుగా అత్యాధునిక పరికరాలు ఏర్పాటు చేసుకోవాలి. అవి జరుగలేదు.

– అండెం రాంరెడ్డి
సాగునీటి రంగ విశ్లేషకులు

టీబీఎం గురించి కొంచెం...

ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ప్రమాదం నేపథ్యంలో ప్రధానంగా వినిపించిన మాట- టన్నెల్ బోరింగ్ మెషీన్ (టీబీఎం). సొరంగ మార్గాల కోసం వాడే తవ్వోడ అనొచ్చు. మోల్ అని వార్మ్ అని కూడా పిలుస్తారు. 19వ శతాబ్దంలో వచ్చిన ఈ యంత్రం భూమిలో లోపల పనులలో విప్లవాత్మక మార్పును తెచ్చింది. అసాధ్యం అనుకున్న చాలా పథకాలను టీబీఎం సుసాధ్యం చేసింది. ఇది ప్రపంచ వ్యాప్తంగా నగరాలలో సబ్‌వేలు తయారీలో వినియోగిస్తారు. రాతి నేలలు, ఇసుక నేలలు, తడి పొడి నేలలు తవ్వడానికి వేర్వేరు టీబీఎంలు ఉపయోగిస్తారు. డ్రిల్లింగ్, బ్లాస్టింగ్ ప్రక్రియలకు ప్రత్యామ్నాయం టన్నెల్ బోరింగ్. ఇందులో ముందు భాగాన్ని కట్టర్ హెడ్ అంటారు. ఇది టన్నెల్‌ను తొలుస్తుంది. సాధారణంగా హైడ్రాలిక్ జాక్స్ ఈ యంత్రాన్ని ముందుకు నడిపిస్తాయి. వీటిలో అనేక రకాలు ఉన్నాయి. మెత్తటి నేలను తవ్వడానికి ఎర్త్ ప్రెషర్ బ్యాలెన్స్ మెషీన్స్ అంటారు. ఇంకా హార్డ్ రాక్ టీబీఎం, మిక్స్‌డ్ షీల్డ్ టీబీఎం అని కూడా ఉంటాయి. వేర్వేరు నేలలో తవ్వకం కోసం టీబీఎంలు తయారయ్యాయి. దేని ఘనత దానితే. చైనాలోని షాంఘైలో ఒక ప్రాజెక్టు కోసం తయారు చేసిన పెద్ద టీబీఎం వ్యాసార్ధం 15.43 మీటర్లు (దాదాపు 46 అడుగులు). దీనిని హెరెంక్‌చెట్ కంపెనీ తయారు చేసింది. నిజానికి ఒక మీటరు వ్యాసార్ధం మొదలు, 17.6 మీటర్ల వ్యాసార్ధం ఉన్న సొరంగ నిర్మాణం వరకు వీటిని తయారు చేయించుకున్నారు. టీబీఎం నిర్మాణం, పని చేయవలసిన ప్రదేశానికి తరలించడం రెండూ ఖర్చుతో కూడుకున్నవే. ఈ కంపెనీయే మార్టినా పేరుతో 15.62 వ్యాసార్ధం కలిగిన సొరంగం కోసం నిర్మించింది.దీని మొత్తం పొడవు 130 మీటర్లు. అంటే 430 అడుగులు. మొత్తం బరువు 4500 టన్నులు.

మండలి ఎన్నికల్లో

తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏం జరిగింది? రాబోయే రోజుల్లో రాజకీయ పరిణామాలు ఎలా ఉండబోతున్నాయి? బీజేపీ సైలెంట్ సవాలీ దేనికి సంకేతం? ఈ ఎన్నికల్లో బోర్లా పడిందెవరు? బీఆర్ఎస్ కోట క్రమంగా బద్దలువుతున్నట్లేనా? ఇప్పుడీ ప్రశ్నలు రాష్ట్రంలో చర్చనీయాంశం అయ్యాయి.

విజేతలు: చిన్నమైల్ అంజిరెడ్డి

మల్క కొమురయ్య

రాష్ట్ర రాజకీయాలు ఆసక్తికరమైన మలుపులు తిరుగుతున్నాయి. అధికార ప్రతిపక్షం కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ పోరు రసవత్తరంగా సాగుతుండగా.. బీజేపీ నిశ్శబ్దంగా వచ్చి చేరుతోంది. ఈ క్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికలు కొత్త సంకేతాలిచ్చాయి. ముఖ్యంగా ఓటర్లు అన్ని పార్టీలకు స్పష్టమైన సంకేతాలు పంపించారు. మూడు స్థానాలకు గాను రెండింటిని బీజేపీ గెలుచుకుంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానం బీజేపీ వశమయ్యింది. అవే నాలుగు జిల్లాలకు సంబంధించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్నీ కమలం కైవసం చేసుకుంది. పట్టభద్రుల సిట్టింగ్ స్థానాన్ని అధికార కాంగ్రెస్ కోల్పోయింది. ఆ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా... కరీంనగర్‌లో ఆ పార్టీకి ఊహించని దెబ్బ తగిలింది. ఇది కాంగ్రెస్‌కు 'ప్రమాద ఘంటికలు' లాంటి ఫలితాలనే విశ్లేషణలు సాగుతున్నాయి. మరోవైపు.. బీజేపీకి జోష్ ఇచ్చే ఫలితానే చర్చ జరుగుతోంది. ఇక, రోజు రోజుకూ బీఆర్ఎస్ ప్రాభవం తగ్గిపోయే సూచనలు కనిపిస్తున్నాయంటున్నారు.

కరీంనగర్ ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో ప్రముఖ విద్యావేత్త మల్క కొమురయ్య మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే నంచలన విజయం సాధించారు. ఉత్తర తెలంగాణలోని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం కూడా కమలదళం వశమయ్యింది. బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి అల్వాల్స్ నరేందర్ రెడ్డిపై 5,106 ఓట్ల ఆధిక్యంతో విజయ బావుటా ఎగరేసారు. రెండో ప్రాధాన్య ఓట్ల లెక్కింపుతో ఫలితం తేలింది. సర్వత్రా ఉత్కంఠ రేపిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకోవడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిగా మారింది. బీజేపీ నమోదు చేసుకున్న ఈ గెలుపుతో రానున్న రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపులు ఖాయం అనే వాదన వినిపిస్తోంది.

ఏ ఎన్నికలు జరిగినా బీజేపీదే హవా

శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్-బీఆర్ఎస్ మధ్యనే పోరు నడిచింది. పార్లమెంటు ఎన్నికలనాటికి పరిస్థితి మారిపోయింది. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. అధికార పార్టీ కాంగ్రెస్ బీజేపీ సీట్లను గెలుచుకున్నాయి. ఇటీవలి పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ 'నిశ్శబ్ద విజయా'న్ని నమోదు చేసుకొని, భవిష్యత్తులో రాష్ట్రంలో తమకు తిరుగు ఉండదన్న సంకేతాలను ఇచ్చింది. ఈ విజయంతో జోష్ మీదున్న కమలం దళాలు.. స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రధానంగా దృష్టి పెట్టాయి. ఆ దిశగా ఇప్పటి నుంచే వ్యూహాలు సిద్ధం చేసుకుంటోంది. క్షేత్రస్థాయిలో బలపడటం ద్వారా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయానికి బాటలు వేసుకోవాలని భావిస్తోంది

ఈ పరిణామాలు, ఫలితాలను బట్టి ఉత్తర తెలంగాణలో బీజేపీ క్రమంగా పాగా వేస్తుందన్న వాదనలు బలపడుతున్నాయి. ఆ పార్టీ రాష్ట్రంలో అనుకున్నది సాధిస్తోందంటున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో బీజేపీ పట్టు మరింతగా పెరిగింది. ఈ ఎన్నికలు జరిగిన 6 లోక్‌సభ స్థానాలు, 42 అసెంబ్లీ నియోజకవర్గాలు, 13 జిల్లాలు, 217 మండలాల్లో బీజేపీ హవా స్పష్టంగా కనిపించింది. ప్రధానంగా ఉత్తర తెలంగాణలో బీజేపీ చాపకింద నీరులా విస్తరించిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. .



‘కమల’ వికాసం



పనిచేయని కాంగ్రెస్ సంక్షేమ ప్రచారం

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి యేడాది గడిచింది.కొత్తగా అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే భిన్నమైన రీతిలో పాలన సాగిస్తున్నామంటూ మంత్రులు, నాయకులు చెబుతూ వస్తున్నారు. కానీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీకి పెద్ద దెబ్బ తగిలింది. ఉపాధ్యాయ స్థానాలను పక్కనపెడితే... పట్టభద్రుల స్థానాన్ని అది అత్యంత ప్రధానంగా తీసుకుంది. కరీంనగర్‌లో జీవన్‌రెడ్డి పదవీ కాలం ముగియడంతో జరిగిన ఎన్నిక కావడంతో.. ఆ సిట్టింగ్ స్థానాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలనుకుంది. ఆ ఒక్కస్థానం మీదే దృష్టి సారించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ఎమ్మెల్యే ప్రచారంలో పాల్గొన్నారు. అయినా ప్రయోజనం లేకపోయింది.

తాము అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే 50 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని కాంగ్రెస్ చెబుతున్నా.. పట్టభద్రులు మరోలా ఇచ్చిన తీర్పు చర్చనీయాంశమైంది. జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు ఇస్తున్నామని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాక, హామీ ఇవ్వని సంక్షేమ పథకాలు కూడా అమలు చేస్తామని చెబుతున్నా.. ఈ ఎన్నికల్లో ఓటమి పాలుకావడాన్ని పార్టీ నేతలు సమీక్షించుకోవలసిన అవసరాన్ని నొక్కి చెప్పింది. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ రోజుల్లోనే ప్రతికూల ఫలితాలు రావటాన్ని పార్టీ ప్రధానంగా తీసుకోవాల్సి ఉందన్న విశ్లేషణలు కొనసాగుతున్నాయి. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని చెబుతున్నారు.

బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీ

శాసనసభ ఎన్నికల నాటి నుంచి చూస్తే.. బీఆర్ఎస్ కోటకు బీటలు పడుతున్నాయని అంటున్నారు. అయితే, ఈ ఫలితాలను ముందుగానే ఊహించి ఆ పార్టీ పోటీకి దూరంగా ఉందని,వచ్చే ఎన్నికల నాటికి అది మరింతగా ప్రజాదరణ కోల్పోయే అవకాశం ఉందంటున్నారు. కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ మధ్య సాగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు బ్యాంకు బీజేపీ వైపు మళ్లిందని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. ప్రధానంగా ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్, బీజేపీ తీవ్ర ప్రయత్నాలు చేయగా ఈ స్థానంలో క్షేత్రస్థాయిలో బలమైన ఓటు బ్యాంకు కలిగిన బీఆర్ఎస్ మాత్రం పోటీకి దూరంగా ఉండటం అందరినీ ఆశ్చర్యపరిచింది. ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఉందని నిత్యం ప్రకటిస్తున్న ఆ పార్టీ నేతలు.. ఈ ఎన్నికలలో కనీసం అభ్యర్థిని దింపే సాహసం చేయకపోవడం సొంత పార్టీలోనూ చర్చకు దారి తీసింది. ఈ సారి తమ పార్టీ అభ్యర్థి పోటీలో లేకపోవడంతో వారంతా బీజేపీ వైపు మళ్లారనే చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ ఓటు బ్యాంకు పెద్ద ఎత్తున బీజేపీకి మళ్లినట్లు తెలుస్తోంది. మెదక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల్లో బీఆర్ఎస్‌కు గట్టి ఓటు బ్యాంకు ఉంది. గతంలో ఉద్యమ కాలం నుంచి ఉత్తర తెలంగాణ బీఆర్ఎస్‌కు కొండంత అండగా నిలబడింది. అయినా మండలి ఎన్నికలకు దూరంగా ఉండిపోయింది.

బీఆర్ఎస్ పోటీకి దూరం కావడం వల్ల కాంగ్రెస్ పార్టీకి జరిగిన నష్టం కంటే ఆ పార్టీకే నష్టం ఎక్కువ అనే మాటా వినిపిస్తోంది. అది పోటీకి దూరం కావడం బీజేపీకి వూలబాటగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

ఇకనైనా కారు పార్టీ తేరుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆ పార్టీ స్థానాన్ని బీజేపీ భర్తీ చేస్తుందనీ ప్రచారం జరుగుతోంది.

ప్రధానమంత్రి మోదీ భావోద్వేగ ట్వీట్

తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన వారికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. వారిని గెలిపించిన ప్రజలకు కూడా కృతజ్ఞతలు తెలిపారు.“ఎంఎల్‌సీ ఎన్నికల్లో అద్వితీయమైన మద్దతును ఇచ్చి తెలంగాణలో బీజేపీ పార్టీని ఆశీర్వదించిన తెలంగాణ ప్రజలకు నా కృతజ్ఞతలు. కొత్తగా ఎన్నికైన అభ్యర్థులకు నా అభినందనలు. ప్రజల మధ్య చాలా శ్రద్ధగా పనిచేస్తున్న మన పార్టీ కార్యకర్తలను చూసి నేను చాలా గర్వపడు తున్నాను” అని ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

డబుల్ ఇంజన్ సర్కారే లక్ష్యం:కిషన్ రెడ్డి

ఇది బీజేపీ సమష్టి విజయమని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రానున్న దనడానికి ఇది సంకేతమన్నారు. ‘రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం దాని అవసరం కంటే ఇక్కడి ప్రజల కోసం. రాష్ట్ర ప్రజల,ఉద్యమకారుల ఆకాంక్షల కోసం బీజేపీ అధికారంలోకి రావాలి. డబుల్ ఇంజిన్ సర్కారు రాకపోతే చాలా ఇబ్బందులు వస్తాయి’ అని అన్నారు.

“మేధావులు, విద్యావంతులు బీజేపీ వైపు నిలిచారన్నారు. ‘ఓటర్లు కోరిన మార్పు రాలేదు. కేవలం పాలకులు మాత్రమే మారారు. దానిని ప్రజలు గ్రహించారు. కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదని ఈ ఎన్నికల ఫలితాలతో తేలిపోయింది. హామీలు అమలు చేయని ఆ పార్టీకి ఫలితాలు చెంపపెట్టులాంటివి. ప్రజలు ఇచ్చిన ఈ విజయంతో మా బాధ్యత మరింత పెరిగింది. దానిని నెర వేర్చేందుకు పని చేస్తాం ‘సేవ్ తెలంగాణ.. సపోర్ట్ బీజేపీ’ నినాదంతో ముందుకు వెళతాం” అని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్

ఈ గెలుపు ప్రధాని మోదీకి, తెలంగాణ ప్రజలకు అంకితమని మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. దేశవ్యాప్తంగా మేధావి వర్గమంతా మోదీపై నమ్మకంతో ఉన్నారని అభిప్రాయపడ్డారు. ఈ ఫలితాలతో తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీకి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీజేపీ భారీ విజయాలు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు బడ్జెట్‌లో ఉద్యోగులకు రూ. 12 లక్షల వరకు పన్ను మినహాయింపు వల్లే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయులంతా ఈ తీర్పు ఇచ్చారని చెప్పు కొచ్చారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి రంజాన్ కానుక అని అన్నారు.

సుజాత గోపగోని,
సీనియర్ జర్నలిస్ట్, 6302164068

కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థులు : బీటీ నాయుడు, కావలి గ్రీష్మ, సోము వీర్రాజు, నాగబాబు, బీద రవిచంద్ర యాదవ్

విశ్వసనీయతే విజయాలకు

రాష్ట్ర ప్రజలలో తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన కూటమి పాలన పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెరుగుతోంది. సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తొమ్మిది నెలల తర్వాత రాష్ట్రంలోని శాసనమండలి స్థానాలకు జరిగిన మొదటి ప్రత్యక్ష ఎన్నికలలో కూటమికి పెద్ద ఎత్తున మద్దతు లభించింది. ఉమ్మడి గుంటూరు – కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రులు కూటమికి ఏకపక్ష విజయం కట్టబెట్టారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో మొదటి ప్రాధాన్య ఓటుతోనే కూటమి అభ్యర్థులు గెలుపొందడం ఒక ప్రత్యేకత కాగా, శాసనసభ, లోక్‌సభ ఎన్నికల తరహాలో భారీ మెజారిటీ సాధించడం మరో విశేషం.

ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అమరావతి అభివృద్ధికి రూ.21 వేల కోట్లు, విశాఖలో రైల్వే జోన్, అమరావతి అవుటర్ రింగ్‌రోడ్డు, పోలవరం నిర్మాణానికి రూ.15 వేల కోట్లు, దెబ్బతిన్న డయాఫ్రంవాల్ నిర్మాణం కోసం మరో రూ.900 కోట్లు, విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ. 11,440 కోట్ల ఆర్థిక సహాయంతో పాటు మొత్తం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి రూ.2 లక్షల విలువైన ప్రాజెక్టులు ఇచ్చిన వైనంతో ప్రజల్లో కూటమి ప్రభుత్వం పట్ల సానుకూల ధోరణి నెలకొంది. అలాగే ఎన్నికల్లో గెలిచిన మరుసటి నెల నుంచే సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ పెన్షన్లను... ఎన్నికల హామీ మేరకు పెంచి ఇవ్వసాగింది. అలాగే ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని కూడా అమలుచేశారు. ఈ ఏడాది నుంచి రైతులకు రూ.20 వేల ఆర్థిక సహాయం, విద్యార్థికి రూ.15 వేల చొప్పున అమ్మకు వందనం పథకం, మహిళలకు ఉచిత బస్ సర్వీసులను అమలు చేస్తామని ప్రకటించి 2025–26 బడ్జెట్‌లో నిధులు కూడా కేటాయించింది. దాని ఫలితమే ఎమ్మెల్సీ ఎన్నికల్లో లభించిన ఘన విజయాలుగా చెప్పవచ్చు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల గెలుపు

ఉమ్మడి కృష్ణా – గుంటూరు, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రులు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలకు ఫిబ్రవరి 27న ఎన్నికలలో కూటమి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులు మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలుపు పొందటం విశేషం.

ఉమ్మడి కృష్ణా – గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పీడీఎఫ్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్సీ లక్ష్మణరావుపై 82,320 ఓట్ల మెజారిటీ సాధించారు. ఆలపాటికి వచ్చిన 1,45,057 ఓట్లు... మొత్తం చెల్లుబాటయిన ఓట్లలో 67.51 శాతం. ఈ జిల్లాల్లో సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి 58.19 శాతం ఓట్లే వచ్చాయి.ఇక ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం 77,461 ఓట్ల మెజారిటీతో పీడీఎఫ్ అభ్యర్థి వీరరాఘవులుపై జయభేరి మోగించారు. రాజశేఖరానికి 1,24,702 ఓట్లు రాగా ఇవి మొత్తం చెల్లుబాటయిన ఓట్లలో 62.59 శాతం. సార్వత్రిక ఎన్నికల్లో ఈ జిల్లాల్లో కూటమికి 59.28 శాతం ఓటు షేర్ రాగా, ఎమ్మెల్సీ ఎన్నికలో అది 62.59 శాతానికి పెరిగింది. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల్లో సార్వత్రిక ఎన్నికల్లో కూటమికి సరాసరి 58 శాతం ఓట్లురాగా పట్టభద్రుల ఎన్నికల్లో అది 65 శాతానికి పెరిగింది.

67 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రభావం :

ఎన్నికలు జరిగిన రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల పరిధిలో 67 అసెంబ్లీ నియోజక వర్గాలున్నాయి. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 33, ఉభయ గోదావరి జిల్లాల్లోని 34 శాసనసభ పరిధిలోని విద్యావంతులు ఈ ఎన్నికల్లో తీర్పిచ్చారు. ఈ ఎన్నికల ఫలితాలు కూటమి ప్రభుత్వ పనితీరుకు, చెక్కుచెదరని ప్రజాదరణకు నిదర్శనమని అధికారపార్టీ నేతలు విశ్లేషిస్తున్నారు.

పీడీఎఫ్‌కు వైసీపీ మద్దతు

కూటమికి గల ప్రజాదరణను ముందుగానే పసిగట్టిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అస్త్రసన్యాసం చేసినట్లుపైకి ప్రకటించింది. కానీ చిరకాల మిత్రులైన పీడీఎఫ్ అభ్యర్థులకు లోపాయికారీగా మద్దతిచ్చింది. అది వారికి ఉపయోగపడక పోగాఎదురు తిరిగింది. వైఎస్సార్సీపీ పట్ల గల వ్యతిరేకత ప్రభావం పీడీఎఫ్ అభ్యర్థులపైనా పడింది. దీనికి కారణాలూ లేక పోలేదు. గత ప్రభుత్వ హయాంలో పీడీఎఫ్ ఎమ్మెల్సీలు ఆ పార్టీతో అంటకాగారు. ముఖ్యంగా, వైసీపీ ప్రభుత్వం ప్రతిపాదించిన మూడు రాజధానుల బిల్లును సెలక్ట్ కమిటీకి పంపాలని నాటి ప్రతిపక్షం తెలుగుదేశం మండలిలో డిమాండ్ చేయగా, అప్పట్లో పీడీఎఫ్ సభాపక్ష నేతగా ఉన్న వికటు బాలసుబ్రహ్మణ్యం నాటి సర్కార్‌కు వత్తాసు పలికారు. ప్రతిపక్షం డిమాండ్‌ను తోసిపుచ్చాలంటూ అప్పటి మండలి ఛైర్మన్ షరీఫ్‌పైనా పీడీఎఫ్ అభ్యర్థులు ఒత్తిడి తెచ్చారు.

మూలం

పీడీఎఫ్ ఎమ్మెల్సీ లక్ష్మణరావు గుంటూరుకు చెందినవారైనప్పటికీ మూడు రాజధానులను వ్యతిరేకించలేదు. ఇవన్నీ ప్రజలు గుర్తుంచుకుని ఈ ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పారనే వాదన వినిపిస్తోంది.

వైసీపీ ప్రచారం

కూటమి అభ్యర్థుల్ని ఎలాగైనా ఓడించేందుకు వైఎస్సార్సీపీ తన సొంత మీడియాతోపాటు సామాజిక మాధ్యమాల్లోనూ వ్యతిరేక ప్రచారం చేసింది. గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలను కావాలనే వాయిదా వేయలేదంటూ నిరుద్యోగుల్ని ఉసిగొల్పేందుకు విశ్వప్రయత్నాలు చేశారు. కానీ గత ఐదేళ్లలో వైఎస్సార్సీపీ సర్కార్ చేసిన మోసాల్ని మరచిపోని నిరుద్యోగులు వారి మాయలో పడకుండా కూటమి అభ్యర్థులపై అచెంచల విశ్వాసం ప్రకటించారు. రాష్ట్రంలో పెట్టుబడుల్ని ఆకర్షించి 20 లక్షల ఉద్యోగాల కల్పనకు ఏపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తున్న కృషినీ నమ్మారు.

నాడూ నేడూ వైసీపీకి షాకులే...

వైఎస్ఆర్సీపీ హయాంలో గతేడాది జరిగిన మూడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల్లో టీడీపీ విజయ ధంకా మోగించింది. రాయలసీమ పట్టభద్రుల స్థానాన్ని కూడా భారీ మెజారిటీతో తన ఖాతాలో వేసుకుంది. అప్పట్లో టీడీపీ అభ్యర్థులను పోటీలో నిలవకుండా అధికార వైసీపీ తీవ్రస్థాయిలో ఒత్తిళ్లు తెచ్చింది. బెదిరింపులకు దిగింది. అన్నింటినీ అధిగమించి టీడీపీ అభ్యర్థులు మూడు పట్టభద్రుల స్థానాల్లో విజయకేతనం ఎగురవేశారు. 'మా ఓటర్లు వేరే ఉన్నారు' అంటూ ఈ ఓటమికి వైసీపీ 'కవరింగ్' ఇచ్చింది. ఇప్పుడు.. రెండు చోట్ల అసలు అభ్యర్థులనే నిలపలేక పోయింది. కానీ.. పీడీఎఫ్ అభ్యర్థులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు పలికింది. ఇది వారి గెలుపునకు దోహదపడకపోగా, ఓటమికి కారణమైంది.

కలసి పనిచేసిన కూటమి

పట్టభద్ర నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికను టీడీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ముఖ్యమంత్రితో సహా బీజేపీ,జనసేన పార్టీల అగ్రనేతలు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు ఆయా నియోజక వర్గాల్లోని ఎమ్మెల్యేలతో, ముఖ్య నేతలతో సమీక్షించారు. 'కూటమి' నేతలూ మూకుమ్మడిగా కదిలారు. విశేషమేమిటంటే.. ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగిన నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలోని అన్ని నియోజక వర్గాల్లో కూటమి ఎమ్మెల్యేలే ఉన్నారు.

సోముకు ఎమ్మెల్సీ....

ఎన్డీఏ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీజేపీ తరపున సోము వీర్రాజు పేరును అధిష్టానం ఖరారు చేసింది. 2014 నుంచి 2019 మధ్య కాలంలో ఆయన ఎమ్మెల్సీగా పనిచేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. పొత్తులో భాగంగా ఇప్పటికే ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని బీజేపీకి కేటాయించగా, సోము వీర్రాజు నామినేషన్ వేశారు. ఖాళీ అయిన ఐదు ఎమ్మెల్సీ స్థానాల్లో కూటమిలో తెలుగుదేశం పార్టీకి మూడు, జనసేన, బీజేపీలకు ఒక్కొక్కటి సర్దుబాటు జరిగింది. తెదేపా అభ్యర్థులుగా బీటీ నాయుడు, బీద రవిచంద్ర యాదవ్, కావలి గ్రీష్మలను ప్రకటించారు. జనసేన అభ్యర్థిగా నాగబాబు ఇప్పటికే నామినేషన్ వేశారు. ఎమ్మెల్యేల సంఖ్యాబలం దృష్ట్యా ఎన్డీయే కూటమి అన్ని స్థానాలూ గెలుచుకునే అవకాశముంది.

తురగా నాగభూషణం
సీనియర్ జర్నలిస్ట్

టోక్యోలో శివాజీ మహరాజ్ విగ్రహం

భారత్, జపాన్ మధ్య ఘనమైన సాంస్కృతిక, చారిత్రక సంబంధాలకు తార్కాణం అన్నట్టుగా టోక్యోలో అతిపెద్ద ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహం ఆవిష్కృతమైంది. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు సభ్యులు స్వామి గోవింద్ దేవ్‌గిరిజీ మహరాజ్ ఆధ్వర్యంలో మార్చి 8న జరిగిన ఓ వేడుకలో ఈ చరిత్రాత్మక ఘట్టం చోటు చేసుకుంది. అంతర్జాతీయంగా శివాజీ మహరాజ్ ఘన వారసత్వాన్ని విస్తరింపజేయడం, శివభక్తులను ఏకం చేయడం లక్ష్యంగా భారత్-జపాన్ శివస్వరాజ్ రథయాత్రలో భాగంగా ఉక్కు, ఫైబర్‌తో తయారై 8.5 అడుగుల ఎత్తు, 450 కేజీల బరువున్న ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాన్ని జపాన్‌కు తెప్పించారు. శివాజీ మహరాజ్ విగ్రహం టోక్యో చేరుకోవడానికి ముందు భారత్‌లోని అహ్మదాబాద్‌తో పాటుగా అనేక నగరాల్లో పూజలందుకున్నది. ఎల్లరెరుగని నాయకత్వానికి, దూరదృష్టికి నిలువెత్తు నిదర్శనమైన ఛత్రపతి మహరాజ్ విగ్రహాన్ని టోక్యోలో ప్రతిష్ఠించడంతో ఇండో-జపాన్ సంబంధాల్లో సరికొత్త అధ్యాయానికి నాంది పలికింది. పూనె నగరానికి చెందిన సామాజిక కార్యకర్త ఉత్తమ్ రామ్ మందరె ఈ కార్యక్రమంలో ఓ కీలకమైన పాత్ర పోషించారు. ఉత్తమ్ రామ్ మాట్లాడుతూ "జమ్మూ కాశ్మీర్‌లోని కుప్వారాలో ఉన్న విగ్రహం స్ఫూర్తిగా ఈ ప్రాజెక్టు రూపకల్పన జరిగింది. మా లక్ష్యం శివాజీ మహరాజ్ బోధనలను అంతర్జాతీయ వేదిక మీదకు తీసుకురావడం. ప్రస్తుతం టోక్యో ఆయన ఘనమైన వైభవాన్ని ప్రపంచం ఎదుట ప్రదర్శిస్తోంది" అని అన్నారు. మొదట్లో అహ్మదాబాద్‌లో విగ్రహానికి స్వాగతం పలికిన ఎల్లిస్‌బ్రిడ్జ్ ఎమ్మెల్యే అమిత్ షా మాట్లాడుతూ శివాజీ మహరాజ్ విగ్రహావిష్కరణ హిందువులందరికీ ఓ గర్వకారణమైన క్షణంగా నిలిచిపోతుందని అన్నారు. "టోక్యోలో శివాజీ మహరాజ్ విగ్రహం జపాన్‌తో మన సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేస్తుంది. భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చే ఓ చుక్కానిగా నిలిచిపోతుంది" అని తెలిపారు. ★



57

ధర్మాచరణలో భక్తి పథం మిన్న

భక్తివల్ల స్ఫూర్తి, అమరత్వం సిద్ధిస్తాయి. భక్తుడు ఉన్నతిని పొందుతాడు. ధర్మాచరణకు అనేక మార్గాలున్నాయి. కానీ అవి 'భక్తి' పథ మంత ప్రస్ఫుటమైనవి కావు. 'భక్తి ద్వారా నన్ను స్పష్టంగా తెలుసుకోవచ్చు, వేదాధ్యయనం వల్ల కానీ, తపస్సు,దానం, యజ్ఞాలు చేయటం వల్ల కానీ ఇంత స్పష్టంగా నన్ను తెలుసుకోలేరు. అచంచల భక్తి ద్వారా నన్ను చూడవచ్చు, తెలుసుకోవచ్చు, పొందవచ్చు' అని శ్రీకృష్ణుడు అర్జునునికి గీతోపదేశం చేశాడు.

భక్తి కేవలం ఒక సిద్ధాంతం మాత్రమే కాదు, ఆదరించదగిన ఆదర్శం. అనాదిగా 'భక్తులు' ఉన్నారు. అయితే మధ్యయుగంలో 'భక్తి' ఉద్యమ రూపం ధరించింది. నారద, శాండిల్య సంప్రదాయాలకు చెందిన వైష్ణవ భక్తిమార్గాన్ని ఆళ్వారులు అవలంభించారు. 'ఆళ్వార్ల' సంప్ర దాయాన్ని రామానందుడు అనుసరించాడు. దీంతో భారతదేశమంతటా భక్తి భావ వర్షాలు ఉధృతంగా కురిశాయి. ఆధ్యాత్మిక సుధలు పొంగి ప్రవహించాయి.

భక్తి ఉద్యమం వివిధ రంగాలను ప్రభావితం చేసింది. వ్యక్తిగత, సామాజిక జాతీయ జీవన రీతులకు కొత్త స్ఫూర్తినిచ్చింది. భక్తి ఉద్యమ కాలంలో దేశం ధార్మిక, సాహిత్య, సాంస్కృతిక రంగాలలో విశిష్ట ప్రగతి సాధించింది. కర్మ, జ్ఞానమార్గాలు సాధించలేని మహత్తర విజయాలను భక్తి మార్గం సాధించింది.

'భక్తి' కేవలం వ్యక్తిగతమైన ఉద్వేగం కాదు. 'భక్తి' ఉద్యమ రూపం దాల్చి సమాజ సంఘటనకు దోహదం చేసింది. 15,16 శతాబ్దాలలో భక్తి ఉద్యమ ఆనంద కెరటాలు భారతదేశాన్ని మొత్తం ముంచెత్తి వేశాయి.

ఈ ఉద్యమం పురజనులనూ, గిరిజనులనూ, పేదలనూ, ధనికులనూ సంఘటితం చేసింది. కులాలకు, వర్గాలకూ అతీతమైన సమైక్యతాభావం వెల్లివిరిసింది. కబీర్, రామదాస్, రజ్జన్, ధన్నా, నాభాజీ ప్రభృతులు అగ్రవర్ణాలకు చెందినవారు కారు. కానీ వారిని అందరూ గౌరవించారు.

భక్తి ఉద్యమకాలంలో రాజులు రాజ్యాలను పరిత్యజించి 'భక్తరాజు'లుగా మారారు. రాజకుమార్తెలు చేతులతో తాళాలు ధరించి భక్తిగీతాలు ఆలపిస్తూ వీధులలో నృత్యం చేశారు. ధనికులు తమ ధాన్యాగారాలను పేదలకు సమర్పించారు.

ప్రభువులు పరివ్రాజకుల పాదాల ముందు మోకరిల్లారు. విదేశాల నుండి వచ్చిన తురుష్కులు సైతం భక్తి ఉద్యమ ప్రభావానికి లోనయ్యారు

కృష్ణలీలకు నిలయమైన వ్రజ భూమిలో గోవర్ధన పర్వత సమీపంలో ఆవుగా, దూడగా, రాయిగా లేదా పక్షిగా పుట్టినా చాలంటారు కవిరాజు రసఖాన్. ఆ కదంబ వనాలలో విహరిస్తే చాలంటాడు ఆ భక్త శిఖామణి.

వెన్న తినే చిన్ని కృష్ణుడు తనకు అండగా ఉన్నట్టయితే జూదరులు, దొంగలు, అహంకారులు కానీ తనకు ఎలాంటి హానీ చేయలేరని మొగల్ సుల్తానుల మంత్రి రహీమ్‌ఖాన్ ఖానన్ అంటాడు.

బెంగాల్‌లో చైతన్యుడు, అస్సాంలో శంకర దేవుడు, మాధవుడు, రాజస్థాన్‌లో మేవార్ యువ రాణి మీరా, పంజాబ్‌లో గురునానక్, ఇతర గురువులు, మహా రాష్ట్రలో వామదేవుడు, ఏకనాథ్, తుకారామ్, సమర్థ రామదాస్, ఉత్తర ప్రదేశ్‌లో కబీరదాస్, సూరదాస్, తులసీదాస, స్వామి హరదాసు మొదలన మహనీయులు భక్తి గీతాలు ఆలపించారు.

సాహిత్య హోమాగ్ని రగిలించి 'భక్తి' యజ్ఞం చేశారు. 'ముక్తి' సుధలు కురిపించారు.

భక్తి ఉద్యమం సామాజిక సాంస్కృతిక, నైతిక జాగృతిని చెలరేపిన జాతీయ విప్లవం. సామాజిక పునాదులకు సరికొత్త బలం చేకూరింది తులసీదాస్. 'రామచరిత మానస్' కావ్యంలో ప్రవచించిన విలువలు భారతీయ జీవన పద్ధతు లయ్యాయి. సూరదాస కృష్ణ భక్తి గీతాలు ప్రజల మనస్సులలో నిరంతరం ప్రతిధ్వనిస్తున్నాయి.

– శరణ్‌విహారీ గోస్వామి,
జాగృతి, 03.5.1987



శిష్యుల ఉన్నతే ఋభు బోధన లక్ష్యం

కరుణారస సాగరుడైన గురువు శిష్యుడిని మంచి మార్గంలో నడిపేందుకు ఎంత ప్రయాస పడతాడో, ఎన్ని మానావమానాలను ఎదుర్కొంటాడో ఋభువు మహర్షి చరిత్ర చెబుతుంది. ప్రజావాసానికి దూరంగా మౌనాన్ని ఆశ్రయించి ఆత్మతత్మజా, ఆత్మతత్వ సాగరంలో తేలియాడే ఆయనను సమాధిస్థితిలోని మహనీయునిగా చెబుతారు. ఋభువు బ్రహ్మమానస పుత్రుడు. సనత్కుమారుని వద్ద వేదాంతంలో నిగూఢ రహస్యాలను నేర్చాడు. అద్వితీయమైన పరబ్రహ్మ స్వరూపాన్ని మనసులో సుస్థిరంగా నిలుపుకున్నాడు. పులస్త్య మహర్షి కుమారుడు నిదాఘుడు ఈయన వద్ద శిష్యరికం చేశాడు. విద్య అనంతరం గృహస్థాశ్రమం స్వీక రించిన నిదాఘుడు నిత్యనైమిత్తిక

కర్మలు కొనసాగిస్తూ అతిథి, అభ్యాగతులను ఆదరిస్తూ కాలం గడప సాగాడు.శిష్యుల ఉన్నతి పరమార్థంగా భావించే ఋభువు ఒకసారి నిదాఘుడి వద్దకు అజ్ఞాతరూపంలో వెళ్లాడు. నిదాఘుడు అన్న పానీయాలతో అతిథి మర్యాదలు చేసిన అనంతరం 'తృప్తి కలిగిందా' అని ప్రశ్నించాడు. 'ఆకలి, రుచి దేహానికి సంబంధించి నవి. ఆకలితో ఉన్నవారికే వాటి రుచి తెలు స్తుంది. నాకు ఆకలి అంటే ఏమిటో తెలియదు. శరీర పోషణ కోసం పంచభూతాత్మకమైన

శంకరుని కాలంపై వక్రీకరణలు

57

మన కొందరు మహనీయులు, మహాపురుషుల కాలాల విషయంలో ఒకప్పటి ప్రభువులైన బ్రిటిషువారు, వారి ఆస్థాన పండితులు, పరిశోధన పేరుతో పాశ్చాత్య పండితులుమన చరిత్ర సంస్కృతులకు మసిపూసే ప్రయత్నంచేశారు.అందులో భాగంగానే ఆది శంకరులు సాధారణ శకం 7 లేదా 8వ శతాబ్దివారనే వాదాన్ని ప్రచారం చేశారు. కాని శంకరాచార్యులు స్థాపించిన మఠాలలో దొరికే చారిత్రక ఆధారాలు, ఆయన సమకాలీనులైన ఇతర ప్రసిద్ధుల చరిత్రలు ఆయన సాధారణ శకానికి పూర్వం 5వ శతాబ్దివారని చెప్తాయి. ఆయన నంబూద్రి బ్రాహ్మణశాఖకు చెందినవాడు. నంబూద్రీలు కేరళ బ్రాహ్మణులు. వీరి గురించి ఆసక్తికరమైన సమాచారం ఉంది. శాతవాహనుల తరువాత ప్రసిద్ధి చెందిన రాజవంశం కాదంబ వంశం. కాదంబులలో ప్రసిద్ధుడైన రాజు మయూర శర్మ. ఆయన కేరళ ప్రాంతాన్ని పాలించాడు. తన స్వస్థలం కోనసీమ (తూర్పు గోదావరి) నుంచి ఆంధ్ర బ్రాహ్మణ కుటుంబాలను కేరళకు తీసుకువెళ్లారట. ఆ కుటుంబాలవారే తరువాత నంబూద్రీ బ్రాహ్మణులుగా పేరు పొందారు. ఈ విషయం బ్రహ్మవైవర్త పురాణంలోను, మద్రాసు ప్రభుత్వం ప్రకటించిన తెగలు అనే గ్రంథం 5,7 సంపుటాలలో లభిస్తుంది. శంకరుడు తెలుగువాడు అవడం మన అందరికీ గర్వ కారణమే అయినప్పటికీ వల్లభుడు,నింబార్కుడు, త్యాగరాజు మొదలైన అనేకమంది మహాపురుషుల లాగే ఆయనకు తెలుగువారిలో కంటే ఇతర ప్రాంతాల్లోనే ఆదరణ, ప్రసిద్ధి కలిగిందని చెప్పడంలో సందేహం లేదు.

శంకరుడు చిన్నప్పటి నుంచే అసమానమైన తెలివితేటలు ప్రదర్శిస్తూ వచ్చాడు. చిన్ననాడే తండ్రి శివగురువు మరణించాడు. దానితో తీక్షణమైన అతని బుద్ధి–చావు పుట్టుకలను, మానవ జన్మ పరమార్థాన్ని మొదలైన గంభీర విషయాలను గురించి ఆలోచించడం మొదలుపెట్టింది. ఇతర బాలకులు ఆట పాటల్లో మునిగి ఉండే సమయంలో ఆయన శాస్త్రాల్లో తెలుసుకోదగినదంతా నేర్చుకున్నాడు. బాల్యంలోనే 'బాలబోధ సంగ్రహమనే గ్రంథాన్ని రచించి సహాధ్యాయులకు వేదరహస్యాలను బోధించాడు. తాను నేర్చిన విద్య వల్ల ప్రపంచం అశాశ్వతం అని (తెరపై పడే బొమ్మ వంటిదని, తెర ఒక్కటే మారదని బొమ్మ మారుతూ ఉంటుందని) కాబట్టి మారే ప్రపంచం వెనుక ఉండే ఆ సత్యాన్ని తెలుసుకోవాలని తలచాడు. అందుకుగాను తన సర్వశక్తుల్ని వినియోగించాలని నిర్ణయించుకున్నాడు. అందుకు సన్యాసం మంచి మార్గం అని తలచాడు. తన తొమ్మిదవ ఏట మానసికంగా సన్యసించాడు. అంటే తన సమయాన్ని, శక్తియుక్తులను అందరిలాగ తిని తిరగడానికి గాక ఒక ఉన్నత లక్ష్యాన్ని సాధించడానికి ఉపయోగించాలని నిశ్చయించుకున్నాడు. అంత్యకాలంలో తల్లివద్దకు వస్తానని, అంత్యక్రియలు స్వయంగా చేస్తానని తల్లికి వాగ్దానం చేసి, మరింత జ్ఞానాన్ని ఆర్జించడానికి ఆమె అనుమతితో గురువును వెదుకుతూ బయలుదేరారు. అప్పటికే ఆయన శివకల్పము, వ్యాకరణం, నిరుక్తము, ఛందస్సు, జ్యోతిష్యం అనే వేదాంగాలను, వేదాలను నేర్చుకున్నాడు. స్వయంగా కొంత రచన చేశాడు. అయినా గురువును ఆశ్రయించనిదే విద్య పూర్తికాదనే విశ్వాసంతో గురువును వెదుకుతూ బయలుదేరారు.

నర్మదా నదీ తీరాన అమరేశ్వర (అనుకంటక్) నగర ప్రాంతంలో గోవింద భగవత్పాదుని దర్శించాడు. ఆయన శిష్యరికంలో శాస్త్ర ఆచారాలను అనుసరించిన సన్యాసం స్వీకరించారు. గోవిందుడు వేదాంతశాస్త్రాన్ని నేర్పారు.దేశంలో అద్వైత విద్య ప్రచారంచేసి చెలరేగిన అనేక దురాచారాలను నిర్మూలించాలని గోవిందుడు తన శిష్యులందరిలో మిన్న ఐన శంకరుడిని ఆజ్ఞాపించాడు. శంకరుడు దేశ పర్యటనలో బదరికాశ్రమం మొదలైన ప్రదేశాలను చూశాడు. బదరికాశ్రమం శంకరుని గురువుకు గురువైన గౌడపాదాచార్యుని నివానస్థలం. గౌడపాదుడు అద్వైత సిద్ధాంత ముఖ్య ప్రవర్తకుడు. ఇలా శంకరుడు...పర్యటిస్తూ విద్యలకు నిలయం, సర్వసిద్ధాంతాలకు ఆటపట్టయిన కాశీ నగరంచేరి విద్యా ప్రచారం చేయసాగాడు. ఎందరో ఆయనకు శిష్యులుగా వచ్చి చేరారు. వారిలో ముఖ్యుడు సదానందుడు. ఆయనే తరుణ పద్మపాదుడనే పేరుతో ప్రసిద్ధి చెందాడు. ఆయన దక్షిణ దేశంలోని చిదంబర క్షేత్రానికి చెందినవాడు. పద్మపాదుడు వున్ని మీమాంస సిద్ధాంతానికి చెందినవాడై దక్షుడు వేదాంత సిద్ధాం తాన్ని బోధించిన శంకరుని శిష్యరికం చేయడం ప్రభుసమర్థతకు ఆ సిద్ధాంత పటిమకు నిదర్శనం.

– సత్యదేవప్రసాద్, జాగృతి, 12.5.1986

పదార్థాలు పుట్టాయి. వాటి పట్ల మమకారం, ఆసక్తిని తగ్గించుకొని ముక్తి మార్గాన్ని అన్వేషించు' అని తెలిపి, నిదాఘుడి విన్నపం మేరకు తన నిజరూపాన్ని చూపాడు.శిష్యుడు మన్నింపును కోరాడు. మరి కొంతకాలానికి శిష్యుని పరీక్షించేందుకు ఆతను ఉండే రాజ్యానికి మారు వేషంలో వచ్చాడు. నిత్యావసర వస్తులు తెచ్చుకుంటూ వీధిలో అలసటగా కూర్చున్న నిదాఘుని సమీపించి, ఒంటరిగా కూర్చోవడానికి కారణం అడిగాడు. 'రాజు, ఆయన బలగం ఇటుగా వస్తున్నందున ఆగాను' అని బదులిచ్చాడు.

'రాజెవరు?బలగం ఎవరిది' గురువు ప్రశ్న.

'పైన ఉన్నది రాజు. కిందిది ఏనుగు' జవాబు.

'పైన ఏమిటి? కింద ఏమిటి?' మళ్లీ ప్రశ్న. ఆయన ప్రశ్నలకు కోపగించిన నిదాఘుడు ఆయనను కిందికి నెట్టి, పైన కూర్చుని 'నేను పైన..నీవు కింద' అన్నాడు.దానికి 'నీవంటే ఎవరు? నేనంటే ఎవరు' అనే ప్రశ్నకు 'నీలా కింద ఉన్నది ఏనుగు.. నాలా పైన ఉన్నది రాజు' అని బదులిచ్చాడు.శిష్యుడి చేష్టలకు కోపగించకపోగా, 'నేను, నీవు అనే భేదం లేదని ఆతనికి అద్వైతాన్ని బోధించాడు.

'నీవు ఎక్కడి నుంచి వచ్చినది గుర్తించేందుకు భక్తి, భగవన్నామం మార్గ నిర్దేశం చేస్తాయి. దానిని ఆశ్రయించి ఆ దారిలో వెళ్లేందుకు విద్య, తపశ్శక్తిని వినియోగించు' అనే ఉపదేశంలో మరోసారి నిదాఘుడికి గురువు జ్ఞాపకానికి వచ్చాడు. తమను గుర్తించలేక అనుచితంగా ప్రవర్తించినందుకు క్షమించాలని కోరాడు. నీ సందేహాలను తీర్చి, తాత్త్విక మార్గంలో నడిపేందుకే తాను అలా వచ్చినట్లు బుభువు తెలిపాడు. ఇది బుభువు తన శిష్యుని వరంగా చెప్పినా మానవ జాతికంతటికి వర్తిస్తుందనడంలో సందేహం లేదు.

– రామచంద్ర రామానుజ

వివేకానంద సూక్తిశతి

Religion is the manifestation of the natural Strength that is in man...
It is always a manifestation of strength.

మతము అనగ పట్టిమాట కానే కాదు
మానవాళికెంతొ మంచి చేయి
మనిషి శక్తికిలను మతము ప్రతీకరా
వినుడి స్వామి సద్వివేక వాణి!!



బండిరాజుల శంకర్
ఆలేరు,
9948050608

తూర్పు-పడమర

18

సంక్రాంతికి హరిదాసులు కరవయ్యారు? రాబోయే తరానికి ఈ మార్పులు బాగుంటాయి కానీ సంధియుగంలో ఉన్న మా లాంటి వాళ్లకి నచ్చటం లేదు...

దుక్కి దున్ని వరి నారు పోశారు. నారు పోసేవాడే నీరుపోస్తాడన్న ఆర్యోక్తి పోయింది. ఇప్పుడు నీరు బోర్ల నుంచీ వస్తున్నది.

రెండు నెలల నుంచి మా మావకి ఒంట్లో బాగుండటం లేదు. కూతురి పెళ్లి ఆగిపోయిందన్న బెంగతో మంచం పట్టేసాడనీ ఊళ్లో అందరూ అనుకుంటున్నారు. ఒకరోజు మా అమ్మ వాళ్లు వెళ్లి మావని చూసి వచ్చింది. బాగా నీరసించి పోయాడనీ, అంతుపట్టని రోగంతో బాధపడుతున్నాడని చెప్పింది. మా మావకి మొదటి నుంచీ ఆస్తమా ఉంది. దానికి తోడు వయస్సు. అతనికిప్పుడు 65 పెనే ఉంటాయి. అనుకున్నట్లుగానే నెల్లాళ్ల తరువాత మా మావ ఈ లోకాన్ని వీడి వెళ్లిపోయాడు. అప్పుడు నేను, మా అమ్మ వాళ్లింటికి వెళ్లాం. సమీర తండ్రి చనిపోయిన రోజే వచ్చింది. పదమూడో రోజునాడు చుట్టాలందరూ వెళ్లిపోయారు. శ్రీధర్ శలవు లేదని వెళ్లిపోయాడు. మా అత్త, సమీర ఆ ఇంట్లో మిగిలారు.

ఒకరోజు సాయంత్రం నేను పొలానికి వెళుతుంటే సమీర వాకిట్లోంచి పిలిచింది. మామావ లేడు కాబట్టి నేను ఇంట్లోకి వెళ్లాను. అత్త ఆప్యాయంగా పిలిచి కాఫీ ఇచ్చింది. మాటల్లో సమీర "వంశీ! నేనింక అమెరికా వెళ్లను. నాన్నగారికి సీరియస్‌గా ఉందనీ అమ్మ చెప్పిన తరువాత ఉద్యోగానికి రిజైన్ చేసాను. కానీ మా మేనేజ్మెంట్ హైదరాబాద్‌లో తమ కాంపస్‌లో పని చెయ్యమనీ చెప్పడంతో ఒప్పుకున్నాను. అమ్మని కూడా నాతో పాటే తీసికెళ్లి పోదామనుకుంటున్నాను. సంవత్సరం దాకా నాన్నగారికి పెట్టవలసిన మాసికాలు అన్నయ్య, అమెరికాలో పెడతాడట. అమ్మ ఇక్కడ ఒంటరిగా ఉండటం కష్టం" అనీ చెప్పింది.

గన్నవరపు నరసింహమూర్తి

''రవితేజ మళ్లీ నిన్ను కలిసాడా?''అనీ అడిగాను...

"నువ్వు ఆ రోజు తన గురించిన విషయాలు చెప్పిన తరువాత నేనే ఫోన్ చేసి పెళ్లయిన విషయం ఎందుకు చెప్పలేదు" అనీ నిలదీశాను. తను మొదట అదంతా అబద్ధమని బుకాయించినా అతని భార్య తన మీద పెట్టిన గృహహింస కేసు గురించి చెప్పగానే మాట మార్చి.. తనను ఆమే మోసం చేసిందనీ అబద్ధం చెప్పాడు. ఆ తరువాత నన్ను ఎప్పుడూ కలవవద్దనీ, ఫోన్లు చెయ్యవద్దని, తేడా వస్తే పోలీసులకు ఫిర్యాదు చేస్తాననీ చెప్పడంతో అప్పట్నుంచీ నన్ను కలవటం మానివేసాడు. దాంతో నా సమస్య తీరింది. కానీ నాన్న మాత్రం నాదే తప్పనీ చాలా గొడవ చేసారు. పల్లెటూళ్లలో కుటుంబాల మధ్య గొడవలుంటే అవి చాలా కలతలకు దారితీస్తాయి... అందుకు నా జీవితమే ఉదాహరణ. నేనేమో నిన్ను ఇష్టపడు తున్నానన్న అనుమానంతో చివరి వరకూ నన్ను నియంత్రించే ప్రయత్నం చేసి నన్ను బాధపెట్టి తనూ బాధపడ్డారు నాన్న. తండ్రీ పిల్లల మధ్య కమ్యూని కేషన్ గేప్ ఉంటే పిల్లలు నాలాగే బాధపడతారు. ఈ విషయంలో నువ్వు అదృష్టవంతుడివనీ చెప్పవచ్చు, మీ నాన్నగారు నీతో మొదట్నుంచీ స్నేహితుడిలా మెలిగేవాడు. సరే... గతం గతః.. అవన్నీ తలుచుకుంటే బాధ తప్ప మరేం ఉండదు. చీకటిని తిడుతూ కూర్చోకూడదనీ నువ్వే చెబుతుంటావు. అందుకే ఆ పని చెయ్యదల్చుకోలేదు" అనీ చెప్పింది సమీర.

సమీరలో ఇప్పుడు బాగా పరిణతి కనిపిస్తోంది. జీవితం లో అనుకోని సంఘటనలు జీవితాలను ప్రభావితం చేస్తాయనడానికి సమీరే సాక్ష్యం.

* * *

పది రోజుల తరువాత సమీర వాళ్లమ్మని



తీసుకొని హైదరాబాద్ వెళ్లిపోయింది. ఈ సంవత్సరం సివిల్ సర్వీస్ ప్రకటన వచ్చింది కానీ ఇప్పుడు నాకు రాయాలన్న కోరిక లేదు. రాయాలంటే మంచి కోచింగ్ తీసుకోవాలి, అటువంటి కోచింగ్ సంస్థలు మన రాష్ట్రంలో లేవు.. ఢిల్లీ వెళ్లాలి. విశాఖలో కోచింగ్ ఇన్స్టిట్యూట్ ఉంటే వెళ్లేవాడిని.. కానీ అక్కడ కూడా మంచిది లేదు. రెండు రోజుల తరువాత శ్రీరామ్ మావూరు వచ్చాడు. వాడిని చూసి నాకు చాలా సంతోషం వేసింది. ఇద్దరం ఏటికి వెళ్లి స్నానం చేసి వచ్చి భోజనం చేసి పెరట్లో చెట్టు కింద కూర్చున్నాం. మా పెరడు రకరకాల చెట్లు పాదులతో పచ్చగా ప్రశాంతంగా ఉంటుంది. ఆ నిశ్శబ్దంలో పక్షుల కూతలు సంగీతంలా, అప్పుడప్పుడు దూరంగా తోటల్లోంచి కోకిల కుహు కుహు నాదాలు మధురంగా వినిపిస్తుంటాయి.

శ్రీరామ్‌కు ఆ చెట్లు, ఆ నిశ్శబ్దం బాగా నచ్చింది. నాడు చాలాసేపు ఆ చెట్ల మధ్య కలియ తిరిగాడు.ఆ

తరువాత కబుర్లలో పడ్డాము...

"అమెరికా వెళ్లిన దగ్గర నుంచి నా జీవితంలో ప్రశాంతత కరువైందిరా... ఉద్యోగం వచ్చిందన్న ఆనందం ఎక్కువ రోజులు నిలవలేదు. స్మిత అనవసరంగా పరిచయమైంది. వయసు ఆకర్షణలో ఆమె మోజులో పడి జీవితాన్ని నరకం చేసుకున్నాను. ఆ తరువాత ఆమె వల్ల నాకు సుఖశాంతులు లేకుండా పోయాయి.

జీవితమంటే విరక్తి కలిగింది. మళ్లీ మంచి రోజులు వస్తాయా అన్న సందేహం కలిగింది. అయినా జీవితంలో సుఖదుఃఖాలు, కష్టసుఖాలు రంగుల రాట్నం లాంటివి... వస్తూ, పోతుంటాయి. నా విషయంలోనూ అదే జరిగింది. మొన్ననే మాకు విడాకులు మంజూరు అయ్యాయి. అమెరికా నుంచి త్వరలో వచ్చేస్తాను... అయినా నేను ఆ దేశాన్ని నిందించను. మన తప్పులకు మనమే కారణమౌతాము. మధ్యలో అమెరికా సమాజం ఏం చేసింది చెప్పు? అది మనలాంటి ఎంతో మందిని ఆదరించి ఆశ్రయం కల్పించి మంచి జీవితాన్నిచ్చింది. మనం దానిని స్వయం కృతాపరాధంతో పాడు చేసుకొని ఆ దేశాన్ని, ప్రజల్ని నిలదీయడంలో తప్పు. ఇప్పుడు మన దేశం మాత్రం అమెరికాకి ఏ మాత్రం తీసిపోవటం లేదు. అమెరికా వాళ్లు మనవాళ్లలా దొంగ కేసులు పెట్టరు. డబ్బు కోసం ఏది పడితే అది చెయ్యరు. నైతిక విలువలకు తిలోదకాలివ్వరు?" అంటూ ఆవేశంగా చెప్పాడు శ్రీరామ్.

"రామ్! మంచీ, చెడు అన్నవి అన్ని దేశాల్లోను, అందరి ప్రజల్లోనూ ఉంటాయి. కాకపోతే మన దేశంలో పేదలు ఎక్కువ కాబట్టి డబ్బుకోసం చాలా మంది తప్పుడు పనులు చేస్తుంటారు. మనుషులు తాము సృష్టించిన డబ్బుకి తామే దానులు అవుతున్నారు. అమెరికాలో మనవాళ్లు ఎంతో మంది పెళ్లి చేసుకొనీ అన్యోన్యంగా ఉంటున్నారు...పెళ్లి సక్సెస్ ఛాన్స్ 50 శాతమే! కొందరికి వెలుగు నింపి జీవితాన్ని ఆనందమయం చేస్తుంది. నీలాంటి మరికొందరికి చేదు అనుభవాలను మిగిలిస్తుంది. అయినా విచారించకు. దీంతో జీవితం అయిపోలేదు. మళ్లీ నీ జీవితం చిగురిస్తుంది. ఓపిక పట్టు. నిరాశ పడక్కర్లేదు. ఇదొక పాఠం. "అపజయం అంటే మనం వెళుతున్న మార్గం తప్పని చెప్పే ఒక స్నేహితుడు. దాని వల్ల మనకు గెలుపుకి మార్గం తెలుస్తుంది" అనీ నేనెక్కడో చదివాను. .

"నువ్వు చెప్పింది నిజంరా...ఏది జరిగినా మంచికే అనుకోవాలి. అపజయాన్ని గుణపాఠంగా తీసుకుంటే ఏ సమస్యా ఉండదనీ నా అనుభవం చెప్పింది. అది సరే! నువ్వేం చెయ్యబోతున్నావ్?" అడిగాడు శ్రీరామ్.

"సివిల్ సర్వీసెస్ రాద్దామని రెండేళ్ల నుంచి అనుకుంటున్నా కుదరటం లేదు" అన్నాను.

'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన రచన

"సివిల్ సర్వీసెస్ రాయాలంటే ఏ ఢిల్లీకో, హైదరాబాద్‌కో వెళ్లాలి. పొలాలను, ఇంటినీ వదిలి వెళ్లగలమా? కుదిరే పనేనా? ఒకవేళ ఉద్యోగం వచ్చినా ఎక్కడెక్కడో తిరగాలి. అదంతా ఎందుకుగానీ నువ్వే సివిల్ సర్వీస్ రాసే వాళ్ల కోసం కోచింగ్ ఇనిస్టిట్యూట్ పెట్టొచ్చు కదా? నువ్వు సివిల్ సర్వీస్ రాసి ఎంపికైతే నువ్వొక్కడివే కలెక్టరువి అవుతావు. కానీ కోచింగ్ ఇనిస్టిట్యూట్ పెడితే వందల మంది ఐఏఎస్‌లను తయారు చేయవచ్చు. నే చెప్పినది ఆలోచించు" అన్నాడు శ్రీరామ్.

"అవన్నీ ఇప్పుడు కుదిరే పని కాదురా... అది పెట్టాలంటే చాలా శ్రమ తీసుకోవాలి" అన్నాను...

ఆ తరువాత ఇద్దరం భోజనం చేసి పొలానికి వెళ్లాం. చుట్టూ పచ్చటి పొలాలు, మధ్యలో బోరింగ్ షెడ్డు... షెడ్డు చుట్టూ కొబ్బరి చెట్లు. అక్కడ నుంచి ఉరుకులు పరుగులు పెడుతూ పొలాల్లోకి పారే నీరు, మీద నీలాకాశం, ఎగిరే తెల్లటి కొంగలు దూరంగా చెరువు గట్టు... అక్కడి ప్రకృతి వాడికి బాగా నచ్చింది. ఆ మరునాడు వెళ్లిపోయాడు. కోచింగ్ కేంద్రం పెట్టాలన్న వాడి సలహా నన్ను వెంటాడసాగింది. మొదట్లో పెద్దగా పట్టించుకోలేదు గానీ రెండు రోజుల తరువాత నా ఆలోచనలు దాని చుట్టే పరిభ్రమించటం మొదలైంది.

పెద్ద నగరం విశాఖపట్నంలో సివిల్ సర్వీసెస్‌కు సరియైన శిక్షణ కేంద్రం లేదు. ఆ మాట కొస్తే హైదరాబాద్ లేదు. ఇంజనీరింగ్ సర్వీసెస్,సివిల్ సర్వీసెస్ కోచింగ్ కోసం ఢిల్లీలోని అకాడమీల చుట్టూ తిరగవలసిందే. అంతదూరం వెళ్లలేక చాలా మంది జౌత్సాహికులు ఏదో తూతూ మంత్రంగా రాస్తూ అపజయాలను మూట గట్టుకుంటున్నారు.

అందుకే, విశాఖపట్నంలో ఒక అకాడమీ పెడితే ఉత్తరాంధ్రతో పాటు గోదావరి జిల్లాల వాళ్లకే ఒడిశా, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా వచ్చి చేరే అవకాశం ఉంటుంది. ఆ ఆలోచన రాగానే రెండు రోజుల తరువాత విశాఖపట్నం వెళ్లి అక్కడి సివిల్ సర్వీసెస్ కోచింగ్ అకాడమీని పరిశీలించాను. అక్కడ శిక్షణ కేంద్రం పెట్టాలనే ఆలోచన వెనుక నా స్వార్థం కూడా ఉంది.అలా చేస్తే మా ఊళ్లో వ్యవసాయం చేసుకుంటూ దానిని నిర్వహించవచ్చు. అమ్మ మా ఊళ్లో తప్ప ఎక్కడా ఉండలేదు. నాకు ఉద్యోగం వచ్చి బయటకు వెళ్లిపోతే ఆమెకు ఇబ్బంది. అందుకే ఒక కోచింగ్ సంస్థ పెట్టాలన్న నిర్ణయానికి వచ్చాను.

(సశేషం)

చైనా, బ్రెజిల్, ఇండియా వంటి దేశాలపై పరస్పర సుంకాల విధింపు ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి వస్తుందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మార్చి 4న ఉభయసభల సంయుక్త సమావేశంలో ప్రకటించిన నేపథ్యంలో, సమస్య పరిష్కారానికి భారత్ రంగంలోకి దిగింది. అమెరికా, మనదేశ అధికారుల మధ్య ఈ పరస్పర సుంకాల విషయంలో తెరవెనుక చర్చలు మొదలయ్యాయి. మనదేశ వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ వాణిజ్యపరమైన చర్చలకోసం మార్చి 3 నుంచి 8వ తేదీ వరకు పర్యటనకోసం అమెరికా వెళ్లిన తరుణంలోనే ట్రంప్ జాయింట్ కాంగ్రెస్ సమావేశంలో ఈ పరస్పర సుంకాల విషయాన్ని ప్రకటించడం గమనార్హం.

అధిక సుంకాలతో అమెరికాకే నష్టం

అయితే ట్రంప్ ఇండియాను ప్రత్యేకంగా పేర్కొన్నప్పటికీ బ్రెజిల్, మెక్సికో, కెనడా, చైనా, ఐరోపా యూనియన్- ఈయూలతో పాటు మనదేశం పేరును ప్రస్తావించారు. ఈ సందర్భంగా పీయూష్ గోయల్ అక్కడి వాణిజ్య మంత్రితో సహా వివిధ కీలక వాణిజ్య ప్రతినిధులతో చర్చలు జరిపారు. అంతేకాదు రెండు దేశాల అధికారులు సుంకాల విధింపు వల్ల పరస్పరం ఎదుర్కొంటున్న ఇబ్బందులను నిర్మొహమాటంగా చర్చించినట్టు తెలుస్తోంది. రహస్యంగా జరుగుతున్న ఈ చర్చలకు మనవైపు వాణిజ్యశాఖ మంత్రి నేతృత్వం వహించారు. సుదీర్ఘమైన ఈ చర్చలవల్ల ట్రంప్ హెచ్చరించిన కొన్ని రకాల వస్తువులపై సుంకాల విధింపు నుంచి మనదేశానికి మినహాయింపులు లభించవచ్చునన్న ఆశాభావం వ్యక్తమవుతోంది. అంతేకాదు తాలివిడత చర్చలు ముగిసేనరికి ఇరుదేశాల మధ్య పరస్పర లాభదాయక ద్వైపాక్షిక ఒప్పందం-2025 కుదిరే అవకాశాలున్నాయి. ముఖ్యంగా ఫిబ్రవరి 13న ప్రధాని నరేంద్రమోదీ, యుఎస్ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ల ఉమ్మడి ప్రకటన ఆధారంగానే ఈ చర్చలు కొనసాగినట్టు తెలుస్తోంది.

ఆటోమొబైల్ రంగంపై ప్రభావం

కెనడా, మెక్సికోలపై విధించిన సుంకాలపై వెనక్కి తగ్గే అవకాశముందని యు.ఎస్. వాణిజ్యశాఖ మంత్రి హోవర్డ్ లుట్‌నిక్ చేసిన ప్రకటనతో ఫిబ్రవరి 5న ఆసియా మార్కెట్లు కోలుకొని, లాభాల దిశగా పయనించాయి. ఇదే పరిస్థితి భారత్‌లో కూడా కనిపించింది. ఒకవేళ అమెరికా పరస్పర సుంకాలు విధిస్తే మన ఆటోమొబైల్ రంగం తీవ్రమైన పోటీని ఎదుర్కొనక తప్పదు. ప్రస్తుతం మనదేశం ఈయూ, యు.కె. దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుపుతుండటం తాజా పరిణామం. ఆటోమొబైల్ రంగంలో మనదేశం గట్టి పోటీదారుగా నిలుస్తున్న నేపథ్యంలో, అమెరికా సహా ఈయూ దేశాలు తమ ఆటోమొబైల్ ఉత్పత్తులపై టారిఫ్‌లను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఇందుకు ప్రతిగా భారత్‌నుంచి నిపుణులు స్వేచ్ఛగా రావడానికి, ఇతరత్రా రాయితీలు ఇస్తామని అమెరికా చెబుతోంది. ఈ నేపథ్యంలో మనదేశం ఈ సుంకాలు తగ్గించే అంశాన్ని పరిశీలించక తప్పని పరిస్థితి ఏర్పడుతోంది. ట్రంప్ మొదట్నుంచీ అమెరికా ఆటో ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలనేది తమ ప్రథమ డిమాండ్‌గా చెబుతూ వస్తుండటం గమనార్హం. ముఖ్యంగా తమ ఆటో ఉత్పత్తులపై భారత్ 100%కి పైగా సుంకం విధిస్తోందని, అదేవిధంగా చైనా తమ ఉత్పత్తులపై తాము విధించేదానికంటే రెండింతలు సుంకాలు వసూలు చేస్తున్నదని ట్రంప్ యుఎస్ కాంగ్రెస్‌లో ప్రసంగిస్తూ వెల్లడించారు.

మనదేశం నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువుల్లో ముత్యాలు, రంగురాళ్లు, ఔషధాలు, ఆహార ఉత్పత్తులు ప్రధానంగా ఉండగా, మనదేశానికి దిగుమతి అయ్యేవాటిల్లో విద్యుత్-మెషినరీ పరికరాలు, అణు రియాక్టర్లు-యంత్రాలు, ఖనిజ ఇంధనాలు -చమురు, లెన్స్‌లు, మైక్రోస్కోప్‌లు, వైద్య పరికరాలు ఉన్నాయి. మనదేశం నుంచి విదేశాలకు చేసే మొత్తం ఎగుమతుల్లో అమెరికా వాటా 17.7%. ఇక మనదేశం విదేశాల నుంచి చేసుకునే దిగుమతుల్లో యు.ఎస్. నుంచి దిగుమతి చేసుకునేవి 2.7% మాత్రమే. ట్రంప్ మొదటిసారి అమెరికా అధ్యక్షుడయ్యాక భారత్ నుంచి 761మిలియన్ డాలర్ల ఉక్కు, 382 మిలియన్ డాలర్ల అల్యూమినియం దిగుమతులపై వరుసగా 25%, 10% చొప్పున సుంకాలు విధించారు. దీనికి ప్రతిగా భారత్ 28 అమెరికా ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు

డచ్ బ్యాంకు అంచనా ప్రకారం భారత్ ఉత్పత్తులపై అమెరికా విధించే సుంకాలకంటే, భారత్ విధించే సుంకాలు సగటున 10 పాయింట్లకంటే ఎక్కువ ఉన్నాయి. ట్రంప్ ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి తెస్తానంటున్న సుంకాల ప్రభావం ముఖ్యంగా ఆటోమొబైల్, ఆభరణాలు, రసాయనాల ఎగుమతులపై పడనుంది.

విధించింది. నిజానికి 2018లో అమెరికా ఉత్పత్తులపై భారత్ విధించే సగటు సుంకాల విలువ 11.59% కాగా అమెరికా మన ఉత్పత్తులపై విధించిన సుంకాలు 2.72%. ఇది 2022 నాటికి సగటున 15.3%, 3.83%గా ఉన్నాయి.

ఏడు బిలియన్ డాలర్ల వరకు నష్టం?

డచ్ బ్యాంకు అంచనా ప్రకారం భారత్ ఉత్పత్తులపై అమెరికా విధించే సుంకాలకంటే, భారత్ విధించే సుంకాలు సగటున 10 పాయింట్లకంటే ఎక్కువ ఉన్నాయి. ట్రంప్ ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి తెస్తానంటున్న సుంకాల ప్రభావం ముఖ్యంగా ఆటోమొబైల్, ఆభరణాలు, రసాయనాల ఎగుమతులపై పడనుంది. సిటీ రీసెర్చ్ అంచనా ప్రకారం సుంకాల విధింపువల్ల భారత్ వార్షికంగా ఏడు బిలియన్ డాలర్ల మేర నష్టపోవచ్చు. రసాయనాలు, లోహపరిశ్రమ, ఆభరణాలు, ఆటోమొబైల్, ఔషధాలు, ఆహార ఉత్పత్తులపై ఈ సుంకాల ప్రభావం పడనుంది. 2023లో దిగుమతులపై భారత్ సగటున 11% సుంకాలు విధించింది. ఇది అమెరికా మన దిగుమతులపై విధించిన సుంకాలకంటే 8.2% ఎక్కువ. శ్వేతసౌధం విడుదల చేసిన వాస్తవ నివేదిక ప్రకారం ఆహార ఉత్పత్తులపై అమెరికా 5% టారిఫ్ విధిస్తుండగా, భారత్ 39% వరకు సుంకాలు విధిస్తోంది. అమెరికా కొత్త సుంకాలను అమలు చేస్తే 2025-26లో భారత్ ఎగుమతులు 2 బిలియన్ డాలర్ల నుంచి 7 బిలియన్ డాలర్ల వరకు తగ్గిపోయే అవకాశముందని రేటింగ్స్ అండ్ రీసెర్చ్ సంస్థ హెచ్చరించింది. అంతేకాదు ఇది భారత్ జీడీపీ వృద్ధిపై ప్రభావం చూపుతుందని ప్రముఖ ఆర్థికవేత్త దేవేంద్రకుమార్ పంత్ పేర్కొన్నారు. ప్రస్తుతం భారత్ జీడీపీ అంచనా 6.6% ఉండగా, ఇందులో 5-10 బేస్ పాయింట్లు తగ్గిపోయే అవకాశముందని అంచనా వేశారు. ఈ వాణిజ్య ఉద్రిక్తల నేపథ్యంలో భారత్ ఇప్పటికే కొన్నింటిపై సుంకాలు తగ్గించింది. హై ఎండ్ మోటారు వాహనాలపై ప్రస్తుతమున్న 50% నుంచి 30%కు, బోర్బన్ విస్కీపై 150% నుంచి 100%కు దిగుమతి సుంకాలను తగ్గించింది. అంతేకాదు చర్చల్లో భాగంగా అమెరికా నుంచి చమురు, రక్షణ ఉత్పత్తుల కొనుగోలుకు అంగీకరించడం గమనార్హం.

ట్రంప్ మూర్ఖపు నిర్ణయం

భారత్ ఉత్పత్తులపై దిగుమతుల సుంకాలను విధించడం ట్రంప్ తీసుకున్న మూర్ఖపు నిర్ణయమని విదేశీ వ్యవహారాల నిపుణులు అన్నారు. ట్రంప్ నిర్ణయం భారత్‌పై ప్రభావం పడటమే కాదు, మొత్తం ప్రపంచ వాణిజ్య వ్యవస్థను దెబ్బతీస్తుందని మాజీ దౌత్యవేత్త కె.బి. ఫాబియన్ అభిప్రాయపడ్డారు. అమెరికా చర్యకు విదేశాలు కూడా ప్రతిచర్యలు తీసుకోవడం మొదలుపెట్టాయి. ఈవిధంగా పెరిగిన సుంకాల ప్రభావంతో ప్రపంచ వాణిజ్యం తగ్గిపోయే ప్రమాదముంది. ఇప్పటికే అమెరికాలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, స్టాక్‌మార్కెట్‌లు పడిపోవడం వంటి పరిణామాలను గమనిస్తే ట్రంప్ 'ఎగైన్ అమెరికా గ్రేట్' నినాదం ఎంతవరకు విజయంతమౌతుందో తెలియడంలేదన్నారు. విదేశాల ఉత్పత్తులపై ప్రతీకారంగా సుంకాలను పెంచడం సరైందిగా కనిపిస్తున్నప్పటికీ, వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే ఈ విధానంవల్ల ఆశించిన సానుకూల ఫలితాలు కనిపించవని రవీందర్ సచ్‌దేవ్ అనే మరో నిపుణుడు అభిప్రాయపడ్డారు. ట్రంప్ తీసుకున్న నిర్ణయం వల్ల భారత్‌నుంచి ఆమెరికాకు ఎగుమతి అయ్యే అల్యూమినియం, ఉక్కుపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. సుంకాలు పెంచితే వీటి ఎగుమతులు 35% నుంచి 40% వరకు పడిపోయే అవకాశం ఉందని అంచనా వేశారు. యు.ఎస్.లో ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ట్రంప్ చమురు ధరలను, రవాణా చార్జీలను తగ్గించే వ్యూహాన్ని అమలుచేసే అవకాశముందన్నారు.

చైనాతోనే వాణిజ్యలోటు ఎక్కువ

విచిత్రమేమంటే ట్రంప్ ఇన్నివిధాలుగా వాదిస్తున్నప్పటికీ 2024 ఆర్థిక సంవత్సరంలో చైనా(295.4 బిలియన్ డాలర్లు), మెక్సికో (171.8 బిలియన్ డాలర్లు), జపాన్(68.5 బిలియన్ డాలర్లు), కెనడా(63.3 బిలియన్ డాలర్లు) దేశాలతో జరిపిన వాణిజ్యంలో పెద్ద ఎత్తున వాణిజ్యలోటు నమోదైంది. మరి ఇదే ఏడాది భారత్‌తో వాణిజ్య లోటు 45.7బిలియన్ డాలర్లు మాత్రమే.

పై దేశాలతో పోలిస్తే మనదేశ వాణిజ్యలోటు చాలా తక్కువ. అమెరికా వాణిజ్య ప్రతినిధి వెబ్‌సైట్‌లో ఇచ్చిన సమాచారం ప్రకారం 2024లో భారత్, అమెరికాల మధ్య జరిగిన మొత్తం వాణిజ్యం 129.2 బిలియన్ డాలర్లు. ఇందులో భారత్‌కు యు.ఎస్. ఎగుమతుల విలువ 41.8 బిలియన్ డాలర్లు. ఇదే సమయంలో భారత్ నుంచి దిగుమతి చేసుకున్న వాటి విలువ 87.4 బిలియన్ డాలర్లు. ఫిబ్రవరి 13న ప్రధాని నరేంద్రమోదీ అమెరికాలో పర్యటించినప్పుడు "పారదర్శకత, జాతీయ భద్రత, ఉద్యోగాల కల్పన" అనే అంశాల ప్రాతిపదికన ద్వైపాక్షిక వాణిజ్యం కొనసాగించాలన్న అంగీకారానికి వచ్చారు. అంతేకాదు 2030 నాటికి ఇరుదేశాల మధ్య వాణిజ్యం 500 బిలియన్ డాలర్లకు పెంచాలని ఇరుదేశాధినేతలు నిర్దేశించారు. ఈ నేపథ్యంలోనే ఇరుదేశాల మధ్య చర్చలు వస్తు, సేవల రంగంలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించడంపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించాయి. ప్రస్తుతం ట్రంప్ ప్రభుత్వం విధించే సుంకాల బారిన పడకుండా,

అమెరికాతో వాణిజ్యం దెబ్బతినని రీతిలో మన ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోందనే చెప్పాలి.

అధిక సుంకాల విధింపు సమస్యలకు పరిష్కారం కాదు

కెనడా, మెక్సికోలపై అధిక సుంకాలు విధిస్తూ ఇచ్చిన ఆదేశాలపై 48 గంటలకు కాకముందే రెండోసారి ట్రంప్ వెనక్కి తగ్గడం సుంకాల విధింపును అమలు చేయడం వల్ల కలిగే నష్టాలను వెల్లడిస్తోంది. ఈ రెండు దేశాలనుంచి దిగుమతి అయ్యే కార్లపై 25% సుంకం విధింపును మరో నెల పాటు వాయిదా వేస్తూ ఎగ్జిక్యూటివ్ ఆదేశాలపై ట్రంప్ మార్చి 5న సంతకాలు చేశారు. గతంలో ఉత్తర అమెరికా వాణిజ్య ఒప్పందంలో భాగంగా కుదిరిన యు.ఎస్-మెక్సికో-కెనడా వాణిజ్య ఒప్పందం (యుఎస్ఎంసీఏ) అమెరికాకు సుంకాల విధింపు లేకుండా దిగుమతి అయ్యే వస్తువులన్నింటికీ వర్తిస్తుంది. పరిస్థితిని గమనిస్తే రానున్న కాలంలో సుంకాల విధింపు విషయంలో ట్రంప్ తన దూకుడుకు కళ్లెం వేయక తప్పదు. నిజం చెప్పాలంటే రెండో ప్రపంచ యుద్ధం తర్వాత యు.ఎస్. ఆర్థిక వ్యవస్థ దిగుమతులపైనే ఎక్కువగా ఆధారపడుతూ వచ్చింది.

దేశీయంగా పూర్తిస్థాయి ఉద్యోగాల కల్పన ద్వారా తగినంతమేర ఉత్పత్తుల ఉత్పాదకత లేకపోవడంతో దిగుమతులపై ఆధారపడక తప్పని పరిస్థితి! ముఖ్యంగా అమెరికా ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి కంటే వినియోగమే అధికం! ఇదే అధిక దిగుమతులకు, వాణిజ్యలోటుకు ప్రధాన కారణం. అంతేకాదు అమెరికాలో శ్రామిక ఖర్చులు అధికం. ఇంత పెద్దమొత్తంలో ఖర్చు చేస్తూ ఉత్పత్తి చేసేకంటే చౌకగా లభించే దిగుమతులే ఉత్తమం! ఇదీ ఆ దేశ ఆర్థిక వ్యవస్థ నిర్మాణం తీరు! యు.ఎస్.తో పోల్చినప్పుడు శ్రామిక, ఉత్పత్తి, ముడిసరుకుల లభ్యత తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉన్నదేశాలు చాలా తక్కువ ధరలకే అమెరికాకు తమ ఉత్పత్తులను ఎగుమతి చేయగలుగుతున్నాయి. అధిక దిగుమతుల కారణంగా తమదేశ తయారీరంగంలో ఉద్యోగావకాశాలు పడిపోతున్నాయని ట్రంప్ చేస్తున్న వాదనలో అర్థం లేదు.

అంతేకాదు, ఈ సుంకాల పెంపునకు ఈ ఉద్యోగాలు కోల్పోవడానికి సంబంధమేలేదు. అందువల్ల అధిక సుంకాల విధింపు అక్కడి ఉద్యోగ సమస్యను పరిష్కరించదు. ఇక్కడ మరో విషయం కూడా గుర్తుంచుకోవాలి. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత యు.ఎస్.డాలర్ ప్రపంచ రిజర్వ్ కరెన్సీగా రూపొందింది. ఫలితంగా దేశీయంగా దిగుమతి వస్తువుల వినియోగం బాగా పెరగడానికి ఇది దోహదం చేసింది. ఈ సానుకూలత ప్రపంచంలోని మరే ఇతర దేశానికీ లేదు. అటువంటప్పుడు

వాణిజ్యలోటును ప్రధాన సమస్యగా చూపడం ట్రంప్ ప్రభుత్వానికి ఎంతమాత్రం తగదు. ఎందుకంటే యు.ఎస్.కు డాలర్ వల్ల కలుగుతున్న అపరిమితమైన ప్రయోజనం నేపథ్యంలో, ఇతర దేశాలు ఈ అంశాన్ని ప్రశ్నించే హక్కును కలిగి ఉంటాయి.

వినియోగ ఆర్థికవ్యవస్థ

మొత్తంమీద అమెరికాది వినియోగ ఆర్థిక వ్యవస్థ కావడంతో దిగుమతులు ఎలాగూ తప్పవు! అటువంటప్పుడు ఎంత మొత్తంలో సుంకాలు విధించినా అమెరికా కంపెనీలు దిగుమతులు చేసుకోకుండా ఉండలేవు. మరి ఈ అధిక సుంకాలు చెల్లించేది ఈ కంపెనీలే! ఈమొత్తం ప్రభుత్వ ఖజానాకే వెళుతుంది. ఈ కంపెనీలు ఇవే వస్తువులను రిటైల్ అమ్మకాలు జరిపినప్పుడు ఈ సుంకాల భారమంతా మళ్లీ వినియోగదారుల నెత్తినే రుద్దుతాయి. అంటే ఈ సుంకాల వల్ల ధరలు పెరిగి, ద్రవ్యోల్బణానికి దారి తీస్తుంది. ఇక్కడ ఏం జరుగుతుందంటే సుంకాలు పెంచడం వల్ల విదేశాలు, చివరిగా దేశీయ వినియోగదారులు నష్టపోతారు. అంటే నష్టం ఒక్కరికే పరిమితం కాదు. ఇరువైపులా ఉంటుంది. ఇక సుంకాల విధింపు వల్ల నష్టపోయిన దేశాలు చూస్తూ ఊరికే కూర్చోవు.

ఉదాహరణకు కెనడా, మెక్సికో దేశాలు అమెరికా ఉత్పత్తులపై ప్రతీకారంగా సుంకాలు పెంచేశాయి. యు.కె., జపాన్, ఫ్రాన్స్, చైనాల మొత్తం మార్కెట్ కంటే కెనడా మార్కెట్ ఎక్కువ. ఈయూ దేశాలు, చైనా ప్రతీకారంగా యు.ఎస్. వస్తువులపై సుంకాలు పెంచాయి.

యు.ఎస్. ప్రజల నెత్తిన భారం

ట్రంప్ తొలి హయాంలో ఇతర దేశాల దిగుమతులపై విధించిన సుంకాల వల్ల, దేశంలో ఉద్యోగావకాశాలు తగ్గడం లేదా పెరగడం జరగలేదని మసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, యూనివర్సిటీ ఆఫ్ జ్యూరిచ్, ప్రపంచ బ్యాంకుకు చెందిన ఆర్థికవేత్తలు జరిపిన అధ్యయనంలో స్పష్టమైంది. 2018లో ఉక్కు దిగుమతులపై ట్రంప్ సుంకాలు విధించినప్పుడు, అక్కడి ఉక్కు పరిశ్రమలపై దీని ప్రభావం పడలేదు. కానీ ఇందుకు ప్రతిగా చైనా, ఇతరదేశాలు యు.ఎస్. ఉత్పత్తులపై సుంకాలు పెంచిన ప్రభావం ఉద్యోగ రంగంలో ప్రతికూల ప్రభావాలను చూపింది. కార్ల తయారీలో కెనడా, మెక్సికో, యు.ఎస్.ల మధ్య సంక్లిష్టమైన సరఫరా శృంఖలాలున్నాయి. ఫలితంగా వీటిపై అధిక సుంకాల విధింపు ఈ మూడు దేశాలకూ నష్టమే! ఎందుకంటే అధిక సుంకాల వల్ల కార్ల ధరలు పెరుగుతాయి. ఈ భారం మళ్లీ అమెరికా వినియోగదారులకే బదిలీ అవుతుంది.

ఈ విధంగా వాణిజ్య యుద్ధంలో భాగంగా విధించే అధిక సుంకాలు, అమెరికాలో ద్రవ్యోల్బణం పెరగడానికే దోహదం చేస్తుంది. వరునగా కొనసాగుతున్న లోటు, సంస్థాగత స్వేచ్ఛ తగ్గిపోతున్న తరుణంలో యు.ఎస్. ట్రెజరీలో అపరిమితంగా డిపాజిట్లు చేస్తున్న ఇతర దేశాలు ఇకముందు వెనకాముందూ ఆలోచిస్తాయి. ఉదాహరణకు 2022లో విదేశాల్లోని రష్యా ఆస్తులను, నిధులను స్తంభింపజేసిన తర్వాత ప్రపంచ దేశాల ఆలోచనా సరళిలో మార్పు వచ్చింది. ఆర్బీఐతో సహా వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు ఇప్పుడు డాలర్ మార్పిడి కంటే బంగారాన్ని కొనుగోలు చేయడమే సముచితమన్న నిర్ణయానికి వచ్చాయి. ఇప్పుడు ట్రంప్ దేశీయంగా పన్నుల్లో కోత, విదేశీ దిగుమతులపై సుంకాల పెంపు అమలు చేస్తున్న నేపథ్యంలో దేశంలో తాత్కాలికంగా నైనా ద్రవ్యోల్బణం పెరగవచ్చునని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఫలితంగా ఫెడరల్ రిజర్వ్ ఇక ముందు రేట్ల కోతను ఇప్పటిమాదిరిగా విధించడం సాధ్యంకాదు.

మొత్తంమీద చెప్పాలంటే సుంకాలపై ట్రంప్ తీసుకునే నిర్ణయాలు, చివరకు అమెరికా ప్రజలకే భారంగా మారుతాయి తప్ప మరో ప్రయోజనం ఉండదు. ప్రపంచ పెద్దన్న పాత్ర పోషిస్తున్న అమెరికా పెద్దలు ఈ దిశగా ఎందుకు ఆలోచించడం లేదన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న!

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

ఇంతింతై వటుడింతై అన్నట్టుగా విస్తరిస్తున్న డేటాయిజమ్ మానవ మనుగడకు ఓ సరికొత్త సవాల్‌ను విసిరింది. ఓపెన్ ఏఐ, డీప్‌సీక్ మధ్య నడుస్తున్న ప్రచ్ఛన్నయుద్ధం, ఈ ఏడాది ఫిబ్రవరి 10, 11 తేదీల్లో ప్యారిస్‌లో కృత్రిమ మేధ – ఏఐపై తీసుకోవాల్సిన చర్యపై అసంపూర్తిగా ముగిసిన సదస్సు ఏఐను సహేతుకంగా వినియోగించుకోవడంలో అత్యవసరంగా ఓ ఏకాభిప్రాయాన్ని తీసుకురావాల్సిన ఆవశ్యకతను చెప్పకనే చెప్పాయి. ఇక్కడితో ఆధునిక సాంకేతిక పురోగతులను ఆమోదించే ధోరణికి స్వస్తి పలకాలి.



'కృత్రిమ' నిజాల మాయలో మానవాళి!

మానవ జీవితంపై ఏఐ దుష్ప్రభావాలను గురించి లోతైన, ఆలోచనాపూర్వకమైన చర్చలు జరగాలి. అమెరికా అభివృద్ధి చేసిన ఓపెన్ ఏఐ కావొచ్చు చైనాకు చెందిన డీప్‌సీక్ కావొచ్చు.. ఇలాంటి ఏఐ వేదికలు వాటి సొంత దేశాల భావజాలానికి తగ్గట్టుగా కంటెంట్‌ను అందిస్తున్న వైనాన్ని వాటి వినియోగదారులు ఇప్పటికే రుచి చూశారు.

ఇక్కడ ఉదాహరణకు వికీపీడియాను చెప్పుకోవచ్చు. అది తనను తాను ఎవరైనా సవరించే ఉచిత విజ్ఞాన సర్వస్వం అని చెప్పుకుంటుంది. కానీ అది ఏకపక్షంగా ఉంటుంది. తనను ఆడించేవారి చేతుల్లో ఓ కీలుబొమ్మ. ఏఐ వేదికల విషయానికి వస్తే అవి తమదైన ఏకవక్ష భావజాలాన్ని జనబాహుళ్యంలోకి తీసుకొస్తాయి. చివరకు ఆ ఏకపక్ష భావజాలమే ఓ ప్రామాణికమౌతోంది. ఈ ప్రక్రియలో వినియోగదారులు పొందేది మనుష్యుల చేతుల్లోని యంత్రం ద్వారా ధ్రువీకృతమైన ఓ 'కృత్రిమ నిజం'. నిజానికి ఓ బొమ్మ లేదా ఓ వీడియో రూపంలో నిర్మితమైన డీప్ ఫేక్ నుంచి ఎలాంటి సవాల్, సంక్షోభం ఉండదు. అసలైన సంక్షోభం పుట్టుకొచ్చేది అంతర్గతంగా నిర్మితమైన ఏకపక్ష భావజాలాల పునాదులపై కృత్రిమ నిజం కట్టుబడి నుంచే.

ఈ డేటా కేంద్రీత జీవనం, నియంత్రిత మేధ నుంచి వచ్చే మరో సమస్య అది కొత్త రూపాల్లో పుట్టించే గుత్తాధిపత్యాలు. డేటా అనేది ఇప్పటికే వలసరాజ్య స్థాపన ప్రక్రియకు సరికొత్త ఉపకరణమైంది. సాంకేతిక చోదక మేధపై అర్థం లేకుండా ఆధారపడటమనేది మానవ మేధకు ఆత్మహత్యా సదృశం. ఐనప్పటికీ ఇప్పటికీ అన్ని దేశాలు అదే దానిపై బుర్ర లేకుండా పెట్టుబడులు పెడుతున్నాయి. ప్రస్తుతం నైతిక ఏఐ అనే సరికొత్త వాదన చలామణీలోకి వచ్చింది. అది ఇతర దేశాలకు ఉన్న పోటీతత్వంతో కూడుకున్న మూలాధార ఏఐ నమూనాలను అభివృద్ధి చేసే సామర్థ్యాన్ని తోసిరాజంటోంది. అభివృద్ధి చెందిన దేశాలుగా పిలిపించుకునే దేశాలు ఓ వైపు అందరికీ అందుబాటులో టెక్నాలజీని తీసుకురావడంపై అభయం ఇస్తూనే మరోవైపు ప్రపంచం నుంచి అడ్డూ అదుపూ లేకుండా లాభాలు పిండుకునే పనిలోపడి ద్వంద్వ వైఖరిని పాటిస్తున్నాయి. ఇది వలసరాజ్య స్థాపనకు సరికొత్త రూపం తప్ప మరొకటి కాదు. అభివృద్ధి చెందుతున్న దేశాలు (గ్లోబల్ సౌత్) తప్పకుండా ఏకం కావాలి. ఏఐ అందరికీ అందుబాటులోకి వచ్చేలా చూడాలి. దానిని మానవాళి మేలు కోసం వాడుకోవాలి. నిరభ్యంతరంగా వాడుకునేలా ఉచిత డేటాను సమకూర్చని పక్షంలో ఏఐ మూలాధార వేదికలు పనికిమాలినవిగా మిగిలిపోతాయి.

నేటి ప్రపంచంలో రాజ్య సార్వభౌమత్వం అనే మాట అనేక సవాళ్లను ఎదుర్కుంటోంది. సోషల్ మీడియా వేదికలు, అంతర్జాతీయ ఎన్జీవోలు ఇప్పటికే దురుద్దేశాలతో ఇతర దేశాల అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకుంటూ దుర్వినియోగమౌతున్నాయి. ఏఐ సాంకేతికత మొబైల్ ఫోన్ల ద్వారా అర్థంపర్థం లేకుండా విస్తరిస్తోంది. అది సార్వభౌమ న్యాయ నియంత్రణలతో కూడుకున్న ప్రజాస్వామ్య తావుల పరిరక్షణకు పెను సవాల్‌గా పరిణమిస్తోంది.

మానవ వివేకము, భావోద్వేగాలు అతి పెద్ద ప్రశ్నార్థకంగా మిగిలిపోయాయి. మానవ జీవితాల్లో అన్ని పార్శ్వాలు అంటే ఆర్థిక, రాజకీయ, సామాజిక కోణాలతో యంత్రాలకు కృత్రిమంగా శిక్షణ ఇవ్వొచ్చు. కానీ అలా శిక్షణ పొందిన యంత్రాలు మానవ భావోద్వేగాలు, సంబంధాలను భర్తీ చేయగలవా? అని అడిగితే ప్రస్తుతానికి లేదనే సమాధానం వస్తోంది. భారతీయ తత్వంపై నమ్మకం పెట్టుకున్న ప్రధాని నరేంద్ర మోదీ ప్యారిస్ సదస్సులో మానవ మేధపై విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

ఆధ్యాత్మికత, సైన్సు విశ్వజనీనమైనవి. అవి ఒకే నాణేనికి బొమ్మా బొరుసూ లాంటివి. అవి ప్రకృతికి అతీతంగా కాకుండా ప్రకృతికి లోబడి జీవనయానం సాగించడానికి ఉద్దేశించినవి. డేటా వక్రీకరణ, గుత్తాధిపత్యం ఆధారిత సరికొత్త ప్రచ్ఛన్నయుద్ధంలో కృత్రిమ మేధ మానవత్వాన్ని కబళించివేస్తుంది. ఈ పరిణామాత్మక సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ఉన్న ఏకైక దారి భారతీయ తత్వచింతనతో కూడుకున్న ఆధ్యాత్మిక సాంకేతికత.

ముంచుకొస్తున్న ఏఐ పోటీ కోసం భారత్ తనంతటతానుగా తయారు కావాలి. అదే సమయంలో మన ఆధ్యాత్మిక చాతుర్యం జ్ఞానాన్ని ఏకీకృతం చేయడంలో ఓ చుక్కాని కావాలి. అది సాంకేతిక పురోగమనానికి మానవ వివేకాన్ని జోడిస్తుంది. ★

పాకిస్తాన్‌లు పుట్టుకొ

ఉత్తర భారతదేశంలో; లేదంటే కర్ణాటక, కేరళ వంటి దక్షిణాది రాష్ట్రాలలోనో కనిపించే ముస్లిం మతోన్మాదం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌కు కూడా విస్తరిస్తున్నదా? రాయలసీమలో ఇటీవల వరసగా జరిగిన దుర్ఘటనలను బట్టి అలాంటి అభిప్రాయానికి రాక తప్పదు. హిందువులు నిర్వహించుకునే శోభాయాత్రల మీద రాళ్ల దాడులు చేయడం ఉత్తరాది రాష్ట్రాలకే పరిమితం కాదని ముస్లిం మతోన్మాదులు చెప్పదలుచుకున్నారు. ఇందుకు రుజువు మార్చి 4న అన్నమయ్య జిల్లా రాయచోటిలో జరిగిన దుర్ఘటన. శ్రీభద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి ఊరేగింపుపై ముస్లిం మూకలు ఆ రోజు దాడి చేశాయి. ముందుగా రాళ్లు సిద్ధం చేసుకుని ఒక పద్ధతి ప్రకారం ఈ దాడి చేశారు. ఇది భారతదేశమా? లేక మనం పాకిస్తాన్‌లోనో, బాంగ్లాదేశ్‌లోనో ఉన్నామా అనుకునేటట్టు చేసి ఒక్క క్షణం విస్తుపోయేటట్టు చేశారు. 'ఇది వీరశైవుల కార్యక్రమం కాబట్టి..' అంటూ అల్లర్లకు వారే కారణం అన్న తీరులో ఒక పోలీసు అధికారి మాట్లాడడం, అది వైరల్ కావడం వారి పక్షపాత వైఖరిని తెలియచేస్తున్నది. ఈ విషయం మీద దర్యాప్తు అవసరం. ఇలాంటి వ్యాఖ్య ముస్లింల మీద ఆ అధికారి చేయగలడా?

రాయచోటి ఘటనకు నిరసనగా విశ్వహిందూ పరిషత్, హిందూ చైతన్య వేదిక పిలుపు మేరకు మార్చి 10వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలలో ధర్నాలు, నిరసనలు నిర్వహించారు. ఇందులో హిందూ ఐక్యతా శక్తి స్ఫుటంగా కనిపించింది. ఇకనైనా మైనారిటీలు ధోరణి మార్చుకుంటే మంచిదన్న హెచ్చరిక కూడా వినిపించింది. రాయచోటి దాడి ఘటనలో దోషులపై చర్యలు తీసుకోవాలని హిందూ చైతన్యవేదిక ప్రకాశం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. ఆరు మాసాలుగా పెడన, రాయచోటి, వి.కోట, దాచేపల్లి ప్రాంతాలలో హిందువులపై జరిగిన దాడుల గురించి అందులో ప్రస్తావించింది.

రాయచోటి పట్టణంలోని వీరభద్రస్వామి వారి ఆలయం 11వ శతాబ్దంలో నిర్మించినట్టు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఫిబ్రవరి 23 నుండి మార్చి 5వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ ధర్మదాయ శాఖ 10 రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించింది. ఉత్సవాలకు తెలుగువారే కాకుండా, కర్ణాటక నుంచి కూడా భక్తులు వస్తారు. ఉత్సవాలలో భాగంగా 4వ తేదీన పార్వేట (అశ్వవాహన ఉత్సవం) నిర్వహించారు. స్వామివారి పల్లకి గాంధీ బజార్, కడప–చిత్తూరు రహదారి మీదుగా వెళుతుంది. వీరశైవుల ఇంటి దేవునిగా కొలిచే శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో ఈ సంప్రదాయం ఎన్నో ఏళ్లుగా ఆచరిస్తున్నారు. పార్వేట టి. సుండుపల్లె రోడ్డులోని రవి హాలు సమీపంలో గల మండపం వద్ద జరుగుతుంది. ఉత్సవం అనంతరం దేవాలయానికి తీసుకొని వస్తున్న స్వామివారి పల్లకి కడప–చిత్తూరు రహదారికి చేరుకొన్న వెంటనే ఆపేందుకు ముస్లింలు ప్రయత్నించారు. భజంత్రీలను నిరోధించి, పల్లకిని అడ్డుకున్నారు. దీనిని ప్రతి ఘటించిన భక్తులపై ముస్లిం మూకలు దాడులకు పూనుకున్నారు. సాయంత్రం 6.00 గంటలకు ప్రారంభమైన పార్వేట 9.00 గంటల ప్రాంతానికి కల్పన సెంటరుకు చేరుకుంది. ముందస్తు ప్రణాళిక వేసుకొన్న ముస్లింలు రాళ్లతో దాడిచేస్తూ పల్లకిని ఇటువైపు తిప్పరాదు అంటూ నినాదాలు చేశారు. మసీదు ప్రాంతంలో రాళ్లు పెట్టుకొన్న మూకలు వీరభద్రస్వామి పల్లకిపై రాళ్ల వర్షం కురిపించారు.

దాడి జరిగింది ఇలా

ఊరేగింపు అయేషా మసీదు మీదుగా రవి థియేటర్ ప్రాంతంలోని మండపానికి వెళ్లాలి. ఈ మార్గంలోనే మసీదు దగ్గర పల్లకిని ఆపివేసి, ముస్లింలు వాదనలకు దిగారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారులు కల్పించుకొని పరిస్థితిని అదుపులోనికి తీసుకొచ్చారు. మసీదు ప్రాంతంలోని ముస్లిం యువకులను పంపించి వేశారు. తిరిగి ఉత్సవ విగ్రహాలను తీసుకొని దేవాలయానికి వస్తున్న క్రమంలో ముస్లిం మూకలు దాడులకు పాల్పడ్డారు. పల్లకిని మోసుకొని వస్తున్న భక్తులు, సాంస్కృతిక ప్రదర్శనలు చేస్తున్నవారిపై, విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులపై రాళ్లతో దాడిచేసారు. ఈ సంఘటనలో చాలామందికి మూగదెబ్బలు తగిలాయి. పరిస్థితి అదుపులో తెచ్చేందుకు పోలీసులు లాఠీచార్జి చేసి అల్లరి మూకలను అదుపులోనికి తీసుకొన్నారు.

కానీ ఎప్పటి వలెనే ముస్లిం పెద్దలు దీనికి రాజకీయ రంగు పులిమే ప్రయత్నం చేశారు. ఊరేగింపులో వైసీపీ నాయకులు పాల్గొని, ముందస్తు ప్రణాళిక ప్రకారం దాడులు చేసి స్థానిక ఎమ్మెల్యేకు, పార్టీకి చెడ్డపేరు తీసుకురావాలనేది వారి దురుద్దేశమని ఆ మత పెద్దలు చెప్పడం హాస్యాస్పదం. ఒకపక్క తమ ప్రాంతంలో, తాము ఉన్నచోట హిందూ ఉత్సవాలు, పల్లకిసేవలు జరపరాదని బహిరంగంగా చెబుతూ కొందరు ముస్లింలు దాడులు చేస్తుంటే,

స్తున్నాయి!

ముస్లిం మత పెద్దలు ఈ దాడులను వైసీపీ నాయకులు చేసినవని చెప్పడం విచిత్రం. పవిత్ర రంజాన్ మాసంలో ప్రార్థనలు చేసుకుంటూ భక్తితో ఉంటామని అంటూనే ఇలా దాడులు చేయడం ఏమిటి అని ప్రశ్నిస్తే, సమాధానం ఉండదు. తాము ప్రార్థన చేస్తున్న సమయంలో హిందువుల ఊరేగింపులతో వచ్చే శబ్దాలు తమకు ఇబ్బంది కలిగిస్తాయి, కాబట్టి అటు రాకూడదని ఆదేశించడం వారికే చెల్లు. ఇదొక లౌకికవాద దేశమని వారు ఏనాడూ విశ్వసించలేదు. పైగా కడప–చిత్తూరు రహదారి ప్రక్కనే ఉన్న మసీదుకు రహదారిపై వెళుతున్న వాహనాల శబ్దం ఇబ్బందికరం కాదని, హిందువుల ఉత్సవాలే ఏకాంతానికి భంగమని వితండవాదం చేస్తున్నారు.

హిందువులపై దాడులు కొత్తకాదు...

రాయచోటిలో హిందువుల ఉత్సవాలపై దాడులు జరగడం కొత్తకాదు. 5 సంవత్సరాల క్రితం వినాయక ఉత్సవాలపై జరిగాయి. 5 నెలల క్రితం అయ్యప్ప స్వాములు పడిపూజ ఊరేగింపుపై దాడి జరిగింది. గత సంవత్సరం శ్రీ వీరభద్రస్వామి పల్లకి సేవను ఆపేందుకు ప్రయత్నించారు. రంజాన్ ఉపవాసాల పేరుతో ఇలాంటి దాష్టీకాలకు పాల్పడడం అలవాటుగా మారింది. హిందువులను భయభ్రాంతులకు గురిచేసి ముస్లింల ఆధిపత్యాన్ని కొనసాగించడం కోసం ఈ దాడులు జరుగుతున్నాయనేది జగమెరిగిన సత్యం. రాయచోటిలోని శ్రీ వీరభద్రస్వామి దేవస్థానానికి ఒకప్పుడు 320 ఎకరాల మాన్యం ఉండేదని చెబుతారు. ప్రస్తుతం 3 ఎకరాలకు పరిమితమైంది. దేవస్థానానికి 100 మీటర్ల దూరంలోనే, దేవస్థానం భూమిలోనే మసీదు నిర్మించి, స్వామివారి ఉత్సవాలకు ఆటంకం కలిగిస్తున్నప్పటికీ స్థానిక రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు నోరు మెదపడం లేదు.

భారతదేశ చరిత్రను పరిశీలిస్తే ముస్లింలపై, ఇతర మతస్తులపై హిందువులు దాడులు చేసిన సంఘటనలు కానరావు. ఇటీవల 66 కోట్ల మంది ప్రయాగలో ఒకేచోట చేరినా ఇతర మతాల ప్రార్థనాస్థలాల మీద ఒక్క రాయి కూడా పడలేదని గుర్తుంచుకోవాలి. ఇవేమీ గుర్తించడానికి ఇష్టపడని ముస్లిం మతోన్మాదులు ఇప్పటికీ హిందువుల మనోభావాలను రకరకాలుగా గాయపరుస్తూనే ఉన్నారు. అన్నమయ్య జిల్లాలోను ప్రతి సంవత్సరం 2 నుంచి 5 దాడులు జరుగుతూనే ఉన్నాయి. రాజకీయ నాయకులు ఈ దాడులను తమకు అనుకూలంగా మార్చుకున్నారే కానీ, హిందువులపై జరుగుతున్న దాడులుగా ఏనాడు చూడలేదు. ఏ నాయకుడు అధికారంలో ఉంటే వారికి వత్తాసు పలుకుతున్న కొంతమంది పోలీసు అధికారుల వల్ల ఈ దాడులకు అడ్డుకట్ట పడడం లేదు. దీంతో హిందువులను అణచివేతనే లక్ష్యంగా చేసుకొన్న ముస్లింలు దాడులను తీవ్రతరం చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

కంచె చేనుమేస్తే

కంచె చేనుమేస్తే ఏమౌతుంది? పోలీసులలో కొందరి ప్రవర్తన అందుకు తగ్గట్టే ఉంది. వారి మాటలు, చర్యలు విస్తుగొలుపుతున్నాయి. ఉత్సవానికి రక్షణగా ఉంచిన అధికారి హిందు సంఘాలలో బలమైన నాయకులపై అక్రమ కేసులను బనాయించారు. కొంతమంది పోలీసులపై ఈ హిందూ నాయకులు దాడిచేసి చంపేందుకు ప్రయత్నించారని ఒక ఎస్.ఐ., అక్రమ కేసులు పెట్టి స్వామి భక్తి (రాజకీయనాయకుని) ని చాటుకొన్నారు. అక్రమంగా 16 మంది హిందూ సోదరులపై కేసులు పెట్టించిన ఘనత ఆ ఎస్.ఐ.కే దక్కుతుంది ఈ కేసు వెనుక స్థానిక నాయకుడి అండదండలు పుష్కలంగా ఉన్నాయనేది జగమెరిగిన సత్యం. హిందూ సోదరులపై కేసు పెట్టడం వలన వీరభద్రస్వామి ఉత్సవంపై జరిగిన దాడి కేసు నీరుగార్చడమే ముఖ్య లక్ష్యం.

దాడుల వెనుక ఎవరున్నారు?

ముస్లిం జనాభా అధికంగా ఉన్న రాయచోటిలో మత ఛాందసవాదం చావ కింద నీరులా సాగుతుంది. ప్రధానంగా ఈ ప్రాంతంవారు వివిధ పనుల రీత్యా విదేశాలలో (అరబ్) ఉండడం వివిధ రకాల పరిచయాలు ఏర్పడడం ఇందుకు ప్రధాన కారణం. అంతేకాక ఎస్.డి.పి.ఐ., పి.ఎఫ్.ఐ. సంస్థలతోపాటు వివిధ సంఘాల కార్యాచరణ వేగంగా సాగుతుంది. అంతేకాక మసీదులలో యువతకు ఇతర మతాలపై ద్వేషం పెంచే రీతిలో ఉపన్యాసాలు ఇవ్వడం యథేచ్ఛగా సాగుతున్నది. దీనితో ముస్లిం యువత ఆలోచన తీరు హిందూ యువత ఆలోచన తీరుకు చాలా భిన్నంగా ఉంది. శాంతి, దైవభక్తి హిందూ యువకులలో అధికంగా ఉంటే ఇందుకు విరుద్ధంగా ముస్లిం యువకులు ఉన్నారు. మామాటే నెగ్గాలి, మమ్మల్ని చూస్తే భయపడాలి అన్న ధోరణి కనిపిస్తున్నది. దీనికి ఓటుబ్యాంకు రాజకీయాలు తోడవడంతో హిందూవులపై దాడులు అధికమ య్యాయి. చివరికి రాయచోటిలో హిందూ పండగలు, ఉత్సవాలు జరుపుకోవాలి అంటే ముస్లిం అనుమతి తీసుకోవలసిన దుస్థితి నెలకొన్నది. ఓటుబ్యాంకు రాజకీయాలతో పాటు, స్వామిభక్తి (రాజకీయ) పరాయణులైన కొందరు ప్రభుత్వ అధికారులు కూడా కారణమే.

పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించి ఊరేగింపులో హారతులతో వెళుతున్న మహిళలపై, వృద్ధులపై కూడా విచక్షణా రహితంగా లాఠీ చార్జీ చేసారు.

ఇంటలిజన్స్, స్పెషల్ బ్రాంచ్ వైఫల్యం

ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్, బజ్రంగ్ దళ్ వంటి హిందూ సంస్థల చిన్న కార్యక్రమాలకు హడవిడి చేసే ఇంటలిజన్స్, స్పెషల్ బ్రాంచ్ అధికారులు రాయచోటిలో కొన్ని సంవత్సరాల నుండి ఇలా హిందువులపై దాడులు ఎందుకు జరుగుతున్నాయి, దీని వెనుక ఎవరు ఉన్నారు, వీటిని అరికట్టేది ఎలా అన్న దృష్టిలో ఏనాడు పనిచేసిన దాఖలాలు కనిపించవు. అధికారుల వైఫల్యంతోనే ఎంతో పురాతనమైన శ్రీ వీరభద్రస్వామి ఉత్సవంపై, హిందువులపై ముస్లింల రాళ్ల దాడులు జరిగాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. రక్షించాల్సిన వారే భక్షించి 200 మంది హిందువులపై అక్రమ కేసులు పెట్టడం స్వామిభక్తికి నిదర్శనం. దాడిచేసిన వారిని రక్షించేందుకు స్థానిక రాజకీయ నాయకులు ఎంతగానో ప్రయత్నిస్తున్నట్లు తెలస్తుంది. ఏది ఏమైనా రాయచోటి పట్టణంలో హిందువులను అణిచివేసేందుకు వారిపై దాడిచేసేందుకు హిందువులపై అక్రమ కేసులు బనాయించేందుకు ఒక హిందువే సహకరించడం బాధాకరమైన విషయం.

ఇరువర్గాలపై కేసులు నమోదు

శ్రీ వీరభద్రస్వామి పార్వేట ఉత్సవ సమయంలో జరిగిన సంఘటనలో హిందూ ముస్లింలపై పోలీసులు కేసులు నమోదు చేసారు. హిందువులపై దాడిచేసిన ముస్లింలు సుమారు 500 మందిగా, హిందువులు 200 మందిగాను కేసు నమోదు చేయడం జరిగింది. ఇప్పటి వరకు హిందువులను 16 మందిని గుర్తించి 12 మందిని, ముస్లింలను 17 మందిని గుర్తించి 8 మంది పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు.

– డి. సురేశ్‌కుమార్

(కడప నుంచి)

ఇదీ సాధి

వనితల సాధికారత...ప్రాంతీయం, జాతీయం, అంతర్జాతీయం – ఏ స్థాయి ఉత్సవాలకైనా ఇదే ప్రధాన నినాదం. వారిలో నేతృత్వ పటిమకు అన్ని అవకాశాలూ కలిగించాలన్నది దీనిలో కీలకం. తనను తాను కాపాడుకుంటూ తోటివారినీ కాపాడటమన్నది రక్షణ నాయకత్వ లక్షణం. పరిరక్షణ అనగానే దృశ్య సంబంధంగా మనముందు నిలిచేది భారత స్వాతంత్ర్య, గణతంత్ర మహోత్సవాల్లో దేశ రాజధాని వేదికగా ఉండే విన్యాస పరంపర. అలాగే ఏటా రాష్ట్రపతి భవన్‌లో జరిగే 'పద్మ' పురస్కారాల స్వీకరణలో మహిళా ప్రాతినిధ్యం.

వీటి ఈ నేపథ్యంలో ముగ్గురు అతివల సాహసోపేత రీతిని స్మరించుకోవాలి. వారే రాధిక, రితికా, డింపుల్. వారే సైన్యంలోని మేజర్, బృంద కమాండర్, కెప్టెన్. ఇంకొక నాయకురాలూ ఉన్నారు. పేరు రాధ. వయసు 92!


రాధ

రాధిక

వీరధీర శూర నారి రాణీరుద్రమ. సమరరంగాన అనుపమాన.'ఆమే నా ఆదర్శం' అంటారు రాధికాసేన్. 'హిమాచల్ స్వస్థలమైన మీకు ఆనాటి ఆ తెలుగు తేజం ఎలా స్ఫూర్తి' అని అడిగితే, చరిత్ర రచనల్లో చదివానని బదులిస్తారామె.

రుద్రమదేవి, అవక్రపరాక్రమశాలి. కాకతీయ వంశాన ధ్రువతార. పరిపాలన పగ్గాలు చేపట్టిన నిర్వహణ దక్షురాలు. అసూయాపరులు చుట్టుముట్టినపుడు ఆయుధధారిణి అయి స్త్రీ శక్తిని భరించలేని తత్వాన్ని ఆసాంతం తరిమిన సాధికార యుక్తి రూపిణి. అశ్వారోహణంలో ఆరితేరి, యుద్ధ విద్యలో నిపుణత గడించి, అస్త్రశస్త్ర ప్రయోగాల్లో పేరొంది, చతురోపాయాలనీ తెలిసి, రణకౌశలాన్ని ఆసాంతమూ సొంతం చేసుకున్న సబల.

ప్రళయకాల మహోగ్ర భానుకిరణం
కల్పాంత కుపిత సాగర తరంగం
సంవర్త సమయ ఝంఝామారుతం

పరిణామ ఫలితంగానే సామ్రాజ్యంలో వెలుగు వెల్లువలు నిండాయి. గౌరవ పతాక వినువీధిన సగర్వంగా ఎగిరింది. ఇదే భావార్థాన్ని పాఠ్య పుస్తకాల్లో చదివిన రాధిక... శక్తి, స్వావలంబన అనేవి సాధిస్తేనే వస్తాయని ఆవాహన చేసుకున్నారు. రక్షణ విద్య ప్రతి స్త్రీకీ అత్యవసరమన్నది ఆమె నిశ్చితాభిప్రాయం.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వనితా సాధికారత వారోత్సవాలూ ఏర్పాటయ్యాయి. అందులో భాగంగా, రక్షణ విభాగాలు దేశం లోని పలు ప్రాంతాల్లో .. ప్రత్యేకించి విద్యార్థినులకు 'ఓపెన్ హౌస్' కార్యక్రమాలను చేపట్టాయి. అమ్మాయిలకు భద్రత కలిగించే చట్టాలు, న్యాయ నిబంధనల వివరాలను విపులీకరించారు. అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో ఉపయోగించే అనేకానేక ఆయుధాలను ప్రదర్శనగా ఉంచారు. ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగేలా విశదీకరించారు. కాంగ్రా ప్రాంతానికి చెందిన రాధిక ఇంజనీరింగ్‌లో పట్టభద్రులయ్యారు. సైన్యంలో ప్రవేశానికి పోటీ పరీక్షలో విజయం సాధించి పదాతి దళంలో చేరారు. నిత్యమూ ఉల్లాసంగా ఉంటూ ఎన్నో సందర్భాల్లో ప్రత్యేకత నిరూపించుకున్నారు. పర్యవసానంగా సీనియర్ సేనాధికారిణిగా మేజర్ అనిపించుకున్నారు.

ఐక్య రాజ్య సమితికి చెందిన శాంతి పరిరక్షక దళంలో ఆమెకి ముఖ్యస్థానం లభించింది. కాంగో దేశానికి వెళ్లి ప్రత్యేక విధులు నిర్వర్తించిన ఆమెకు 'నమితి' విశిష్ట పురస్కారం అందించింది. శాంతియుత వాతావరణ పరికల్పన కృషికి దక్కిన అది అత్యున్నత ప్రతిఫలం.

భారత రక్షణ వ్యవస్థలోని సత్తువను ఎరకోట ఆవరణలో చాటి చెప్పిన పాటవం రాధికది. ఆమె పాల్గొన్న ఆ విలక్షణ కార్యక్రమం పేరు 'కర్తవ్యపథ్'.

క్విక్ రియాక్షన్ ఫోర్స్ వాహనానికి కమాండర్‌గా వ్యవహరించారు. అది అసమాన బుల్లెట్ ప్రూఫ్ వెహికల్. ఎంతటి పేలుడు తీవ్రతనైనా నిలువరిస్తుంది. ఆ శకట ప్రదర్శక బృందానికి నేతగా ఉండడం ఎంతో ఘనతర బాధ్యత. మహిళా మణుల నివాస ప్రాంతాల్లో గస్తీ / నిఘా పనులు నెరవేర్చటం మరో విశిష్ట అనుభవంగా చెబుతారు.

దేశ రాజధాని నగరంలో పుట్టి పెరిగిన రితికా... తనకు స్ఫూర్తినిచ్చింది తండ్రి అని చెబుతుంటారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వనితా సాధికారత వారోత్సవాలూ ఏర్పాటయ్యాయి. అందులో భాగంగా, రక్షణ విభాగాలు దేశం లోని పలు ప్రాంతాల్లో .. ప్రత్యేకించి విద్యార్థినులకు 'ఓపెన్ హౌస్' కార్యక్రమాలను చేపట్టాయి. అమ్మాయిలకు భద్రత కలిగించే చట్టాలు, న్యాయ నిబంధనల వివరాలను విపులీకరించారు. అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో ఉపయోగించే అనేకానేక ఆయుధాలను ప్రదర్శనగా ఉంచారు. ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగేలా విశదీకరించారు.

రితికా

డింపుల్

కారత...

ఆయన ఢిల్లీలోనే పోలీసు అధికారి. రక్షణ బాధ్యతల నిర్వహణను మించింది మరేదీ ఉండదని అంటుంటారు. ఆ ఉత్సాహ ప్రోత్సాహాలతోనే సైనికదళంలోకి ప్రవేశించారు. 'మా అమ్మ ఉపాధ్యాయిని. పిల్లల భవితకు బంగరు బాట వేసే వృత్తి తనది. ఏ పని తీసుకున్నా తనదైన విశిష్టత చూపితేనే గుర్తింపు, గౌరవం లభిస్తాయన్నది తన భావన. ఆ గుణాన్నే నేనూ అలవాటుగా మలుచుకున్నా' అంటున్నప్పుడు రితికా కళ్లలో సగర్వం ప్రతిఫలించింది.

సిగ్నల్ ట్రైనింగ్ సెంటర్ విభాగంలో ఎంద రెందరో నిపుణత్వ శిక్షణ పొందుతుంటారు. వారిలో అత్యధికులు పురుషులే. వారి మధ్య ఒకే ఒక యువతి రితికా! వందల మంది నుంచి కేవలం పన్నెండు మందిని ఎంచుకున్నారు కవాతు ప్రదర్శనకి. ఆ కొద్దిమందిలోని ఏకైక వనిత రితానే. అదే సిగ్నల్ టీమ్‌కి నాయకురాలిగా ముందు నడిచిందీ ఆమె!

'భారత సేన అంటే ఎంతో విఖ్యాతం. వనితా శక్తినీ ఆహ్వానిస్తోంది. అందులో నేనూ ఉండటం ఎంత సంతోషాన్ని పెంచుతోందో మాటల్లో చెప్పలేను. అవకాశాలు అరుదుగా వస్తాయి. అందిపుచ్చుకోవాల్సింది యువతరమే! పట్టుదలగా ప్రయత్నించాలే కానీ, సాధ్యంకాని దంటూ ఉండదీ ప్రపంచంలో. నేను కలలు కన్నాను. సాకారం చేసుకున్నాను. మీరే చెప్పండి ఇప్పుడు! ఇది కాదా వనితా సాధికారత అంటే? అంటున్న రితికా అందరికీ భవ్యదీప్తి.

రవి సహస్ర ప్రభాసి చిరత్న రత్న
కాంచన కిరీటమది శిరోగ్రమున మెరసె
సమద శత్రు భయంకరోజ్వల కరాళ
కాళి కరవాలమది కరాగ్రమున నొరసె!

అని మనోనేత్రం ముందర సాక్షాత్కారం సిద్ధిస్తుంది. ఎంతో మంది సైనికులు కదం తొక్కుతుంటే, ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది కళ్లు తిలకిస్తుంటే, బృందానికి నాయకత్వం వహించ డమనేది ఎనలేని భావోద్వేగాన్ని కలిగించింది రితికాకు! ఆ ఉద్వేగం వెనక ఆశలూ ఆశయాలూ ధ్యేయాలూ, లక్ష్యాలూ లెక్కలేనన్ని, అన్నింటి కేంద్రీకృత రూపమే కమాండర్ హోదాలో తాను అగ్రేసరి కావడం.

జనగణ విక్రాంత రథము
జయపథాన కొనసాగెను
ధరాతలము నలువైపుల
చిరునవ్వులు చిలికించను
అనిపించక తప్పదు ఎప్పుడైనా, ఎక్కడైనా!

పేరూ, తీరూ ఉత్సాహభరితం అని 'డింపుల్'ను (పూర్తి పేరు డింపుల్ సింగ్‌భాట) చూడగానే అనిపిస్తుంది. రాజస్థాన్ ప్రాంతం జోధ్‌పూర్ తన స్వస్థలమైనా, విద్యాభ్యాసం పలుచోట్ల సాగింది. సోదరి దివ్య ప్రేరణతో డింపుల్ చెన్నై చేరి, అక్కడి ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో శిక్షణ సర్వసమగ్ర శిక్షణ పొందారు. అనేకమంది క్యాడెట్లు ఉన్న అక్కడ పాటవ పోటీలో స్థానం సంపాదించారు. ఉన్నతాధికారుల నుంచి పతకాన్ని స్వీకరించారు. అన్నింటికన్నా మిన్న అయిన స్వీకరణ ఏమిటంటే...ఆమె నుంచి గౌరవ వందనాన్ని భారత రాష్ట్రపతి స్వీకరించడం! పన్నెండు అడుగుల పైగా ఎత్తుగల నిచ్చెనపై నిలచి ఉండి, మోటారు వాహనం నడుపుతూనే సెల్యూట్ చేశారు కెప్టెన్ డింపుల్. ఆమె అలా వందన సమర్పణ చేసిన మొదటి యోధురాలు. ఆ విన్యాస ప్రదర్శన కోసం నెలల తరబడి శిక్షణ, సంసిద్ధత వహించారు. ఎంతో శారీరక పటిమ, మరెంతో మహోదారుధ్యం ఉంటే తప్ప అలాంటి సాహసకృత్యం చేయలేరు. అప్పుడు ఆమె మనోమందిరాన..

భారతీయ నారి నేను!
నిత్యశక్తి ధాత్రి నేను!
ప్రియకర త్రివర్ణ రమ్య
జయపతాక విలసిల్లెను!...

అని ప్రతిధ్వనించినట్లు ఉండిఉంటుంది.

డింపుల్ బాల్యమంతా సైనిక కంటోన్మెంట్ ప్రదేశంలోనే గడిచింది. కంప్యూటరు సైన్స్ కోర్సుచదువుతూనే సైనిక బాధ్యతల మీద మక్కువ పెంచుకున్నారంటే– అదంతా జాతీయ భావ ప్రపూర్ణం. కళాశాల రోజులలోనే సేనా శిక్షణార్థిగా ఉన్నారు. రక్షణ అంశాల ప్రవేశ పరీక్షలో జాతీయ స్థాయి ర్యాంకును సాధించారు. మెరుపు వేగాన్ని తలపించే వాహన బృంద సారథిగా అందరితో శభాష్ అనిపించుకున్నారు. 'కుటుంబ సభ్యుల్లో మీపై ఎవరి ప్రభావం అధికం?' అన్న ప్రశ్నకు తాతగారి పేరు చెప్పారు. ఆయన త్రివిధ దళాల సైనికులకు సంబంధించి అత్యున్నత పురస్కారం పరమవీరచక్ర స్వీకర్త. ఇదంతా తనలోని చైతన్య వ్యాప్తికి దోహదకారి అంటున్నారు కెప్టెన్ డింపుల్.

ఆమె తాతగారి గురించి అనుకున్నాం కదా. ఇప్పుడిక తొమ్మిది పదుల వయసును మించిన రాధా బెన్‌భట్ గురించి! చిన్న నాటి నుంచీ తానొక సిసింద్రీ. అల్మోరా (ఉత్తరాఖండ్) వాస్తవ్యురాలైన ఆమె ఇప్పుడు గుజరాత్ ఆశ్రమవాసిగా ఉంటున్నారు. అమ్మాయిల ధీశక్తిని పెంపొందించే ఉద్యమాన్ని చేపట్టి, ఎందరో అనుయాయుల్ని సంపాదించుకున్నారు. స్త్రీలు సబలలు అంటూ,సాహసిక ప్రవృత్తిని పెంపొందింప చేస్తూ వస్తున్నారు. ఇరవై ఏళ్ల వయసులో విమోచన ఉద్యమ సమయాన కారాగారానికి వెళ్లడం ఇంకెంతో విలక్షణత.

రాధదీ సైనిక కుటుంబం. క్రమశిక్షణకు పేరొందిన తరం. గ్రామీణ మహిళాలోకానికి సేవలందించడంతోనే ఆమెకు తృప్తీ, సంతోషం. ఆ లక్ష్యంతోనే సముద్ధరణ సంస్థ నిర్వహణను చేపట్టి, అదే తరుణాన గ్రామ స్వరాజ్య వ్యవస్థను స్థాపించి, ఎంత ప్రశస్తిని అందుకున్నారు. అందుకు పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు.

ఇలా ఆ ముగ్గురూ, ఈ ఒక్కరూ... మొత్తం నలుగురూ నిశ్శబ్ద సంచలనానికి ప్రతీకలు. నారీలోక మణిహారాలు. వారికి నిఖిల జన జయజయధ్వానాలు. వనితల సాధికారతే జాతి పురోగమనానికి ప్రతీక.

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్

మణిపూర్‌లో అరాచకశ

ఈశాన్య రాష్ట్రాల్లో రత్నాల భూమిగా, స్విట్జర్లాండ్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన మణిపూర్‌లో ఇప్పుడిప్పుడే శాంతియుత వాతావరణం ఏర్పడుతున్న నేపథ్యంలో మరోసారి ఘర్షణలు చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ రాజీనామా తర్వాత కొత్త నాయకుడిని ఎన్నుకునేందుకు అవకాశం ఉన్నా.. ముందుగా అక్కడి పరిస్థితులను చక్కదిద్దే దిశగా రాష్ట్రపతి పాలన విధించింది కేంద్ర ప్రభుత్వం.

శాంతి ప్రక్రియకు అవరోధాలు కల్పిస్తూ కొన్ని వర్గాలు దుందుడుకుగా ప్రవర్తించడంతో తాజాగా మరోసారి అల్లర్లు చెలరేగాయి. ఈ పరిస్థితుల్లో ప్రజల మధ్య సామరస్యాన్ని పెంచేందుకు కలిసిరావాల్సిన వివక్షాలు బాధ్యత మరిచి విద్వేషపూరిత రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తున్నాయి. మణిపూర్‌లో జాతుల మధ్య వైరం కొత్తదేం కాదు. రాష్ట్రంలోని ప్రధాన తెగలైన మెయితీ, కుకి-జోల మధ్య పోరాటం నిరంతరం కొనసాగుతూనే ఉంది. ఈ ఘర్షణతో ఇరువర్గాలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. వేలాది మంది ప్రజలు నిర్వాసితులయ్యారు. వారి నివాసాలు ధ్వంసమయ్యాయి, వందలాది మంది మరణించారు. విదేశీ జోక్యం ఈ పోరాటాన్ని ప్రమాదకర మలుపు తిప్పింది. ఈ కారణంగానే మణిపూర్ నిరంతరం మీడియాలో నిలుస్తోంది. మణిపూర్‌లో 2023 మే 3వ తేదీ నుంచి నుంచి ఇప్పటి వరకూ 260 మంది బలి కాగా, 60 వేల మంది ఇప్పటికీ రక్షణ శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. రాష్ట్రం రెండు తెగలమధ్యా చీలిపోయింది. ఒకరి ప్రాంతాల్లోకి మరొకరు వెళ్లే పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో అక్కడ సాధారణ పరిస్థితులు నెలకొనేలా ప్రయత్నాలను కేంద్రం ఇప్పుడు ముమ్మరం చేసింది.

మణిపూర్‌లో జరుగుతున్న పోరాటం రాజకీయ పార్టీల మధ్య కాదు. జాతుల మధ్య జరుగుతున్న పోరాటం ఇది. దేశ భద్రత, సమగ్రతలను దృష్టిలో పెట్టుకొని అక్కడ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వంతో పాటు ప్రతిపక్షం కూడా తన వంతు కృషి చేయాలి. కానీ ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ సహా కొన్ని రాజకీయ పార్టీలు రాష్ట్రంలో కొనసాగుతున్న చిచ్చు నుంచి చలికాచుకునేందుకే ప్రాధాన్యం ఇస్తున్నాయి. ప్రతీసారి పార్లమెంట్ సమావేశాలకు ముందు ఏదో ఒక సమస్యను తీసుకొచ్చి కేంద్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతూ సమావేశాలను అడ్డుకోవడం ఆనవాయితీగా మారింది. తాజాగా మరోసారి సరిగ్గా పార్లమెంట్ సమావేశాలకు రెండు రోజుల ముందు మణిపూర్లో మరోసారి అల్లర్లు చెలరేగాయి.

రాష్ట్రంలో శాంతి నెలకొనే చర్యల్లో భాగంగా నిర్బంధాలు, దిగ్బంధాలను తొలగించి, ప్రజలంతా స్వేచ్ఛగా తిరిగేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కల్పించిన అవకాశాన్ని కొన్ని శక్తులు దుర్వినియోగం చేయడంతో తాజా పరిణామాలు చోటు చేసుకున్నాయి.

కేంద్రంపై కుకీల కన్నెర్ర

మణిపూర్‌లో ఈ నెల 8వ తేదీన కుకీ తెగ ప్రాబల్య కాంగ్పోక్పి జిల్లాలోని పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రజారవాణాకు, ప్రజల సంచారానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా అనుమతించడాన్ని వ్యతిరేకిస్తూ కుకీలు తమ ప్రాబల్య ప్రాంతాల్లో ఆందోళనలు చేపట్టారు. తమకు ప్రత్యేక పాలనా విభాగం కావాలని డిమాండ్ చేశారు. అప్పటివరకూ ఇతరులను తమ ప్రాంతాల్లోకి అనుమతించేది లేదంటూ నిరసనకారులు ప్రైవేటు వాహనాలకు, ప్రభుత్వ బస్సులకు నిప్పంటించారు. ఇంఫాల్-దిమాపుర్ రహదారిపై రాకపోకలకూ ఆటంకం కలిగించారు. నిరసనకారులు వాహనాలపై రాళ్లు రువ్వడమేకాకుండా రోడ్లను తవ్వారు. భద్రతా బలగాలు వారిని అడ్డుకోవడంతో ఘర్షణలు జరిగాయి. నిరసనకారులు ఇంఫాల్ నుంచి సేనాపతి జిల్లా వైపు వెళ్తున్న రాష్ట్ర రవాణా సంస్థకు చెందిన బస్సుకు నిప్పు పెట్టేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి చేయి దాటింది. దీంతో, భద్రతా దళాలు ప్రదర్శన

క్తుల ఏరివేత

కారులను చెదరగొట్టడానికి భాష్పవాయు గోళాలను ప్రయోగించడంతో పాటు కాల్పులు జరిపాయి. ఈ ఘర్షణల్లో ఒకరు మృతి చెందారు. మహిళలు సహా 43 మంది గాయపడ్డారు. వీరిలో 27 మంది భద్రతా సిబ్బంది ఉన్నారు. మెయితీ వర్గానికి చెందిన పౌర సమాజ సమాఖ్య చేపట్టిన శాంతి ప్రదర్శనను వ్యతిరేకిస్తూ కూడా కుకీ ప్రజలు ఆందోళనలకు దిగారు. ఇంఫాల్ పశ్చిమ జిల్లాలో చేపట్టిన శాంతి ర్యాలీని పోలీసులు కాంగ్‌పోక్పికి రాకమునుపే అడ్డుకున్నారు. ర్యాలీ ముందుకు సాగాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్సుల్లోనే వెళ్లాలని వారికి షరతు విధించారు. చివరికి వారందరినీ 10 ప్రభుత్వ బస్సుల్లో తరలిస్తుండగా కుకీల మెజారిటీ ప్రాంతమైన కాంగ్‌పోక్పి వద్ద ఆందోళనకారులు బస్సులను అడ్డుకుని, ఒక బస్సుకు నిప్పంటించేందుకు ప్రయత్నించారని పోలీసులు తెలిపారు. నిరసనకారులను చెదరగొట్టాక మైతేయి శాంతి ర్యాలీ నిర్వాహకులున్న బస్సులు ముందుకు సాగాయని చెప్పారు. ఘటన అనంతరం ఆ ప్రాంతంలో కర్ఫ్యూ అమల్లోకి వచ్చింది. మరోవైపు కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కుకీ జో కౌన్సిల్ నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ ఘర్షణల తరువాత రాష్ట్రంలో దాదాపు 114 ఆయుధాలు, ఐఈడీలు, గ్రెనేడ్లు, మందుగుండు సామగ్రిని భద్రతా బలగాలు సీజ్ చేశాయి. కాంగ్‌పోక్పి, చురచంద్‌పూర్, టెంగ్నౌపాల్‌తో సహా ఐదు కొండ జిల్లాల్లో ఉద్రిక్తత నెలకొన్నప్పటికీ పరిస్థితి ప్రశాంతంగా ఉంది.

17 మంది ఉగ్రవాదుల అరెస్టు

హింసాత్మక ఘటనలు జరిగిన కొద్ది గంటల్లోనే మణిపూర్ పోలీసులు వేర్వేరు ప్రాంతాల నుంచి 17 మంది ఉగ్రవాదులను అరెస్టు చేశారు. వీరిలో ముగ్గురు మహిళలు కూడా ఉన్నారు. వారి నుంచి కార్లు, ద్విచక్ర వాహనాలు, నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇంఫాల్ పశ్చిమ జిల్లా, ఇంఫాల్ తూర్పు జిల్లా, టెంగ్నౌపాల్ జిల్లా నుంచి ఒకరిని అరెస్టు చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఈ ఉగ్రవాదులు నేషనల్ రివల్యూషనరీ ఫ్రంట్ ఆఫ్ మణిపూర్, కాంగ్లీపాక్ కమ్యూనిస్ట్ పార్టీ, పీపుల్స్ రివల్యూషనరీ పార్టీ ఆఫ్ కాంగ్లీపాక్, యునైటెడ్ పీపుల్స్ పార్టీ ఆఫ్ కాంగ్లీపాక్, కాంగ్లీ యావోల్ కన్నా లూప్‌లకు చెందినవారని వారు వెల్లడించారు. ఉగ్రవాదులు అధికారులు, కాంట్రాక్టర్లు, వ్యాపారులు, సామాన్య ప్రజల నుంచి డబ్బును దోచుకోవడంతో పాటు, ఆయుధాలు, మందుగుండు సామగ్రి రవాణా, తదితర అనేక నేరాలకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. వారి నుంచి 14 మొబైల్ ఫోన్లు, రెండు కార్లు, ఒక ద్విచక్ర వాహనం, రూ. 1.07 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు.

రాష్ట్రపతి పాలన అమలులోకి వచ్చిన తర్వాత మణిపూర్‌లో శాంతి పునరుద్ధరించే లక్ష్యంతో గవర్నర్ అజయ్ భల్లా ఓ ప్రకటన విడుదల చేశారు. అక్రమంగా ఉంచుకున్న ఆయుధాలు, పేలుడు పదార్థాలను ఏడు రోజుల్లోగా అప్పగించాలని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గవర్నర్ పిలుపు తర్వాత ఏడు రోజులలో దాదాపు

వివేకానంద కేంద్రం, కన్యాకుమారి (తెలుగు ప్రాంతం)

101-102, Fortune Habitat, Irrum Manzil Colony, Hyderabad 500082

సంపూర్ణ కాల స్వచ్ఛంద యువ సేవకుల(యువతీ యువకులు)కై పిలుపు

"నా ఆశలన్నీ సద్గుణవంతులు, బుద్ధిశీలురు, సేవానిరతులు, విధేయులు, త్యాగనిరతులైన యువతపైనే!
వారే నా ఆశయాలను అమలుచేయగలరు. తద్వారా తమకూ, గొప్ప మేలు చేయగలరని నా విశ్వాసం" - స్వామి వివేకానంద

1. స్వామీజీ ఆశయ సాధన కోసం దేశ సేవ చేయాలనే కోరిక మీకు ఉందా?
2. మన దేశ ప్రగతి పట్ల మీకు సంతోషమేనా? సామాన్య మానవుడి కష్టాలను చూసి మీకు బాధ కలుగుతుందా?
3. మారుమూల గ్రామాలు, బస్తీలలో అణగారుతున్నవారికి సేవ చేయాలనుకుంటున్నారా?
4. స్వామి వివేకానంద సందేశాన్ని యువతలో వ్యాప్తి చేయాలనుకుంటున్నారా?
5. యోగా ఒక జీవన విధానమని మీరు తెలుసుకొని, ఆచరించి, ప్రచారం చేయాలనుకుంటున్నారా?

పైన పేర్కొన్న ప్రశ్నలలో ఏ ఒక్కటి, లేదా అంతకంటే ఎక్కువ ప్రశ్నలకు మీ హృదయం అవునని స్పందించినట్లయితే... మీరు యువప్రాయులు, శక్తివంతులు, అవివాహితులు అయినట్లయితే... మీ కుటుంబాన్ని విడిచి దేశంలో ఏ ప్రాంతంలోనైనా సేవ చేయటానికి సిద్ధంగా ఉంటే... కనీసం 2 సంవత్సరాల కాలం స్వచ్ఛంద అంకిత సేవకు మీరు పూర్తి సమయం కేటాయించటానికి GSO(జనరల్ సెక్రటరీ ఆఫీస్), వివేకానంద కేంద్రం కన్యాకుమారికి దరఖాస్తు చేసుకొనవచ్చు. ఇది పూర్తిగా స్వచ్ఛంద సేవ. జీతంతో కూడిన ఉద్యోగం కాదు. మీ భోజన, వసతి సదుపాయాలు మరియు ప్రాథమిక వ్యక్తిగత ఖర్చుల బాధ్యతను వివేకానంద కేంద్రమే తీసుకుంటుంది.

పూర్తి వివరాలకోసం
మా వెబ్‌సైట్‌ను సందర్శించగలరు.

www.vkendra.org/joinasSevavrati
Contact Numbers - 9052702940, 9848209988, 9438506305
Email - teluguprant@vkendra.org

2025 మార్చి 20 తేదిలోపు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఏప్రిల్‌లో హైదరాబాదులో జరిగే 2 రోజుల ఓరియంటేషన్ ప్రోగ్రామ్ (Orientation Program Cum Interview) కు రావలసి ఉంటుంది.

కులాల వ్యవహారం కోర్టులతో కాదు

ఇటీవల దేశవ్యాప్తంగా ఆరె కటిక (ఖటిక్) కులస్తులను షెడ్యూల్డ్ కులాల జాబితాలో చేర్చాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. మణిపూర్‌లో జరిగిన అల్లర్లను ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం ప్రస్తావించింది. కులాల జాబితాలో సవరణలు చేసే అధికారం కేవలం పార్లమెంట్‌కు మాత్రమే ఉంటుంది కాబట్టి పార్లమెంట్‌నే ఆశ్రయించాలని సూచించింది. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఆరె కటిక కులస్తులను ఎస్సీల జాబితాలో చేర్చాలని కోరుతూ తెలంగాణ ఆరె కటిక (ఖటిక్) అసోసియేషన్ జనవరి 8న సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. ఇందులో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రతివాదిగా చేర్చింది. కొన్ని రాష్ట్రాల్లో ఆరె కటిక కులస్తులు ఎస్సీ సామాజిక వర్గంలో ఉండగా, మరికొన్ని రాష్ట్రాల్లో వెనుకబడిన తరగతుల (ఓబీసీ) వర్గంలో ఉన్నారని ఆరె కటిక అసోసియేషన్ కోర్టుకు తెలిపింది. దీంతో వేరే రాష్ట్రానికి చెందిన అమ్మాయి లేదా అబ్బాయితో పెళ్లి జరిగినప్పుడు రిజర్వేషన్ల విషయంలో సమస్యలు ఎదురవుతున్నాయని పిటిషన్‌లో పేర్కొంది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసిహ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. 'అసలు మీ పిటిషన్ విచారణకు ఎలా సమర్థనీయం?' అని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. "మణిపూర్‌లో ఏం జరిగిందో మీకు తెలుసు కదా? అక్కడ మైతేయి కులస్తులకు సంబంధించిన కేసులో హైకోర్టు నిర్ణయం తర్వాత ఏం జరిగింది? మణిపూర్‌లో ఎలా అల్లర్లు జరిగాయో చూశారు కదా?" అంటూ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. అయితే రిట్ పిటిషన్‌ను ఉపసంహరించుకుంటామని, హైకోర్టుకు వెళ్లేందుకు అవకాశం కల్పించాలని పిటిషనర్ తరఫు న్యాయవాది ధర్మాసనాన్ని కోరారు. అందుకు సైతం ధర్మాసనం అభ్యంతరం తెలుపుతూ "కులాల జాబితాను సవరించడం, కొత్త చట్టాలను రూపొందించడం పార్లమెంట్ చేస్తుంది. హైకోర్టుకు వెళ్లినా మీకు పరిష్కారం దొరకదు. కాబట్టి పార్లమెంట్‌ను ఆశ్రయించండి' అని చెప్పింది.

300 ఆయుధాలను ప్రజలు ప్రభుత్వానికి అప్పగించినట్లు సమాచారం.

మరోవైపు ఈశాన్య ప్రాంతాల్లోని తిరుగుబాటు దారులు తమ ఆయుధాలను వీడి జన జీవన స్రవంతిలోకి రావాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. దేశాభివృద్ధిలో వారి భాగ స్వామ్యాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల ఢిల్లీలో అస్సాం రైఫిల్స్ నిర్వహించిన 'యూనిటీ ఉత్సవ్- వన్ వాయిస్, వన్ నేషన్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈశాన్య భారత్ శాంతి, అభివృద్ధిని కోరుకుంటోందని, దేశంలో ముఖ్యమైన భూమిక పోషించాలని అనుకుంటోందని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో ఈశాన్య భారతంలో 10వేల మంది తిరుగుబాటుదారులు లొంగి పోయారని, 12 శాంతి ఒప్పందాలు కుదుర్చు కున్నామని తెలిపారు. 70శాతం హింస తగ్గిందని వెల్లడించారు.

మణిపూర్ కోసం ప్రత్యేకంగా బడ్జెట్

రాష్ట్రపతి పాలనలో ఉన్న మణిపూర్ కోసం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో 2025-26 సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ ఖర్చు రూ. 35,103.90 కోట్లు ఉంటుంది. మొత్తం అంచనా ఆదాయం రూ. 35,368.19 కోటు. ఇది 2024-25లో రూ. 32,471.90 కోట్లుగా" అని సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెడుతూ తెలిపారు.

హిందూ దేవాలయాల పునరుద్ధరణ

మణిపూర్‌లో కొనసాగుతున్న సంఘర్షణలో దెబ్బతిన్న హిందూ దేవాలయాలు, ఇతర మతపరమైన ప్రదేశాలను పునరుద్ధరించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశాలను జారీ చేశారు. సాయుధ గ్రూపులు ధ్వంసం చేసిన మెయితీలకు చెందిన మతపరమైన ప్రదేశాలను పునర్నిర్మించడానికి రాష్ట్ర అధికార యంత్రాంగం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిర్ణయాన్ని అరంబై టెంగోల్‌తో పాటు మెయిటీ గ్రామ వాలంటీర్లు స్వాగతించారు. అమిత్ షా నిర్ణయం రాష్ట్ర సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ దిశగా ఒక ముఖ్యమైన అడుగు" అని అభివర్ణించింది అరంబై టెంగోల్. ఇది సమాజంలో శాంతి, ఐక్యతను తీసుకురావడానికి సహాయపడుతుందని అని పేర్కొంది. "కేంద్ర ప్రభుత్వం సామరస్యపూర్వక పరిష్కారం వైపు అడుగు వేసింది. వారి ఆదేశాలను పాటించడం మన బాధ్యత. సంక్షోభం కొనసాగితే మేము మౌనంగా ఉండము. మన భూమిని, మన ప్రజలను రక్షించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం" అని తెలిపింది.

అందరూ ఆలోచించాల్సిందే..

గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయంలో ఈశాన్య రాష్ట్రాలకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు. దీంతో అక్కడి ప్రజలు మిగతా దేశ ప్రజలతో కలిసిపోలేక పోయారు. మన హైదరాబాద్ లేదా ఢిల్లీ, ముంబైల నుంచి ఎవరైనా అక్కడి రాష్ట్రాల పర్యటనకు వెళ్లితే 'ఇండియా నుంచి వచ్చారా?' అని అక్కడి ప్రజలు అడిగిన సందర్భాలు ఉన్నాయి. మరోవైపు ఈశాన్య ప్రజలు విద్యా, ఉపాధి అవకాశాల కోసం దేశంలోని మిగతా రాష్ట్రాలకు వెళ్లినప్పుడు వారిని చూసి చైనా, టిబెట్, భూటాన్, నేపాల్ వారని అనుకోవడం కూడా చూసే ఉంటాం. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధాన మంత్రిగా బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి చాలా వరకూ మారింది. ఈశాన్య రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాలతో పాటు అభివృద్ధి పనుల్లో వేగం పెరిగింది. ఈ కారణంగా ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీ లేదా ఎన్డీఏ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి.

మణిపూర్ సమస్య కేవలం ఈశాన్యరాష్ట్రానికే పరిమితమైన చిన్న ఘటనలుగా వదిలేస్తే అది దేశంలోని ఇతర ప్రాంతాలకు కూడా ఇది విస్తరించే ప్రమాదం ఉంది. పంజాబ్‌లో ఖలిస్తానీలు, తమిళనాడులో ద్రవిడ వేర్పాటువాదులు, జమ్మూ కశ్మీర్‌లో సీమాంతర ఉగ్రవాదం, కొన్ని రాష్ట్రాల్లో వామపక్ష తీవ్రవాదం కారణంగా మన దేశం ఇప్పటికే సమస్యలను ఎదుర్కొంటోంది. పాకిస్తాన్, చైనా దేశాలు మన దేశంలో నిరంతరం అశాంతిని ఎగదోసే కుట్రలు కొనసాగిస్తున్నాయి. ఆగ్నేయాసియాతో మన దేశాన్ని అనుసంధానించే ఈశాన్య రాష్ట్రాల్లో అశాంతి జ్వాలలను ఎగదోసేందుకు చైనా కుట్రలెన్నో పన్నుతోంది. మణిపూర్ సంక్షోభ నివారణకు రాజకీయాలకు అతీతంగా ఆలోచించాల్సిన సమయం వచ్చింది.

క్రాంతిదేవ్ మిత్ర
సీనియర్ జర్నలిస్ట్

కటిక పేదరికం నుంచి భారత్‌కు విముక్తి

భారత్‌లో తీవ్రమైన పేదరికం రేటు 1 శాతం దిగువకు పడిపోయిందని ఓ తాజా అధ్యయనం వెల్లడించింది. ఆర్థికవేత్తలు సుర్జీత్ ఎస్ భల్లా, కరణ్ భాసిన్ 2022-23, 2023-24 ఆర్థిక సంవత్సరాల్లో ఇంటింటికీ అయిన ఖర్చుపై – హెచ్‌సీయీఎస్ ఆధారంగా చేపట్టిన అధ్యయనం భారత్ తీవ్రమైన పేదరికాన్ని విజయవంతంగా నిర్మూలించిందని, గడచిన దశాబ్ద కాలంలో పేదరిక స్థాయులు గణనీయంగా పడిపోయాయని వెల్లడించింది. 2011-12 ఆర్థిక సంవత్సరంలో దేశ జనాభాలో దారిద్ర్య రేఖకు దిగువ ఉన్నవారు 12.2 శాతం కాగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి అది కాస్త 1 శాతానికి తగ్గింది. గడిచిన 12 ఏళ్లలో దేశంలో ఆర్థిక అసమానత తగ్గిపోయింది. 2011-12లో 37.5 శాతంగా ఉన్న ఆర్థిక అనమానత 2023-24కు వచ్చేసరికి 29.1 శాతంగా ఉంది.

ఇటీవలి కాలంలో పేదల్లో కొనుగోలు శక్తి పెరిగింది. పేదలు 2022-23, 2023-24 సంవతర్సాల్లో ఆహారంపై చేసే ఖర్చు 10.7 శాతం

పెరిగింది. అదే కాలానికి గృహోపకరణాలకు చేసే ఖర్చు 24.2 శాతం పెరిగింది. మొత్తంగా పేదలు సగటును ఓ నెలకు చేసే వ్యయం 11.9 శాతం పెరిగింది.

భారత్‌లో పేద కుటుంబాలు ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పెరిగిన ఆదాయాలు, దేశ ఆర్థిక వృద్ధి తోడ్పడ్డాయి. ఇవన్నీ చూశాక అందరూ అనుకుంటున్నట్టుగా భారత్‌లో పేదరికం ఇప్పటికీ ఉందనే ఓ నమ్మకం వీగిపోయింది. తీవ్రమైన పేదరికాన్ని దాదాపుగా తుడిచిపెట్టడం ద్వారా అభివృద్ధి చెందుతున్న అతి కొద్ది దేశాలు మాత్రమే సాధించగలిగే ఘనతను భారత్ ఇట్టే సాధించేసింది.

ప్రస్తుతం భారత్‌లో పేదరికాన్ని అంచనా వేయడంలో పాత లెక్కలు ప్రాతిపదికగా టెండూల్కర్ దారిద్ర్య రేఖ (వ్యక్తి నెలసరి ఆదాయం రూ.870), రంగరాజన్ దారిద్ర్య రేఖ(వ్యక్తి నెలసరి ఆదాయం రూ.1,098)ను వినియోగిస్తున్నారు. అయితే అధ్యయనం చేపట్టినవారు ఐరోపాలో మధ్యస్థ ఆదాయంలో 60 శాతంగా పేదరికాన్ని నిర్వచించిన తరహాలో భారత్‌లో దారిద్ర్య రేఖను సవరించాలని ప్రతిపాదించారు. దీన్నే కనుక భారత్‌లో వినియోగించిన పక్షంలో దేశ జనాభాలో 16.5 శాతం పేదల కిందకు వస్తారు. మరో పద్ధతిలో సగటు ఆదాయంలో 50 శాతాన్ని పరిగణనలోకి తీసుకున్న పక్షంలో దేశంలో 24.7 శాతం ప్రజలు దారిద్ర్య రేఖ దిగువకు వస్తారు. భారత్‌లో వృద్ధి చెందిన ఆర్థిక స్థితిని ప్రతిబింబించేలా దారిద్ర్య రేఖను సవరించాల్సిన అవసరం ఉందని అధ్యయనకారులు తెలిపారు. ★

కులవృత్తులను పరాయి మతస్తులకు అప్పగించొద్దు

భాగ్యనగర్ : కులవృత్తులకు కట్టుబడి ఉండేవారిని గౌరవించాలని సామాజిక సమరసతా వేదిక అఖిల భారత సంయోజకులు శ్యామప్రసాద్ అన్నారు. కులవృత్తులను చేసుకోవడంలో సిగ్గుపడాల్సిన పని లేదని తెలిపారు. అలా కాని పక్షంలో పరాయి మతస్తులు మన కుల వృత్తులను చేపడతారని, వారు కులవృత్తుల వెనుక దాగి ఉన్న సంస్కృతీ సంప్రదాయాలను ఏ మాత్రం గౌరవించరని హెచ్చరించారు.

శ్రీ సోమేపల్లి సోమయ్య స్మారక అధ్యయన సంస్థ ఆధ్వర్యంలో చేతివృత్తులు-చిరు వ్యాపారుల సమావేశం హైదరాబాద్, కమలానగర్‌లోని కాపుభవనంలో మార్చి 9న జరిగింది. సమావేశంలో ముఖ్య వక్తగా శ్యామప్రసాద్ ప్రసంగిస్తూ, గత్యంతరం లేని పరిస్థితుల్లో పనుల కోసమని పరాయి మతస్తులను మన ఇళ్లలోకి పిలిపించుకోవాల్సిన దుర్భర పరిస్థితులు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

తరతరాలుగా కులవృత్తులకు అంకితమైన కుటుంబాలకు చెందిన పిల్లలు చదువుతో పాటుగా కులవృత్తిని నేర్చుకోవాలని సూచించారు. కులవృత్తి పట్ల గౌరవాన్ని కలిగి ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కులవృత్తులను పరాయి మతస్తులకు అప్పగించడానికి బదులుగా ఆసక్తి ఉన్న ఇతర కులస్తులు ఆ వృత్తిని చేపడితే హిందూ సంస్కృతీ సంప్రదాయాలు చిరస్థాయిగా నిలిచిపోతాయని తెలిపారు. నాదస్వరం, గంగిరెద్దులాట, తదితర కులవృత్తులను చేపట్టిన వారిని ఇళ్లలో జరిగే వేడుకలకు ఆహ్వానించి తగు రీతిన సత్కరించాలని అన్నారు. వారితో సహపంక్తి భోజనం చేయడం ద్వారా ఒకరినొకరు గౌరవించుకోవాలని ఆయన కోరారు. చివరకు అంత్యక్రియల సమయంలో సైతం అందరూ ఏ రకమైన భేషజాలకు పోకుండా పరస్పరం సహకరించుకోవాలని ఆయన అన్నారు. కలసికట్టుగా జీవిస్తూ కులవృత్తులను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరాయి మతస్తులను ఇళ్లకు పిలిపించుకొని ఆడవారికి ముప్పు వాటిల్లే పరిస్థితి తెచ్చుకోవద్దని శ్యామప్రసాద్ అన్నారు.

సమితి సంయోజకుడు బుద్ధవరపు ప్రభాకర్, అధ్యక్షుడు రేమెళ్ల వేంకటేశ్వర్లు, మల్కాజగిరి భాగ్ సంఘచాలక్, సభ్యుడు డా.నాగమోహన్, క్షేత్ర ప్రచార ప్రముఖ్ గొట్టెముక్కల భాస్కర్, బిఎమ్ఎస్ రవిశంకర్, విశ్వకర్మ, నాయిబ్రాహ్మణ, పద్మశాలి, మేస్త్రీ, గంగిరెద్దులవారు, మాలదాసరి, రజక, మేదరి, తదితర కులవృత్తులవారు సమావేశంలో పాల్గొన్నారు. ★

మత మార్పిడులు

బలవంతపు మతమార్పిడులను నిరోధించే ఒక చట్టాన్ని అమలు చేయడం కూడా ఈ దేశంలో కష్టమే. కోర్టు ఆదేశాల మేరకు ఆ పని ఆరంభించినా వెంటనే బెదిరింపులు, వీధి పోరాటాలు మొదలయిపోతాయి. ఇప్పుడు అరుణాచల్‌ప్రదేశ్ హఠాత్తుగా వార్తలలోకి రావడానికి కారణం ఇదే. 42 సంవత్సరాల నాటి అరుణాచల్‌ప్రదేశ్ మతస్వేచ్ఛ చట్టం, 1978ను రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయాలని తాజాగా ప్రయత్నాలు ప్రారంభించింది. వెంటనే కొన్ని క్రైస్తవ సంఘాలు బెదిరింపులకు దిగిపోయాయి. వీధికెక్కాయి. అరుణాచల్‌ప్రదేశ్‌లోని స్థానికుల ఆచార సంప్రదాయాలను, ఉనికిని కాపాడాలన్న సదుద్దేశంతో రూపొందించిన ఈ చట్టం అమలు మీద సహజంగానే క్రైస్తవ సంస్థలు కత్తులు నూరుతున్నాయి. రాష్ట్రంలోనే అతిపెద్ద క్రైస్తవ వేదిక అరుణాచల్ క్రిస్టియన్ ఫోరమ్ మార్చి 6న వ్యతిరేక కార్యక్రమం నిర్వహించింది. 1978 మతమార్పిడి చట్టాన్ని ఒక్క నెలలోనే వెనక్కి తీసుకోకుంటే తాము ప్రజాభిప్రాయ సేకరణ ప్రదర్శన నిర్వహిస్తామని బెదిరించింది.

స్థానీయతతో కూడిన మత విశ్వాసాలను, నమ్మకాలను, ఆచారాలను పరిరక్షించే ఉద్దేశంతో ఈ చట్టాన్ని తెచ్చారు. అక్కడ ఉన్న స్థానిక విశ్వాసాలు ఏమిటి? బౌద్ధం, ప్రకృతి ఆరాధన, డోన్యీ పోలో, వైష్ణవం. అరుణాచల్ స్థానికులలో మొన్పాస్, మెంబాస్, షెర్డుక్‌పెన్స్, ఖంబాస్, ఖంప్టిస్, సింగ్‌ఫోస్ అనే స్థానిక తెగలు బౌద్ధాన్ని ఆచరిస్తాయి. డోన్యీ-పోలో ఆరాధకులు కూడా ఉన్నారు. డోన్యీ అంటే సూర్యుడు, పోలో అంటే చంద్రుడు. దీనినే ప్రకృతి ఆరాధనగా పేర్కొంటున్నారు. నాక్టెస్, అకస్ అనే తెగల వారు వైష్ణవాన్ని ఆచరిస్తారు. మొత్తంగా

బాంగ్లా రొహింగ్యాలకు కష్టకాలం

అంతర్జాతీయంగా వస్తున్న మార్పులు ఐక్యరాజ్య సమితిలో కూడా ప్రతిబింబిస్తున్నాయి. ఇప్పుడు చాలా దేశాలు శరణార్థులను, ప్రధానంగా ముస్లిం శరణార్థులను వెనక్కి పంపాలన్న విధానాన్ని అనుసరిస్తున్నాయి. నిధుల కొరత కారణంగా వచ్చే నెల నుంచి బాంగ్లాదేశ్‌లో ఉన్న దాదాపు పది లక్షల మంది మయన్మార్ రొహింగ్యాలకు సగం మాత్రమే రేషన్ అందించక తప్పడం లేదని ఐక్యరాజ్య సమితి ఆహార సరఫరా విభాగం తెలియచేసింది. ఇంతమంది రొహింగ్యాలు 2017లో మయన్మార్‌లో సైనిక పాలన కారణంగా బాంగ్లాదేశ్‌కు వచ్చారు. నిజానికి రొహింగ్యాలకు ఇచ్చే సాయంలో కోత విధించడం ఇదివరకే ప్రారంభమైంది.

దానితో ఇప్పటికే కిక్కిరిసి ఉండే రొహింగ్యా శరణార్థి శిబిరాలు బాంగ్లాలో అతలాకుతలమవుతున్నాయి. ఇప్పుడు రేషన్‌లో సగం కోత విధించింది ఐక్యరాజ్య సమితి. మార్చి 5న రాసిన ఒక లేఖలో ఆహార విభాగం ఈ విషయం వెల్లడించింది. అంటే ఆహార ఓచర్ ఇకపై 12.50 డాలర్లనుంచి 6 డాలర్లకు తగ్గుతుంది. ఆహార విభాగానికి దురదృష్టవశాత్తు చాలినన్ని నిధులు అందడం లేదని ఆ లేఖలో తెలియచేశారు. బాంగ్లాదేశ్‌లో శరణార్థి రొహింగ్యాలను స్వయంగా కలుసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలియచేయడానికి ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి అంటోనియో గుటెరస్ బాంగ్లాకు రావడానికి ఒక రోజు ముందే ఈ లేఖ అందడం విశేషం.

2017లో మయన్మార్‌లో సైనిక పాలకులు రొహింగ్యాల మీద కన్నెర్ర చేశారు. దీనితో దాదాపు 7,50,000 మంది బాంగ్లాదేశ్‌కు పారి పోయారు. అయితే వీరికి పునరావాసం కల్పించడంలో బాంగ్లాదేశ్ నిస్సహాయత వ్యక్తం చేసింది. నిజానికి కాక్స్‌బజార్ అనే చోట శరణార్థి శిబిరంలో ఉంటున్న రొహింగ్యాలకు పని కల్పించడానికి కూడా బాంగ్లా నిరాకరించింది. వీళ్లంతా మయన్మార్‌కు తిరిగి పోవాలని, లేదా వేరే చోటకు వెళ్లాలని ఆ దేశం చెబుతోంది. ఇంతకీ సాటి ముస్లింలే అయినా రొహింగ్యాల భారం ఏమాత్రం బాంగ్లా భరించడం లేదు. అందుకే ఐక్యరాజ్యసమితి సాయం వీరికి అనివార్యం. ★

నిరోధిస్తే ఉద్యమమే

చూస్తే స్థానిక ఆచార సంప్రదాయాలు ఆచరించే వర్గం, బౌద్ధులు, క్రైస్తవులు అక్కడ ప్రధానంగా ఉన్నారు.

ఈ చట్టం ఒక మత విశ్వాసం నుంచి మరొక విశ్వానంలోకి బలవంతంగా మార్చడాన్ని నిషేధించింది. లేదా వ్యక్తి పరిస్థితులను ఆసరాగా చేసుకుని మతం మార్చడాన్ని కూడా అంగీకరించదు. అలా బలవంతపు మత మార్పిడులకు పాల్పడితే రెండేళ్లు జైలు, రూ.10,000 వరకు జరిమానా విధించే అవకాశం ఉంది. ఇంతే కాకుండా, ఒకవేళ ఎవరైనా మతం మారాలని అనుకున్న సందర్భంలో ఆ విషయం జిల్లా డిప్యూటీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లాలి.

1978లో ఈ చట్టం వచ్చినప్పటికీ 2022లో మాత్రమే దీనికి ఊపు వచ్చింది. ఆ సంవత్సరమే గౌహతి హైకోర్టులో ఈ చట్టం అమలును కోరుతూ ఒక ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలైంది. దీనితో కోర్టు ఆ చట్టం అమలుకు అవసరమైన విధివిధానాలను రూపొందించాలని ఆదేశించింది. ఈ చట్టం అమలును అరుణాచల్‌ప్రదేశ్ స్థానిక విశ్వాసాల, సాంస్కృతిక సంఘం స్వాగతించింది. ఇది రాష్ట్రంలోని 90 శాతం ప్రజల విశ్వాసాలను కాపాడే ప్రయత్నమని వ్యాఖ్యానించింది. కానీ అరుణాచల్ క్రిస్టియన్ ఫోరమ్ అప్పుడే వీధులకు ఎక్కింది. మార్చి ఆరున నహర్‌లాగూన్ (రాష్ట్ర రాజధాని ఇటానగర్ సమీపంలో ఉంది)లో 'లక్షమంది'తో కూడిన సమావేశం ఇందుకు సంబంధించినదే. ఇక్కడే ఒక విషయం గమనించాలి. అరుణాచల్‌ప్రదేశ్‌లో 1971లో 0.79 శాతం ఉన్న క్రైస్తవ జనాభా 2011 నాటికి 30.26 శాతానికి పెరిగింది.

అయినా తమ మత మార్పిడి కార్యక్రమం ఆగకుండా జరిగిపోవాలని ఈ ఫోరమ్ ఆశ. మత మార్పిడి నిరోధక చట్టాన్ని మళ్లీ అటకెక్కించాలని క్రిస్టియన్ ఫోరమ్ అధ్యక్షుడు తర్త్ మిరి హెచ్చరించాడు. తమకు నచ్చిన మత విశ్వాసాన్ని అనుసరించడానికి ఈ చట్టం అడ్డంకిగా ఉంటుందని తర్త్ ఆరోపణ. ఎవరి ఇష్టం మేరకు వారు మత విశ్వాసాన్ని ఎంచుకునే హక్కును లాక్కుంటే అది ప్రజల మధ్య విద్వేషాలకు దారి తీస్తుందని ఫోరమ్ ప్రధాన కార్యదర్శి జేమ్స్ తెచి తర వాదిస్తున్నాడు. ప్రస్తుత పరిస్థితిని బట్టి అక్కడ క్రైస్తవ సంఘాలు అంటే మత మార్పిడిని ప్రోత్సహించే క్రైస్తవులు, తమ తమ దేశీయ ఆచార వ్యవహారాలను రక్షించుకోవాలనుకుంటున్న స్థానికులకు మధ్య ఇప్పుడు అక్కడ సంఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఈ చట్టాన్ని ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా అమలులోకి తేవాలని స్థానిక మత విశ్వాసాల వారు కోరుతున్నారు. ఈ చట్టాన్ని అమలులోకి తేవాలని ప్రభుత్వం ఆరంభించిన ప్రయత్నానికి మద్దతుగా వీరు ఇటీవల సద్భావన యాత్రను కూడా నిర్వహించారు. ఎన్నో విన్నపాలు, ఉద్యమాల తరువాత మత మార్పిడి నిరోధక చట్టం వచ్చిందని, అయినా అమలులోకి రాకపోవడం శోచనీయమని వీరి ప్రతినిధి పాయ్ దావే వ్యాఖ్యానించారు. స్థానికుల ఆకాంక్షను క్రైస్తవులు వ్యతిరేకిస్తున్నారు. అయితే బీజేపీ అనే పార్టీ ఉనికిలోనికి రాకముందే 1978లో తీసుకువచ్చిన చట్టం. దానిని అంతా గమనించాలి. సెప్టెంబర్ 2024లో గౌహతి హైకోర్టు ఈ చట్టం అమలుకు విధివిధానాలు ఆరు మాసాలలో రూపొందించమని శాసించింది. ప్రభుత్వం ఈ చట్టం అమలు చేయడానికి తెచ్చే నిబంధనలు ఏ మతానికి వ్యతిరేకం కాదని ముఖ్యమంత్రి పెమా కండు వెల్లడించారు.

శుక్రవారం ప్రార్థనలు.. నిర్బంధాలు

పాకిస్తాన్‌లో అహమ్మదీయాలు అనే ఒక మైనారిటీ వర్గం ఉంది. అక్కడి పంజాబ్ ప్రావిన్స్‌లో ఈ వర్గం వారినే 23 మందిని మార్చి మొదటివారంలో అరెస్టు చేశారు. ఆ వర్గం వారు అయినందుకు వారు అరెస్టు కాలేదు కానీ, మహమ్మదీయులమని చెప్పుకుంటూ శుక్రవారం ప్రార్థనలు చేసినందుకు ఆ అరెస్టులు జరిగాయి. ఇంతకీ ఈ వర్గానికి శుక్రవారం ప్రార్థనలు చేసుకునే హక్కును పాకిస్తాన్ నిరాకరిస్తున్నది. తాము ముస్లింలం కాబట్టి అల్లాను ప్రార్థిస్తామని వారు అంటారు. మీరు ముస్లింలేకాదు, శుక్రవారం ప్రార్థనలు ఎలా చేస్తారన్నది పాకిస్తాన్ వాదన. లాహోర్‌కు వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న దస్కా అనే చోట అహమ్మదీయుల ప్రార్థనామందిరంలో శుక్రవారం ప్రార్థనలు జరుగుతున్నాయనీ, 27 మంది అందులో పాల్గొన్నారని పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు హుటాహుటిన వెళ్లి చూస్తే అహమ్మదీయ నాయకుడు అర్షద్ సాహి శుక్రవారం ప్రార్థనలలో చెప్పే సూక్తులు చెబుతున్న సంగతి వెల్లడైంది. ఇస్లామిక్ ప్రార్థనలు కూడా చేస్తున్నాడని మార్చి 1వ తేదీన పోలీసులు చెప్పారు. వెంటనే పాకిస్తాన్ పీనల్ కోడ్ 298 సి కింద వారందరి మీద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అందులో 23 మందిని అక్కడికక్కడే అరెస్టు చేశారు. ఇంతకీ అహమ్మదీయాలు ముస్లింలు కాదు అని, వారు శుక్రవారం ప్రార్థనలకు అనర్హులు అని నిర్ధారించినవారు మత పెద్ద ఎవరో కాదు. 1974లో ఆ దేశ పార్లమెంట్ ఆ మేరకు చట్టం చేసింది. ఎందుకంటే అహమ్మదీయాలు ముస్లిమేతరులని పాకిస్తాన్ చెబుతోంది. ★

ఔరంగజేబును పొగిడినందుకు...

సమాజ్‌వాదీ పార్టీ భారతదేశాన్ని గౌరవిస్తుందా? పాకిస్తాన్, ముస్లింల కోసం మాత్రమే పనిచేస్తుందా? మన చరిత్రను, పురాణాలను అవమానిస్తూ, పాకిస్తాన్ అభిమానించే, ముస్లిం మతోన్మాదులు పూజించే దురాక్రమణదారులను కొలుస్తుందా? అది భారత చరిత్రపురుషులను, పురాణాలను గౌరవించదు. ముస్లిం ఓట్ల కోసం ఏమైనా చేస్తుంది. మహారాష్ట్ర ఎమ్మెల్యే అబు అసీమ్ ఆజామ్‌ను ఈ బడ్జెట్ సమావేశాల వరకు బహిష్కరించారు. మార్చి 5వ తేదీన జరిగిన ఈ పరిణామానికి కారణం, అతడు భారతదేశ చరిత్రలో అత్యంత వివాదాస్పదుడు, మతోన్మాదం తలకెక్కిన వాడిగా ప్రసిద్ధి చెందినవాడు ఔరంగజేబును నోరారా శ్లాఘించడమే. మార్చి 26న సమావేశాలు ముగుస్తాయి. మార్చి 5న మంత్రి చంద్రకాంత్ పాటిల్ ఆజామ్ సస్పెన్షన్‌కు సంబంధించి తీర్మానం ప్రవేశపెట్టారు.

ఔరంగజేబును శ్లాఘించడం అంటే ఛత్రపతి శివాజీని, ఆయన కుమారుడు శంభాజీని అవమానించడమేనని అధికార పక్ష సభ్యులు ఆరోపించారు. దీనితో సభ మూజువాణి ఓటుతో ఏకగ్రీవంగా ఆ తీర్మానాన్ని ఆమోదించింది. మన్‌ఖుర్ద్ శివాజీ నగర్ నియోజకవర్గం (ముంబై) నుంచి శాసనసభకు వచ్చిన ఆజామ్ సమాజ్‌వాదీ పార్టీ మహారాష్ట్ర శాఖ అధ్యక్షుడు. పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశంలో మాట్లాడుతూ ఆజామ్, 'ఔరంగజేబు పాలనాకాలంలో భారత సరిహద్దులు అఫ్ఘానిస్తాన్, బర్మా వరకు విస్తరించాయి. ప్రపంచ జీడీపీలో మన జీడీపీ వాటా 24 శాతానికి చేరుకున్నది కూడా అప్పుడే. భారత్‌ను బంగారు పిచ్చుక అని పిలిచిన కాలం కూడా అదే' అన్నాడు. ఔరంగజేబు, మరాఠాల వైరం గురించి ప్రశ్నిస్తే, అదంతా రాజకీయమేనని అన్నారు. దీనితో మహారాష్ట్ర శాసనసభ తీవ్ర ఆగ్రహం వెలుబుచ్చింది. ఇతడిని శాసనసభ నుంచి సస్పెండ్ చేయాలని, దేశద్రోహం కేసు పెట్టాలని అధికార పక్ష సభ్యులు కోరారు. తరువాత షరతులతో తన ప్రకటనను వెనక్కి తీసుకోవడానికి సిద్ధమని

బర్సానా చూసొద్దాం!

ఉత్తరప్రదేశ్‌లో ఒక పట్టణం బర్సానా. భారతదేశంలో చాలా పట్టణాలకి ఉన్నట్టే బర్సానాకీ ఒక ప్రత్యేకత ఉంది. పైగా ఆ ఖ్యాతి విశ్వవ్యాప్తం. ఎందుకంటే అక్కడ ప్రత్యేకంగా జరిగే హోలీ. హోలీ దేశమంతటా జరుపుకుంటారు. కానీ ఈ హోలీ ప్రత్యేకం. అందుకే ప్రత్యేకమైన పేరు కూడా ఉంది. లాఠ్‌మార్ హోలీ అంటారు. ఇక్కడ లాఠీ, బడిత పూజలో ఉపయోగించే లాఠీయే. అలాంటి లాఠీలతో కొడతారు– పురుషులని స్త్రీలు. అయితే సుతి మెత్తగానే సుమండి! ఇదే ప్రపంచాన్ని ఆకర్షిస్తున్నది. హిందూ పంచాంగం ప్రకారం ఫాల్గుణ మాసంలో పున్నమి రోజున హోలీ జరుపుకుంటారు. ఎన్ని రంగులు ఆ పండుగను అలంకరిస్తాయో, అన్ని ఛాయలు కూడా దానికి ఉన్నాయి. ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రీతిన జరుపుతారు. వీటన్నిటినీ కలిపి ఇక్కడ బ్రజ్ మండల్ హోలీ ఉత్సవాలని పిలుచుకుంటారు. మధుర, బృందావనం, బర్సానా, నందగావ్‌లో ఇంకాస్త జోరుగా సాగుతుంది. బర్సానాలో ఈ పండుగ ఇంకాస్త వైవిధ్యంగా జరుపుతారు. రాసియా పేరుతో కొన్ని జానపద గీతాలు కూడా ఆలపిస్తారు. ఈ పాటలలో రాధాకృష్ణుల సంవాదం ఉంటుంది. ఇక్కడ మహిళల చేత బడిత పూజ చేయించుకునే పురుష పుంగవులంతా నందగావ్‌కు చెందినవారే. వీళ్లు బర్సానా వచ్చి అక్కడి రాధారాణి ఆలయం దగ్గర జెండా ఎగరేసే ప్రయత్నం చేస్తారు. ఆ ప్రయత్నాన్ని ఆపడానికి అన్నట్టు బర్సానా మహిళలు కర్రలతో సుతారంగా వడ్డిస్తూ ఉంటారు. ఇంకొందరు రంగులతో వారిని ముంచెత్తుతూ ఉంటారు. అలాగే మగవాళ్లు స్త్రీవేషధారణలో నృత్యం చేసే దాకా కూడా బడిత పూజ కొనసాగుతుంది. అది కూడా ఇందులో భాగమే.

అయితే అప్పుడు పురుషులు కిక్కురుమనకుండా ఉండాల్సిందే. ఇక్కడ నందగావ్ ప్రత్యేకత ఏమిటీ అంటే, దానిని కృష్ణుడి గ్రామంగా విశ్వసిస్తారు. అంటే నందగావ్ నుంచి బడిత పూజ చేయడానికి బర్సానాకు ఆహ్వానిస్తారన్నమాట. బర్సానాలోనే లాడ్లీజీ మహారాజ్ ఆలయం ఉంది. ఇక్కడ హోలీలో మరొక ముచ్చట కనిపిస్తుంది. దాని పేరు లడ్డు మార్. అంటే లడ్డులతో కొట్టుకోవడం. రంగులు, లడ్డుల యుద్ధంతో పసందుగా ఉంటుందన్న మాట. ఇంతకీ బ్రజ్, బర్సానాలలో వసంత పంచమికే హోలీ సంబరాలు మొదలైపోతాయి. నలభయ్ రోజుల పాటు జరుగుతాయి. ఆఖరిగా లాఠ్‌మార్, లడ్డూమార్ ఉత్సవాలు నిర్వహిస్తారు. ఏమైనా ఒక్కసారైనా బర్సానా వెళ్లిరావాల్సిందే. ★

ఆజామ్ ప్రకటించాడు. తన ప్రకటనను వక్రీకరించారని, చరిత్రకారులు ఏం చెప్పారో అదే తాను చెప్పానని, శివాజీ, శంభాజీలను తాను ఏమీ అనలేదని, ఒకవేళ తన మాటలు ఎవరినైనా నొప్పిస్తే వెనక్కి తీసుకుంటానని అన్నాడు ఆజామ్.

అబూ ఆజామ్ వ్యవహారం ఉత్తరప్రదేశ్ శాసనసభకు కూడా పాకింది. ఆజామ్‌ను మా రాష్ట్రానికి పంపిస్తే సరైన చర్యలు తీసుకుని పంపిస్తామని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సూచించారు. నిజానికి ఆజామ్ ఉత్తరప్రదేశ్ కేంద్రంగా పనిచేసే సమాజ్‌వాదీ పార్టీకి చెందినవారు. బడ్జెట్ సమావేశాల చివరి రోజు మార్చి 6న ముఖ్యమంత్రి యోగి ఈ విషయం లేవనెత్తారు. మహారాష్ట్ర అసెంబ్లీ నుంచి ఆజామ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. అదే సమయంలో అతడిని ఉత్తరప్రదేశ్ పంపించండి, ఎలా చూసుకో వాలో మాకు తెలుసు అన్నారాయన. డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా సిద్ధాంతాలతో పనిచేసే రాజకీయ పక్షంగా చెప్పుకునే సమాజ్‌వాదీ భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించడం లేదని ఆరోపించారు. లోహియా త్రిమూర్తులను భారతీయ ఐక్యతకు మూల స్తంభాలుగా భావిస్తే సమాజ్‌వాదీ ఔరంగజేబును కొలుస్తున్నదని యోగి విమర్శించారు. ★

ముంబై కాంగ్రెస్ కార్యాలయానికి తాళాలు?

ముంబై కాంగ్రెస్ కార్యాలయానికి ఏ క్షణంలో అయినా తాళాలు పడవచ్చు అంటున్నారు సంజయ్ నిరుపమ్. కొన్ని నెలలుగా కార్యాలయ భవనానికి అద్దె చెల్లించడం లేదని, ఆ బకాయి రూ 18 లక్షలకు చేరుకుందని, కరెంట్ బిల్లు బకాయిలు కూడా దాదాపు రూ. 5 లక్షలకు చేరుకున్నాయని శివసేన ఏక్‌నాథ్ షిండే వర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు నిరుపమ్ తన ఎక్స్ ఖాతాలో తెలియచేశారు. కాబట్టి ఆ కార్యాలయానికి ఏ క్షణం అయినా తాళాలు పడవచ్చునని కూడా అనుమానం వ్యక్తం చేశారు. అసలు ఈ మధ్యనే కరెంట్ కోత వచ్చినప్పుడు ఆ శాఖ వారు కార్యాలయంలో ఉన్న మీటర్‌ను కాస్తా విప్పుకు పోయారని కూడా అయన చెప్పారు. నిరుపమ్ గతంలో ముంబై కాంగ్రెస్ అధ్యక్షునిగా పని చేశారు. ఆ రోజులలోను కార్యాలయ నెలవారీ ఖర్చు రూ. 14 లక్షలు ఉండేదని, అన్నీ సక్రమంగా నడిపించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు కూడా పది నెలలుగా జీతాలు లేవని తెలియచేశారు. గతంలో ఏనాడు ఇలాంటి దుస్థితి పట్టలేదని, ఇప్పుడు ఆ పార్టీ నాయకులంతా యూట్యూబ్ పరిమితం కావడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారాయన. అసలు భారతదేశంలోనే కాంగ్రెస్ కార్యాలయానికీ, ఆ పార్టీ నేతల నోళ్లకీ శాశ్వతంగా తాళం పడే రోజు దగ్గరే ఉంటే, నిరుపమ్‌గారికి ముంబై కార్యాలయం గురించి ఇంత బాధ ఎందుకు?

తలాక్ చట్టం తరువాత మహిళ గొంతు పెగిలింది

రెండు దశాబ్దాలుగా భారతదేశంలో మహిళల మాటకు విలువ కనిపిస్తున్నదని బీజేపీ నాయకురాలు, సామాజిక కార్యకర్త నిదా ఖాన్ అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, ఈ ఇరవై ఏళ్లలో దేశంలో మహిళల పరిస్థితి కొంతవరకు మెరుగు పడిందని అన్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన నిదా ఖాన్ తలాక్ వ్యతిరేకోద్యమంలో కీలకంగా వ్యవహరించారు. ఇవాళ దేశంలో మహిళా శక్తి ఎంతో బలోపేతమైందని, వారు తమ గురించి తాము చెప్పుకోగలుగుతున్నారని, ఇలా చెప్పుకోవడం గతంలో సాధ్యమయ్యేది కాదని అన్నారు. ముస్లిం సమాజంలో ఉన్న తలాక్ ఆచారాన్ని నివారించడానికి చట్టం తేవడం మహిళా సాధికారత దిశగా పడిన అడుగు అని కూడా ఆమె వ్యాఖ్యానించారు. ఆ పరిణామమే మహిళలు తమ హక్కులగురించి తామే మాట్లాడుకునే వాతావరణం కల్పించిందని అన్నారు.

నిదా ఖాన్ — ముర్ము

అధికార యంత్రాంగం కూడా వీరి గురించి నివేదికలు ఇచ్చేది కాదని, ఇప్పుడు వాతావరణం మొత్తం మారిందని మహిళల మాట వినపడుతున్నదని నిదా చెప్పారు. మహిళల కోసం చాలా చేస్తున్నారని కూడా తెలియచేశారు. ప్రభుత్వం మారిన తరువాతే ఇది సాధ్యమైందని, గతంలో చాలామంది మహిళలు పెదవి విప్పలేదంటే అందుకు కారణం, అధికార యంత్రాంగం, పోలీసు శాఖ నుంచి వారికి ఎలాంటి మద్దతు లభించేది కాదని అన్నారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన సందేశం స్ఫూర్తిదాయకంగా ఉంది. 'నా కూతుళ్లకు, నా సోదరీమణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నా శుభాకాంక్షలు. దేశానికీ, సమాజానికీ మహిళలు చేసిన సేవను గుర్తించి సత్కరించడానికి, మహిళా శక్తి గొప్పతనాన్ని మన్నించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మంచి సందర్భమని ముర్ము అన్నారు.

దేశానికీ, కుటుంబానికీ, సమాజానికి పునాది వంటివారు మహిళలేనని ద్రౌపది ముర్ము చెప్పారు. ఎన్ని సవాళ్లు ఎదురవుతున్నా మహిళలూ ఆయా రంగాలలో తమ ఉనికిని చాటుకుంటున్నారని శ్లాఘించారు. అలాగే, అన్ని అవకాశాలు సమానంగా అందిపుచ్చుకుంటూ, భయం లేకుండా మహిళ జీవించే ఒక సమాజాన్ని నిర్మించాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. ★

కథ

క్రీచురాళ్ల అరుపులు తప్ప మరే సవ్వడి లేదక్కడ. నల్లని ఆకాశం కింద అంతా సమంగా పరుచుకున్న కటిక చీకటి. దడదడ కొట్టుకుంటున్న గుండె సవ్వడి ఒక్కటే ఆ భయంకర నిశ్శబ్దంలో పెద్దగా వినిపిస్తోంది.

పిల్లిలా తలుపు వెనుక నుంచి మెల్లగా తల కాస్త బయట పెట్టి, కళ్లు చిట్లించి చూశాడతను. ఊపిరి తీస్తున్న శబ్దం కూడా బయటకు రాకూడదు అని ప్రయత్నం చేస్తూ, కళ్లు చీకటికి అలవాటు పడేవరకు అలాగే చాలా సమయం నిలబడిపోయాడు.

ఒక్కొక్కటి గా బయట ఉన్నవి కళ్లకు ఆనవాలు తెలుస్తున్నాయి. వాడిమొనలు గల చిన్నచిన్న కర్రలు భూమిలో అడుగు పెట్టే ఖాళీ లేకుండా గట్టిగా పాతి ఉన్నాయి. ధైర్యం చిక్కపట్టి కాస్తా బయటకు వచ్చి చూశాడు. ఊహించినట్లే తాను దాక్కున్న ఆలయం చుట్టూ జానెడు కూడా ఖాళీ లేకుండా వాడిమొన కర్రలు ఉన్నాయి. అడుగువేస్తే పాదాలు తెగి, పడిపోవడం ఖాయం. పడిపోయిన శరీరాన్ని కసిగా రంధ్రాలు చేయడానికి, ప్రాణాలు తియ్యడానికి ఆ కర్రలు వేచి ఉన్నాయి అనిపించింది అతనికి.

నుదుటిన చెమట ధారలు కట్టసాగాయి. జరిగిన పరిణామాలు తలచుకుంటే వెన్నులో వణుకు పుట్టింది. భారతదేశాన్ని గడగడలాడించిన తనకే ప్రాణభయం కల్పించిన అతనిని తలచుకోగానే గుండె చప్పుడు ఎక్కువయ్యింది .

'హే! భక్తియార్ ఖిల్జీ! నీకు ఎలాంటి దుస్థితి దాపురించింది?' తనను తానే తిట్టుకున్నాడు. తలపట్టుకొని కూర్చున్నాడు చీకటిని చూస్తూ.

క్రీ.శ. 1206 కామరూప రాజ్యం.

"ఆ నీచుడు అటు తిరిగి, ఇటు తిరిగి ఇప్పుడు మన రాజ్యం వైపు సుశిక్షితులైన పదివేల సైన్యంతో రాబోతున్నాడు" అని వేగుల సమాచారం.

ఆ మాట వినగానే భయం, ఆశ్చర్యాలతో మునిగిపోయిన తమ పరివారాన్ని చూస్తూ పెద్దగా నవ్వారు అందరూ ప్రేమగా 'పృథు' మహారాజ్ అని పిలుచుకొనే కామరూప ప్రభువు విశ్వ సుందర దేవ్.

తన తండ్రి వల్లభదేవ్ మరణానంతరం క్రీ.శ.1185లో సింహాసనం అధిరోహించారు పృథు మహారాజ్. సకల యుద్ధవిద్యలలో ఆరితేరినవారు, సమర వ్యూహారచనలో తనకు తానే సాటి. బుద్ధిబలం, కండబలం, సాహసం, పౌరుషం కలిసి ఒకే రూపు దాలిస్తే ఆ రూపం పేరే పృథు మహారాజ్. ప్రజలంటే పంచ ప్రాణాలు. హిందూ ధర్మం తన శ్వాస.

మహారాజు నవ్వును అందరూ ఆసక్తిగా చూశారు.

"ఆ పరమ దుర్మార్గుడు మన రాజ్యం వైపు వస్తున్నాడు అంటే నాకు చాలా ఆనందంగా ఉంది. ఎదురువెళ్లి స్వాగతం పలకాలని. రానివ్వండి. ధర్మ యుద్ధం చేస్తే ఎలా ఉంటుందో...రుచి చూపిద్దాము"

"ప్రభూ! తమరు మాట్లాడుతున్నది నరరూప రాక్షసుడు, మతోన్మాది భక్తియార్ ఖిల్జీ గురించే కదా" ఎంత దాచుకున్నా స్వరంలో వణుకు దాగలేక పోయిందా పుర ప్రముఖునికి.

"సరిగ్గా చెప్పారు. మతోన్మాది సరైన పదం ఆ నీచుడికి. విద్యాదానం చేస్తూ, జ్ఞానదీపాలను ప్రపంచమంతా వెలిగిస్తూ, మనదేశ ఖ్యాతి అయిన నలందా విశ్వవిద్యాలయాన్ని నేలమట్టం చేశాడా పాపి. నిరంతరం శాంతి మంత్రం జపిస్తూ, సమాజహితం కోరే బౌద్ధ సన్యాసుల తలలను మత దురాభిమానంతో ముక్కలు ముక్కలుగా తెగనరికి పచ్చి నెత్తురు తాగిన నికృష్టుడు వాడు"

అసంకల్పితంగా జారుతున్న కన్నీళ్లను తుడుచు కున్నారు పృథు మహారాజ్.

"నలందాను నాశనం చేసింది దుందుడుకు చర్య కాదు. దాని వెనుక పెద్ద పన్నాగమే ఉంది. అది విశ్వవిద్యాలయాన్ని నేలమట్టం చెయ్యడం మాత్రమే కాదు"

సభలో అందరూ ఆ దుర్ఘటనను తలచుకుంటూ మౌనంగా రోదించసాగారు.

"విద్య లేకపోతే వృద్ధి, నాగరికత, క్రమశిక్షణా యుత సమాజమే లేదు. అందుకే ఆ అహంకారి సర్వ సైన్యంతో వెళ్లి నలందాను కనుమరుగు చేసి, రక్తపు ఏరులు పారించింది...భవిష్యత్తులో మరలా ఎవ్వరూ విద్యాలయాల స్థాపన కలలో కూడా తలవకూడదు అని"

నలందా నాశనం వెనుక ఒక వినాశకర ఆలోచన తలచుకోగానే అందరికీ రక్తం ఉడికిపోయింది.

"రెండు వత్సరాల క్రితం బెంగాలు నవద్వీప్‌పై దండయాత్ర చేశాడు ఖిల్జీ. పన్నెండు వేల గుర్రాలతో ఖిల్జీ దండయాత్రకు వస్తున్నాడు అని వినగానే పిరికి రాజు లక్ష్మణ సేన్ పారిపోవడం నాకిప్పటికీ ఆశ్చర్యం కలిగిస్తోంది. తన రాజ్యాన్ని, తననే నమ్ముకున్న ప్రజలను, వారి ప్రాణమానాలను గాలికి వదిలేసి, కేవలం తనొక్కడి ప్రాణరక్షణ కోసం యుద్ధం చేయకుండా పారిపోవడం కన్నా, ప్రాణత్యాగం ఎంతో ఉన్నతమైనది"

గాఢమైన నిశ్శబ్దం సభలో. మహారాజులు బాధాతప్త హృదయ పలుకులు వింటూ శిలలయ్యారు.

అప్పుడు వినబడింది ఒక ప్రశ్న పుర వాణిజ్య ప్రముఖుడి నుంచి.

"ఆ భయంకర మృగం ఎటువైపు నుంచి మన రాజ్యం మీదకు వస్తోంది? మేము ఏఏ జాగ్రత్తలు తీసుకోవాలి మహారాజా?" గిడ్డంగుల్లో అధిక మొత్తాలలో నిల్వ ఉన్న తన సరుకులను తలచుకుంటూ అడిగాడు.

"ఆ వివరాలన్నీ మన మంత్రివర్యులు వివరిస్తారు" చిరునవ్వుతో మంత్రివర్యులవైపు చూసారు పృథు మహరాజ్.

ఆసనంలో నుంచి లేచి, నిలబడి ప్రభువులకు ప్రణామాలు తెలిపి " ఖిల్జీ టిబెట్ నుండి మన రాజ్యం వైపు వస్తున్నాడు."

ఆ మాటలు వినగానే సభలో కలకలం రేగింది. బిహారులో ఉన్న ఖిల్జీ టిబెట్ ఎప్పుడు వెళ్లాడు? మన రాజ్యం నుండే కదా టిబెట్‌కు దారి? ఇలా రాలేదు. మరి ఎలా వెళ్లి ఉంటాడు? అక్కడేం నరమేధం చేసాడో ?

సభికుల గుసగుసలు వింటున్న మంత్రివర్యులు చిరునవ్వుతూ కుడిచేతిని పైకి లేపడం చూసి, అందరూ మౌనం వహించారు.

''అదే చెప్పబోతున్నా..'' చెప్పడం ప్రారంభించారు.

* * *

"యా అల్లా ! ఇటువైపు భారతదేశం మన గుప్పిట్లోనికి వచ్చింది. బెంగాల్, బీహార్‌లో మన పాలన కొనసాగుతుంది. ఇక నాకు మిగిలింది ఒకటే కోరిక."

కోరుకున్నదే తడవుగా సొంతం చేసుకొనే భక్తియార్ ఖిల్జీకి కూడా తీరని కోరికలు ఉంటాయా? చుట్టూ సేనానులు ఆశ్చర్యపడ్డారు.

వారి వదనాలను గమనిస్తూ "ప్రపంచానికి పైకప్పు అని చెప్పుకొనే ప్రదేశం ఒకటుంది. అక్కడ మనం కాలుపెడితే ప్రపంచం తలపై పాదం పెట్టి నిలబడినట్లే" అంటూ పెద్దగా నవ్వాడు.

"టి.. బె.. ట్" అస్పష్టంగా గొణికాడు ఒక సేనాని.

"అవును! అదే .. అదే.. టిబెట్ మన కాలికిందకి రావాలి. ఏర్పాట్లు గావించండి" హుకుం జారీ చేశాడు ఖిల్జీ.

మహావీరుడు

జి.వి. శ్రీనివాస్

కామరూప సరిహద్దులో మకాం వేశాడు ఖల్జీ. ఎటుచూసినా పరమత ధర్మం రాజ్యమేలుతోంది. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో తమకు దారి చూపాలి అంటే మనవాడై ఉండాలి. దూరాలోచన చేసిన ఖల్జీ ఆ పరిసరాల్లో ఉన్న స్థానిక గిరిజన తెగ నాయకుడిని మచ్చిక చేసుకొని, ఎన్నోరకాలుగా బోధనలు చేసి, అతను ఇస్లాం మతం స్వీకరించి "అలీమెచ్' గా రూపాంతరం చెందేలా చెయ్యడంలో సఫలం అయ్యాడు.

"మనకు టిబెట్ చేరడానికి సరైన మార్గదర్శి కావాలి. దారులు, కొండలు, అడవులు, నదులు అన్నింటి పూర్తి వివరాలు తెలిసిన వ్యక్తి కావాలి. మరి.." సందేహం రేకెత్తాడు ఒకడు.

ఆసనంపై నుంచి లేచి వికటాట్టహాసం చేసాడు ఖల్జీ.

"మనము టిబెట్ చేరుకోవడానికి సులభమైన మార్గం కామరూప రాజ్యం వెంబడి బ్రహ్మపుత్ర నదీ తీరం. రేపే మన ప్రయాణం.. ప్రపంచశిఖపై కాలు పెట్టడానికి" మరోసారి గట్టిగా నవ్వాడు ఖల్జీ.

పదివేలమంది సైనికులు, బలమైన అశ్వాలతో, మారణాయుధాలతో కామరూప రాజ్యం వైపు ప్రయాణం సాగించారు.

కామరూప సరిహద్దులో మకాం వేశాడు ఖల్జీ. ఎటుచూసినా పరమత ధర్మం రాజ్యమేలుతోంది. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో తమకు దారి చూపాలి అంటే మనవాడై ఉండాలి. దూరాలోచన చేసిన ఖల్జీ ఆ పరిసరాల్లో ఉన్న స్థానిక గిరిజన తెగ నాయకుడిని మచ్చిక చేసుకొని, ఎన్నో రకాలుగా బోధనలు చేసి, అతను ఇస్లాం మతం స్వీకరించి "అలీమెచ్' గా రూపాంతరం చెందేలా చెయ్యడంలో సఫలం అయ్యాడు.

అలీకి టిబెట్ వరకు ఉన్న మార్గాలన్నీ కొట్టిన పిండి.

''మా రాజ్యం వైపు నుండి వెళ్తే మనకు ఎదురుదాడి జరగవచ్చు, కాస్తా కష్టమైనా సిక్కిం కొండల గుండా ప్రయాణం చేస్తే ఎటువంటి నష్టం లేకుండా టిబెట్ చేరుకోవచ్చు."

అలీ సలహా అనుసరించి టిబెట్ చేరుకుంది బక్తియార్ ఖల్జీ సైన్యం.

వెళ్లడం వెళ్లడమే గ్రామాలపై పడి ఇళ్లను తగులు బెట్టడం, దొరికిన వారిని దొరికినట్లు నరకసాగింది. స్త్రీలను దోచుకోవడం మొదలుపెట్టింది.

అయితే కాసేపటికే తేరుకున్న టిబెట్ సేనలు, స్థానిక గిరిజనులు తమదైన శైలిలో పోరు ప్రారంభించారు. మైదాన ప్రాంత పోరాటాలు తప్ప కొండలలో యుద్ధ అనుభవం లేకపోవడం ఖల్జీసేనకు తీరని నష్టం కలిగించింది.

మంచుకొండల్లో అలవాటు లేని యుద్ధం, తెలియని వ్యూహాలు ఖల్జీసేనను తికమకపెట్టాయి. కలవరపాటుకు గురైన ఖల్జీకి అర్థమయ్యింది . కాలం గడిచేకొద్ది తమ సైన్యం ప్రాణాలు కోల్పోతుందని. ఇక్కడ గెలవడం అంత సులభం కాదని. మరోసారి చూసుకోవచ్చు అని వచ్చిన దారివైపు పారిపోసాగాడు సైన్యంతో సహా.

ఖల్జీ పలాయనాన్ని ముందుగానే పసిగట్టిన టిబెట్ సేనలు ఆ దారిని మూసివేశాయి.

గతిలేని పరిస్థితుల్లో అలీ సూచన అనుసరించి కామరూప రాజ్యం వైపు ప్రయాణం సాగించాడు.

* * *

''ఇదీ ఇప్పటివరకు జరిగినది. టిబెట్ పరాభవంతో కసిమీదున్న ఖల్జీ మన రాజ్యాన్ని జయించి, ఇస్లాం పతాకం ఎగురవేయాలని ఆశ పడుతున్నాడు. అతను ఇప్పటివరకు ఎన్నో రాజ్యాలు జయించి ఉండవచ్చు. కానీ ఈ పృథు మహారాజ్ వ్యూహాల ముందు కుదేలు కాక తప్పదు."

అంతవరకు కనీవినీ ఎరుగని వ్యూహాన్ని వివరించాడు పృథు మహారాజ్.

"మన రాజ్యం వైపు వస్తున్న ఖల్జీ సేనకు ఎక్కడా ఆటంకం కలిగించవద్దు" వింటూనే మతిపోయింది సభకు. శత్రువును రాజ్యంలోనికి స్వాగతం పలకమని చెప్తున్నారా ప్రభువులు ? ఏమీ??

"ఖల్జీసేనను బ్రహ్మపుత్ర నది తీరం వెంబడివరకు వచ్చే వరకు ఎదురు చూడండి"

...చెప్తూ అందరి వదనాలు చూసి చిరునవ్వుతూ "నాకు అర్థం అయ్యింది, ఆ దుష్టులు గ్రామాలను దోచుకుంటారు అనే కదా. ఖల్జీసేన వచ్చే మార్గం వెంబడి ఉన్న ప్రతీ గ్రామాన్ని ఖాళీ చేయించండి. ఆహార ధాన్యాలను అక్కడ నుంచి తరలించండి. పశువులు, కోడి, మేకలతో సహా ఏ ఒక్కటి ఉండకూడదు. అలాగే అక్కడ ఉన్న జలవనరులను పాడు పెట్టండి. తాగేందుకు వీలులేకుండా, కనీసం ముఖ ప్రక్షాళనకు సైతం పనికిరాకుండా చెయ్యండి. వారిని అలాగే మన నిర్దేశిత ప్రాంతం వరకు రానివ్వండి"

సభికులంతా ఊపిరి బిగబెట్టి విన్నారు పృథుమహారాజ్ అద్భుత వ్యూహాన్ని.

మరుక్షణం బృందాలుగా విడిపోయిన పృథు సైనికదళం ఆ గ్రామానికి ఖల్జీసేన చేరుకొనే లోపలనే పృథు మహారాజ్ వ్యూహాన్ని అమలుచేయసాగింది.

కొన్ని రోజుల అనంతరం కామరూప సరిహద్దుకు చేరుకోగానే

"వూ.. పదండి. టిబెట్‌లో మనకు జరిగిన దానికి ఇక్కడ ప్రతీకారం తీర్చుకోవాలి. కనబడినవాడినల్లా కత్తితోనే పలకరించండి. ముసలీముతక, ఆడమగ, పిల్లాపీచు ఎవరినీ వదలొద్దు. మనమంటే ఏమిటో మరోసారి ప్రపంచానికి తెలియాలి" ఆజ్ఞ జారీచేశాడు ఖల్జీ.

కత్తులు తిప్పుతూ గ్రామంలో అడుగుపెట్టిన సేన ఆశ్చర్యపోయింది. ఖాళీ అయిన గ్రామాన్ని చూసి. మంటలను గ్రామ ఇళ్లపై పరిచారు.

"చూశారా ! మన ప్రతాపం తెలిసే గ్రామం ఖాళీ చేసి పారిపోయారు. ఇక మనకు తిరుగులేదు, కామరూప రాజ్యం మనదే" గుర్రంపై కూర్చొని గెడ్డం సవరించుకుంటూ గర్వంగా పలికాడు ఖల్జీ.

కామరూప రాజ్యంలోనికి ప్రవేశిస్తున్న కొలది అర్థం అయ్యింది అతనికి అన్ని గ్రామాలు, ఆహార ధాన్యాలు ఖాళీ అని. తినడానికి తిండి లేక ఖల్జీ సేన విలవిలాడిపోయింది. తాగుదామంటే గుక్కెడు నీళ్లు కూడా లేవు. ఆకలికి ఆగలేని సేన తమ గుర్రాలను చంపి, పచ్చిమాంసం తిని కడుపునింపుకునే వాళ్లు.

పడుతూ లేస్తూ కామరూప రాజధాని హద్దులకు చేరుకున్నారు. గోము నదిపై ఉన్న అతి పురాతన రాతివంతెన దాటి లోయలోనికి అడుగుపెట్టారు.

పృథుమహారాజ్ అప్పటికే స్థానిక బోడో, కోచ్ రాజ్ బాంగజీ, కోయోట్ తెగలను కూటమి చేసి, తనసేనతో కలిపి పోరుకు సిద్ధంగా ఉంటాడు.

ఎత్తైన గుట్టలు, చెట్లపై వేచిఉన్న పృథుసేన వెదురుబాణాలను ఒక్కసారిగా ఆకాశం నుండి దూసుకొస్తున్న చినుకుల్లా కురిపించింది. పల్లపు ప్రాంతంలో నిలబడిన ఖల్జీసేనకు మతిపోయింది శత్రువు దాడి చూసి.

అప్పుడు అర్థం అయ్యింది ఖల్జీకి ఎందుకు గ్రామాలు ఖాళీగా ఉన్నాయో. చాలా దూరం ప్రయాణింపజేసి, ఆహారం అందుబాటులో లేకండా చేసి నిస్సత్తువ కలిగించడమే పృథు మహారాజ్ వ్యూహం అని గ్రహించి ఒక్కసారిగా భీతిల్లాడు.

ఒక్కసారిగా కడలి అలలా విరుచుకుపడి, అవతలవారిని అయోమయంలోనికి నెట్టడమే తెలిసిన తమకు అదే వ్యూహంతో హడలు పుట్టిస్తున్న పృథు మహారాజ్ పేరు తలచుకోవడానికే భయపడ్డాడు.

ఎటునుంచి రివ్వున బాణాలు దూసుకొని

వస్తున్నాయో తెలిసే లోపలే, ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.గాయాలైన గుర్రాలు చిందులు తొక్కుతూ తమ రౌతునే పడవేసి, కుమ్మేస్తున్నాయి. చూస్తూండగానే సగం సైన్యం హతమవడం చూసి, తన గుర్రాన్ని వేగంగా పురాతన వంతెన వైపు దౌడు తీయించాడు ప్రాణ భీతితో. అతని వెనుకనే ఖిల్జీ సేనకూడ.

పురాతన రాళ్ల వంతెన దాటి, కామరూప సరిహద్దులు దాటి ప్రాణాలను దక్కించుకోవాలి అనుకున్న ఖిల్జీ వంతెన దగ్గరకు చేరుకోగానే ఒక్కసారిగా తుళ్లిపడ్డాడు.

అంతకు ముందు ఉన్న వంతెన సమూలంగా పడగొట్టేసి ఉంది. తాము పారిపోయే వీలులేకుండా తన రాజ్య వంతెనను తానే నాశనం చేసిన పృథు మహరాజ్ ఆలోచనను తలచుకోగానే వెన్నులో వణుకుపుట్టింది ఖిల్జీకి.

ఇంతలో పృథు మహరాజ్ సైన్యం మూడువైపుల నుంచి చుట్టి ముట్టి చక్ర బంధం చేసింది. ఒకపక్క చూస్తే వడివడిగా పరుగులుతీస్తూ భీతి గొల్పుతున్న బ్రహ్మపుత్రా నది. ఇటుచూస్తే ప్రాణాలను తృణంగా భావించే పృథుసేన. ఉక్కిరి బిక్కిరి అయ్యింది ఖిల్జీ సైన్యం.

ఎత్తిన కత్తిని దించకుండా ఖిల్జీసేన తలలు తెగనరుకుతున్న పృథు మహరాజ్‌ను చూడటానికి ఎవరికీ ధైర్యం సరిపడలేదు. మహరాజ్ సైన్యం వెదురు బాణాలతో, కత్తులతో శత్రువులను ఖండ ఖండాలుగా తెగ నరుకుతుంది. పరిస్థితి చూస్తున్న ఖిల్జీసేనకు ఉన్న ధైర్యం కూడా జారిపోయింది.

తెగించి కొంతమంది నదిలోనికి దూకేశారు. సుడులు తిరుగున్న నీటికి బలయ్యారు. తన మిగిలి ఉన్న ఉన్న సైన్యంతో నదీతీరం వెంబడి పరుగులు తీశాడు ఖిల్జీ. కానీ పంతం వదలని మహారాజ్ సేన తరిమితరిమి కొట్టింది. దొరికిన వాడికి పరుగులు తీసి, అలసిపోయే అవకాశం ఇవ్వకుండా పరలోకం వైపు దారి చూపిస్తోంది.

ప్రాణభయంతో, ఒళ్లంతా స్వేదం చిందుస్తూ పరుగులు తీస్తున్న ఖిల్జీకి ఎదురుగా కనబడింది మదన కామదేవ ఆలయం. ఒక్కసారిగా శక్తి ప్రవేశించింది ఖిల్జీలో.

హిందూధర్మ పాలకుడైన పృథు మహరాజ్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలయంలో మారణ కాండ చేయడని,ఆయుధంతో ఆలయంలోనికి ప్రవేశించడని తెలిసిన ఖిల్జీ దేవాలయంలోనికి ప్రవేశించి, తలుపులు మూసుకున్నాడు.

ఖిల్జీ పన్నాగం కనిపెట్టిన పృథు ఆలయం చుట్టూ వాడి మొనగల వెదురు కర్రలను ప్రతీ అంగుళానికి పాతి పెట్టాడు.

ఆలోచనలో నుంచి బయటపడి చుట్టూ చూశాడు ఖిల్జీ. ఎక్కడా సవ్వడి లేదు. ఆకలి, నీరసం ప్రాణాలు తోడేస్తున్నాయి. మెల్లగా ఆలయ కుడ్యాలను పట్టుకొని, వెదురు బెదురు నుండి బయటపడి, బ్రతుకుజీవుడా అనుకుంటూ పరుగులు తీశాడు.

దారిలో బతికి బట్టకట్టిన తన మిగిలిన సైన్యం వంద మందిని కలిశాడు. అందరూ కలిసి, కాళ్లకు బుద్ధిచెప్తూ పరుగులు తీశారు. కాలప్రవాహంలో అవమానభారంతో బతుకుతూ దయనీయమైన చావు చచ్చాడు ఖిల్జీ.

ఈశాన్య భారతం పరమత అధీనంలోనికి వెళ్లకుండా ఎవరికి అందని వ్యూహాలు అమలు పరిచి, అత్యుత్తమ పోరు సలిపి, నరరూప రాక్షసుడికే ప్రాణ భయం కలిగించిన పృథు మహరాజ్ సదా చిరస్మరణీయుడు.

(కామరూప రాజ్యం అంటే ఇప్పటి అస్సాం, ఒక్కప్పటి ప్రాగ్ జ్యోతిషం. ఉత్తర గౌహతిలోని కన్నో బోరోక్సి బోయాక్సిల్ శిలాశాసనం ప్రకారం మార్చి 28వ తేదీని పృథు మహరాజ్ విజయాన్ని పురస్కరించుకొని 'మహా విజయ్ దివస్' జరుపుకుంటున్నాం)

వచ్చేవారం కథ..

కాంప్రమైజ్

- డి. మధుసూదనరావు



తమిళనాడులో మాదక ద్రవ్యాల వ్యాపారం ఓ వ్యవస్థీకృత నేర సామ్రాజ్యం వెన్నుదన్నుగా అంతకంతకూ విస్తరించుకుంటూపోతోంది. ఈ వ్యాపారంలో ముస్లిం యువత పాత్ర ఇటీవల వెలుగులోకి రావటం ఈ దందాలో చీకటికోణం గుట్టును పోలీసు నివేదికలు విప్పాయి. ఓ స్థానిక మౌల్వీ మాత్రం ఇంతటి భయంకరమైన పరిస్థితుల్లోనూ ముస్లిం యువతను లక్ష్యంగా చేసుకున్నారంటూ కాకమ్మ కబుర్లు చెప్పడం గమనార్హం. అదే మౌల్వీ పెద్ద పెద్ద ముస్లిం తలకాయలు ఈ అక్రమ వ్యాపారాన్ని ఇష్టానుసారంగా నడుపుతున్న వైనంపై పెదవి విప్పకపోవడం విశేషం.

డ్రగ్స్ దందాలో ముస్లిం యువత

తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో కోస్తా తీర ప్రాంతాలు మాదక ద్రవ్యాలు ప్రత్యేకించి మెథమాఫెటామైన్, గంజాయి, హెరాయిన్ లాంటి వాటికి చేతులు మారే కీలకమైన ప్రాంతాలుగా ఆవిర్భవించాయి. సంబంధిత అధికారులు కొద్ది మాసాలుగా కీజకరై, దేవీపట్టినం, కొన్నికరై, థొండి లాంటి చోట్ల అనేక మందిని అరెస్టు చేశారు. అలా అరెస్టయినవారిలో ముస్లింలు ఎక్కువ.

రెవిన్యూ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ ఇండియన్ కోస్ట్ గార్డ్, స్థానిక పోలీసుల సమన్వయంతో బోట్ల ద్వారా శ్రీలంకకు మాదక ద్రవ్యాలను అక్రమంగా తరలించే అనేక ప్రయత్నాలను భగ్నం చేసింది. ఇదే సందర్భంగా కోట్ల రూపాయలు విలువ చేసే మాదక ద్రవ్యాలు, నగదు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుంది.

గతేడాది అక్టోబర్ 24న థొండి పోలీసులు తమకు అందివచ్చిన సమాచారం ప్రకారం గంజాయిని కలిగి ఉన్న ముగ్గురు ముస్లిం యువకులు ఆశిక్(20), సాహుల్ హమీద్(20), బుర్హాన్ అలీ(22) ని రామనాథపురం జిల్లాలోని థొండిలో అరెస్టు చేశారు. అక్టోబర్ 25న ఓ కార్పొరేషన్ డంపింగ్ యార్డు వద్ద మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్న మహమ్మద్ హారీస్ (30), జగదీశన్(29) ను కొన్నికరై పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 100 గ్రాముల మెథమాఫెటామైన్‌తో పాటుగా నిందితుల్లో ఒకడైన మహమ్మద్ హారీస్ ఇంటి నుంచి మరో 200 గ్రాముల మెథమాఫెటామైన్, రూ.45 వేలు, ఆరు మొబైల్ ఫోన్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నవంబర్ 25న సక్కరకొట్టయ్‌లో అబ్దుల్ కలామ్ నగర్‌లో ఓ మద్యం దుకాణం దగ్గర్లో మెథమాఫెటామైన్ విక్రయిస్తున్న ఇద్దరు ముస్లిం యువకులు హబీబ్ ముహమ్మద్(19), హమీద్ ముహమ్మద్(20)ను కొన్నికరై పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 13 కేజీల మెథమాఫెటామైన్, రెండు సెల్‌ఫోన్లు, రూ.20 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. డిసెంబర్ 4న పెరియకాడు ఒత్తపన్నయ్ బీచ్ వద్ద మెథమాఫెటామైన్, గంజాయి విక్రయించడానికి ప్రయత్నించిన అఖిల్ అలీ(27) , మొహమ్మద్ నబీల్ (23), జయసూర్య (22)ను కీజకరై పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 72 గ్రాముల గంజాయి, 12 గ్రాముల మెథమాఫెటామైన్, రూ.15 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. డిసెంబర్ 9న రామనాథపురం నుంచి కీజకరైకు మెథమాఫెటామైన్‌ను అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు ముస్లిం యువకులు జైనులాబిదీన్, సయీద్ మొహమ్మద్, సద్దామ్ హుస్సేన్‌ను కీజకరై పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 4 గ్రాముల హై గ్రేడ్ మెథమాఫెటామైన్ స్వాధీనం చేసుకున్నారు. మాదక ద్రవ్యాల కేసుల్లో ముస్లిం యువత అత్యధికంగా

అరెస్టవుతున్న వైనాన్ని చూసి జీర్ణించుకోలేకపోయిన మౌల్వీ హఫీజ్ మొహమ్మద్ రఫీక్ మిస్బా ఈ కేసుల్లో ముస్లింలను లక్ష్యంగా చేసుకున్నారంటూ వాపోయాడు. మాదక ద్రవ్యాల అక్రమ సరఫరాదారులు ముస్లిం యువతను పెడదారి పట్టిస్తున్నారని, వారిలో జవాబుదారీతనం లేని ప్రవర్తనకు, మానసిక రుగ్మతలకు కారణమౌతున్నారంటూ కాకమ్మ కబుర్లు చెప్పాడు. ఈ అబద్ధాల కోరు మాదక ద్రవ్యాల దందాలో ముస్లింల లోతైన ప్రమేయాన్ని గురించి మాటమాత్రమైనా చెప్పలేదు సరికదా ముస్లింలను మాదక ద్రవ్యాలకు బాధితులుగా చూపెట్టడం ద్వారా అసలు విషయాన్ని పక్కదారి పట్టించడానికి ప్రయత్నించాడు. ఇలాంటి మౌల్వీలు చెప్పే కల్లబొల్లి కబుర్లు మాదక ద్రవ్యాల దందాలో ముస్లిం యువతను నియమించుకోవడం ద్వారా వారిని తమ చేతుల్లో పావుల్లా ఇష్టారాజ్యంగా వ్యవహరించే ముస్లిం పెద్ద తలకాయల పాత్రను మరింత స్పష్టంగా చూపుతాయనేది విశ్లేషకుల మాట. అయితే ఆ మౌల్వీ అంతటితో ఊరుకుంటే సరిపోయేది. అతడు అలాకాకుండా మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జమాత్ నేతలకు విజ్ఞప్తి చేశాడు. అదే సమాజానికి పెను ముప్పుగా కొనసాగుతున్న అసలైన సూత్రధారులపై చర్య తీసుకునే విషయమై కిమ్మనకుండా ఉండిపోయాడు.

రాష్ట్రంలో మాదక ద్రవ్యాలకు సంబంధించిన నేరాలు నానాటికి పెరిగిపోతున్న నేపథ్యంలో తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు కె.అన్నామలై మాట్లాడుతూ మాదక ద్రవ్యాల ముఠా నాయకుడు జాఫర్ సిద్దిక్, తమిళనాడు పాఠ్యపుస్తకాల కార్పొరేషన్‌లో ఓ కాంట్రాక్టర్‌కు మధ్య సంబంధంపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ మంత్రి అన్‌బిల్ మహేశ్ పొయ్యామొళిని డిమాండ్ చేశారు. గతేడాది మార్చిలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల రాకెట్ వెలుగులోకి రావడానికితోడు 50 కేజీల సూడోఎఫెడ్రైన్ అధికారులు స్వాధీనం చేసుకున్న తరుణంలో జాఫర్ అరెస్టయ్యాడు. సూడోఎఫెడ్రైన్‌ను మాదక ద్రవ్యాల తయారీలో వినియోగిస్తారు. ★

ఐసీసీ వన్డే ప్రపంచకప్ టోర్నీల్లో భారత్ జైత్రయాత్ర కొనసాగుతోంది. రోహిత్ శర్మ నాయకత్వంలోని భారత జట్టు మూడోసారి మినీ ప్రపంచకప్ నెగ్గి దేశానికే గర్వకారణంగా నిలిచింది.యాభై ఓవర్ల వన్డే క్రికెట్లో భారత్ ఆధిపత్యం అప్రతిహతంగా కొనసాగుతోంది.పరిమిత ఓవర్ల క్రికెట్ ఫార్మాట్లలో తన రికార్డులను తానే తిరగరాస్తూ వస్తోంది.

మినీ ప్రపంచ కప్‌లో భారత్ 'సూపర్ హిట్'

దుబాయ్ వేదికగా ముగిసిన 2025 ఐసీసీ మినీ ప్రపంచకప్ (చాంపియన్స్ ట్రోఫీ) సమరంలో భారత్ తిరుగులేని విజేతగా నిలిచింది. వన్డే ప్రపంచ క్రికెట్‌లోని మొదటి ఎనిమిది అత్యుత్తమ ర్యాంక్ జట్ల నడుమ జరిగిన ఈ టోర్నీ లీగ్ దశ నుంచి నాకౌట్ రౌండ్ వరకూ రెండుసార్లు విజేత భారత్‌కు ఎదురేలేకపోయింది.

స్లోబౌలర్లకు అనువుగా ఉండే దుబాయ్ స్టేడియంలో పరిస్థితులను భారత్ పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంది. ఏకంగా నలుగురు స్పిన్ బౌలర్ల వ్యూహంతో ప్రత్యర్థి జట్లను చిత్తు చేస్తూ వచ్చింది. గ్రూపులీగ్ దశలో బాంగ్లాదేశ్, పాకిస్థాన్, న్యూజిలాండ్ జట్లను అధిగమించడం ద్వారా టైటిల్ సమరానికి ఐదోసారి ఫైనల్స్‌కు అర్హత సంపాదించింది. మొత్తం తొమ్మిది మినీ ప్రపంచకప్ టోర్నీల్లో ఐదుసార్లు ఫైనల్స్ చేరడంతో పాటు మూడుసార్లు (2002, 2013, 2025) విజేతగా నిలిచిన ఏకైకజట్టు భారత్ మాత్రమే.

మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి, చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్, ఎడమచేతి వాటం స్పిన్నర్ రవీంద్ర జడేజా తమ మణికట్టు మాయతో ప్రత్యర్థి బ్యాటర్లను బోల్తా కొట్టించగలిగారు. సెమీఫైనల్లో ఆస్ట్రేలియాను, ఫైనల్లో న్యూజిలాండ్‌ను కట్టడి చేయడంలో ప్రధానపాత్ర పోషించారు.

రోహిత్, విరాట్ ..ఇద్దరూ ఇద్దరే..!

భారత క్రికెట్‌కు గత 15 సంవత్సరాలుగా అసాధారణ సేవలు అందిస్తూ వస్తున్న సీనియర్ స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కొహ్లీ అంచనాలకు అనుగుణంగా రాణించడం ద్వారా మరోసారి సత్తా చాటుకున్నారు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై శతకం బాదిన విరాట్.. సెమీఫైనల్ నాకౌట్ పోరులో మాజీ చాంపియన్ ఆస్ట్రేలియాపై టాప్ స్కోరర్‌గా, మ్యాచ్ విన్నర్‌గా నిలిచాడు. ఇక..హోరాహోరీ ఫైనల్లో దూకుడుగా ఆడే ఓపెనర్‌గా రోహిత్ తనజట్టును టైటిల్ దిశగా నడిపించాడు. కేవలం 83 బంతుల్లోనే 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 76 పరుగులు సాధించడం ద్వారా 'ప్లేయర్ ఆఫ్ ది ఫైనల్' అవార్డుతో విమర్శకుల నోటికి తాళం వేశాడు.

యువ ఓపెనర్ శుభ్‌మన్ గిల్, మిడిలార్డర్ బ్యాటర్లు రాహుల్, హార్దిక్ పాండ్యాతో పాటు అక్షర్ పటేల్, జడేజా, సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ జట్టు విజయంలో తమ వంతు పాత్ర పోషించారు.

'హిట్ మ్యాన్' రికార్డుల 'సూపర్ హిట్'!

భారత సారథి రోహిత్ శర్మ ఈ మినీ ప్రపంచకప్ ద్వారా పలు అరుదైన ఘనతలు సాధించాడు. భారత్‌ను క్రికెట్ మూడు ఫార్మాట్లు, నాలుగు రకాల ఐసీసీ టోర్నీల ఫైనల్స్ చేర్చిన కెప్టెన్‌గా చరిత్ర సృష్టించాడు.తన నాయకత్వంలోనే భారతజట్టు ఐసీసీ వన్డే ప్రపంచకప్, టీ-20 ప్రపంచకప్, మినీ ప్రపంచకప్, టెస్ట్ లీగ్ ఫైనల్స్ చేరడం విశేషం.

వన్డే ప్రపంచకప్, టెస్టులీగ్ విభాగాల్లో రన్నరప్‌గా నిలిచిన భారత్..టీ-20, మినీ ప్రపంచకప్ టోర్నీల్లో విజేతగా నిలువగలిగింది. గతంలో.. మహేంద్ర సింగ్ ధోనీ 2007 టీ-20 ప్రపంచకప్, 2011 వన్డే, 2013 మినీ ప్రపంచకప్ లను భారత్‌కు అందించిన కెప్టెన్‌గా రికార్డు నెలకొల్పితే.. రోహిత్ మాత్రం 2024 టీ-20 ప్రపంచకప్, 2025 మినీ ప్రపంచకప్‌లను సాధించిన భారత నాయకుడిగా నిలిచాడు.

ఓ ఆటగాడిగా నాలుగు ఐసీసీ (2007, 2024 టీ-20 ప్రపంచకప్, 2013, 2025 మినీ) ప్రపంచకప్ ట్రోఫీలు అందుకొన్న రికార్డు సైతం రోహిత్‌కు దక్కింది.

గత మూడు ఐసీసీ (వన్డే ప్రపంచకప్, టీ-20 ప్రపంచకప్, మినీ ప్రపంచకప్) టోర్నీల్లో 24 మ్యాచ్‌లు ఆడి 23 విజయాలతో నిలిచిన ఏకైకజట్టుగా భారత్ రికార్డుల్లో చోటు సంపాదించింది. ప్రస్తుత చాంపియన్స్ ట్రోఫీ వరకూ మినీ ప్రపంచకప్‌లో 34 మ్యాచ్‌లు ఆడిన భారత్ 23 విజయాలు, 8 పరాజయాల రికార్డును సైతం నమోదు చేసింది. దుబాయ్ వేదికగా ఆడిన 11 మ్యాచ్‌ల్లో భారత్ అజేయంగా నిలువగలిగింది. 10 విజయాలు, ఓ 'టై' ఫలితంతో తనకు తానే సాటిగా నిలిచింది.

భారతజట్టుకు డబ్బేడబ్బు!

ఐసీసీ మినీ ప్రపంచకప్ విజేతగా నిలిచిన భారతజట్టుకు ట్రోఫీతో పాటు భారీమొత్తంలో నగదు బహుమతి లభించింది. లీగ్ దశలో సాధించిన మూడుకు మూడు విజయాలతో కలుపుకొని టైటిల్ గెలుపు వరకూ భారత్‌కు మొత్తం రూ.21 కోట్లు ప్రైజ్ మనీగా దక్కాయి. మొత్తం 6.9 మిలియన్ డాలర్లలో 2.24 మిలియన్ డాలర్లు భారత్ సొంతమైతే.. రన్నరప్ న్యూజిలాండ్ 1.12 మిలియన్ డాలర్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

గ్రూప్ లీగ్ దశలో తలపడిన జట్లకు లక్షా 40వేల డాలర్లతో పాటు లక్షా 25వేల డాలర్లు గ్యారెంటీ మనీగా ఐసీసీ చెల్లించనుంది. నాకౌట్ సెమీఫైనల్స్ చేరుకోడంలో విఫలమైన పాకిస్థాన్, ఇంగ్లండ్, బాంగ్లాదేశ్ , అఫ్ఘనిస్థాన్ జట్లకు తలో 2 కోట్ల 31 లక్షల 57వేల రూపాయలు చొప్పున దక్కాయి. భారత్- ఆస్ట్రేలియాజట్ల నడుమ జరిగిన సెమీఫైనల్స్ మ్యాచ్‌ను 50 కోట్ల మంది, భారత్- న్యూజిలాండ్ జట్ల టైటిల్ సమరాన్ని 60 కోట్లమందికి పైగా వీక్షించడం విశేషం. ★

కృష్ణారావు చొప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969



గరిమెళ్ల గళార్చనకు శాశ్వత విరామం

పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్య పదార్చనకు అంకితమై ఆ మహా వాగ్గేయకారుడి కీర్తనలకు పట్టం కట్టిన స్వరం మూగవోయింది. తిరుమల తిరుపతి దేవస్థానం గాయకుడిగా, ఆస్థాన విద్వాంసుడిగా సుమారు నాలుగున్నర దశాబ్దాలుగా.. వేలకొద్దీ కృతులకు స్వరాలంకరణ చేసి, పండిత పామరులను భక్తి పారవశ్యంలో మునకలేయించిన గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ 'అంతర్యామి అలసితి....' అన్నట్లు సంగీత ప్రస్థానాన్ని ముగించి మార్చి 9న మహాప్రస్థానానికి చేరుకున్నారు. పద్యాల ఆలాపనకు ఘంటసాల, త్యాగయ్య–రామదాసు కృతులకు బాల మురళిలా.. అన్నమయ్య కృతులకు గరిమెళ్ల చిరునామా అనడంలో అతిశయం ఉండబోదు. రాజమహేంద్ర వరంలో సంగీత నేపథ్యం కుటుంబంలో నవంబర్ 9, 1948న జన్మించిన గరిమెళ్ల కర్ణాటక సంగీతంలో డిప్లమాచేసి, సంగీత కళానిధులు నేదునూరి కృష్ణ మూర్తి, మంగళంపల్లి బాలమురళి, పశుపతి వద్ద శిష్యరికం చేశారు. చిన్నయసులోనే త్యాగరాజు కృతులకు, జయ దేవుడి అష్టపదులకు, నారాయణ తీర్థుల తరంగాలకు, అనేక లలిత, జానపద గీతాలకు బాణీలు కట్టారు. ఆకాశవాణిలో ఏ గ్రేడ్ గాయకుడిగా రాణించారు. అన్నమయ్య సంకీర్తన యజ్ఞాన్ని విజయవంతంగా నిర్వహించారు. సిలికానాంధ్ర ఆధ్వర్యంలో 'లక్ష గళార్చన' చేశారు. లెక్కకు మిక్కిలి లలిత, జానపద గీతాలతో పాటు దాదాపు వెయ్యి సంకీర్తనలు గానం చేసిన ఏకైక కళాకారుడు.

'అన్నమాచార్య ప్రాజెక్టు'లో గాత్ర కళాకారుడుగా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి తిరుమలేశుని ఆస్థాన విద్వాంసుని హోదాకు ఎదిగారు. కంచి కామకోటి పీఠం, అహోబిల మఠం ఆస్థాన గాయకుడిగా సేవలు అందించారు. దేశవిదేశాలలో వేలాది సంగీత ప్రదర్శనలు ఇచ్చారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ, శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ పురస్కారంతో పాటు రాజాలక్ష్మి తదితర పలు సాంస్కృతిక సంస్థల సన్మానాలు అందుకున్నారు. అన్నమయ్య సంకీర్తన మహతి, హరి సంకీర్తనాచార్య, అన్నమయ్య నాదజ్యోతి, అన్నమయ్య నాద సమ్రాట్.. ఆయన అందుకొన్న బిరుదులలో కొన్ని.

కొన్నేళ్ల క్రితం భాగ్యనగరి రవీంద్రభారతిలో సంగీత ప్రదర్శన సందర్భంగా ఒక ముఖాముఖీలో గరిమెళ్ల ఈ వ్యాసకర్తతో తమ అనుభవాలు పంచుకుంటూ...'నా 'సంగీత జీవనయాత్ర'లో ఆరంభానికి ప్రణాళిక అంటూ ఏమీ లేదు. బతుకుతెరువు కోసం చిన్నాచితక ఉద్యోగాలుచేస్తూ, తిరుపతి క్షేత్రం, అన్నమాచార్య అంటే ఏ మాత్రం అవగాహనలేని నేను– శ్రీనివాసుని కొలువులో చేరి, అన్నమాచార్య పదార్చన చేస్తానన్నది ఊహకు అందనది. 1970 దశకంలో హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రంలో సంగీత విభాగాధిపతి పాలగుమ్మి విశ్వనాథం భక్తిరంజనిలో పాడించారు.అన్నమయ్య కీర్తనల ప్రచారానికి తితిదే ప్రత్యేక విభాగాన్ని ప్రారంభిస్తూ, అందుకు అభ్యర్థులను ఎంపిక చేసి, శిక్షణ కార్యక్రమం చేపడుతున్నట్లు గురువు నేదునూరి ద్వారా తెలిసి దరఖాస్తు చేశాను. పరమగురువు (నేదునూరికి గురువు) పినాకపాణి ఎంపిక చేశారు. అన్నమయ్య పట్ల అవగాహన కలిగిన తరువాత గురువు గారి నేతృత్వంలో నా నోట పలికిన తొలి కీర్తన 'భావము లోన...' సెమీ క్లాసికల్ చేసిన తొలికీర్తన 'వినరో భాగ్యము విష్ణుకథ..' అది బహుళ ప్రాచుర్యం పొందింది.

ఇక అన్నమయ్య కీర్తనలకు బాణీల విషయంలో భిన్నాభిప్రాయాలు లేకపోలేదు. శాస్త్రీయ సంగీత బాణీతో పాటు పదాలుగా పాడే పద్ధతిలో నేదునూరి, మంగళంపల్లి స్వరపరిచారు. తొలుత రాళ్లపల్లి అనంత కృష్ణశర్మగారు చేసిన కీర్తనలు లలిత సంగీత స్థాయిలోనే ఉన్నాయి. మంత్రాల జగన్నాథరావు సెమీ క్లాసికల్‌లో 450 కీర్తనల దాకా చేశారు.

స్వరకర్తగా, గాయకుడిగా నచ్చినవేవి అని అడగడం సహజం.అన్నీ నచ్చినవే. మరీ మనసుకు పట్టిన వాటి గురించి చెప్పాలంటే...'అంతయు నీవే హరి పుండరీకాక్ష.., జయజయ నృసింహ సర్వేశా..., వచ్చెను అలమేలు మంగా..., నారాయణ నీ నామమే గతి ఇక.. తిరువీధుల మెరసేనీ దేవదేవుడు.., చూడ రమ్మ సతులాల...అదివో అల్లదివో.., కొండలలో నెలకొన్న..., చూడరమ్మ సతులాల... పొడగంటి మయ్యా... లాంటివి ఉన్నాయి.

అన్నమాచార్య ప్రాజెక్టు ఉద్యోగిగా 'అన్నమయ్య' చిత్రంలో పాడలేకపోవడాన్ని ఆయన కొరతగానే భావించారనవచ్చు. ఆ అంశం ప్రస్తావనకు రాగా, 'సినిమాల్లో పాడాలని ఉన్నా అంత గట్టిగా ప్రయత్నించలేదు. ఇక్కడైతే నా పద్ధతిలో నచ్చినట్లు పాడుకోవచ్చు. అక్కడ అలా కుదరదు కదా? ఒకవేళ వెళ్లినా ఆ రంగంలో రాణించలేమోననిపించింది. అయినా వేంకటేశ్వరుడు నా జీవితానికి ఇలా దిశానిర్దేశం చేశాడేమోనని నా భావన. జీవితమంతా ఆయన సేవలోనే గడుస్తోంది.అపురూపమైన తితిదే ఆస్థాన హోదా కంటే భాగ్యం ఏముంటుంది?' అని మృదువుగా దాటవేశారు.

'గురువుల ఆశీస్సులు. శ్రీనివాసుడి దయ నడిపిస్తున్నాయి. నేను బాణీలు కట్టిన కీర్తనలు, గీతాలు నా స్వరంతోనే రికార్డు చేయాలన్నది అభిలాష. వేంకటేశ్వరుని కృప ఎలా ఉంటుందో' అని ముగించారు. పద కవితాపితామహుడి ఆర్తి, భక్తిని తన గళంలో ఇమిడ్చి యువతను ఆధ్యాత్మికత వైపు మళ్లించిన గరిమెళ్ల వారికి అక్షరాంజలి.

ఆర్ఎస్ఎస్ ఉత్సవాలలో గరిమెళ్ల పాల్గొని అన్నమయ్య కీర్తనలతో పాటు దేశభక్తి గీతాలను ఆలపించేవారు. తిరుపతిలో పూజ్య గురూజీ శతజయంతిని పురస్కరించుకొని గరిమెళ్ల ఆలపించిన గీతం స్వయంసేవకులకు శ్రీ గురూజీ జీవితాన్ని దర్శింప చేసింది. ఆయన ఆలాపనతో సమానంగా స్థానిక చిత్రకారుడు సత్యనారాయణ గురూజీ చిత్రాన్ని గీశారు. సోమసుందరం తిరుపతి నగర ప్రచారక్ (1986–87)గా ఉన్నప్పుడు బాలకృష్ణ ప్రసాద్‌గారి ఇంటికి వెళ్లి అన్నమయ్య కీర్తనలు విని తన్మయులయ్యేవారు. గరిమెళ్ల కోరిక మేరకు సంఘ పాటలను పాడి ఆనందపరిచేవారు.

డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

కవితా ప్రక్రియకు పట్టం



కవిత్వాన్ని సమాజానికి మరింత చేరువ చేయడం, భాషా వైవిధ్యానికి మద్దతు ఇవ్వడం, అంతరించిపోతున్న భాషలను కాపాడే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ (యునెస్కో) ఏటా మార్చి 21వ తేదీని కవితా దినోత్సవంగా ప్రకటించింది. రెండున్నర దశాబ్దాల (1999) క్రితం ప్రారంభమైన ఈ దినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

తెలుగుసాహిత్యంలో కవిత్వం ఒక సృజనాత్మక, విలక్షణ ప్రక్రియ. ప్రతి సాహిత్య ప్రక్రియ ప్రత్యేకమైనదే. కాకపోతే ఒక్కొక్క కాలంలో ఒక్కొక్క ప్రక్రియ ప్రాచుర్యం పొందడం గురించి నన్నయ యుగం నుంచి వర్తమానం వరకు చోటు చేసుకున్న పరిణామాలు సూచిస్తున్నాయి. ప్రస్తుతం ఇతర అంశాలతో సమాంతరంగా కవితా ప్రక్రియ ప్రాభవం సాగుతోంది. సాధారణ వాక్యానికి భిన్నంగా నిగూఢతను కలిగి ఆలోచింప చేయడంతో పాటు మనసును రంజింపజేసే రచనను కవిత్వంగా నిర్వచించారు. కథకైనా, కవితకైనా సామాజిక ప్రయోజనం ఒక్కలానే ఉంటుంది. కాకపోతే కథలో విస్తృతి, కవితలో క్లుప్తత ఉంటుంది. కథ ఒక మేఘంలా ముందు ప్రత్యక్షమైతే, కవి చెప్పదలచిన అంశం అందులో మెరుపులా ఉంటుంది. అదే కవిత అయితే, కవి చెప్పాలనుకున్న అంశం తొలుత మెరుపులా తోచి, తరువాత పాఠకుడిని ఆలోచింప చేసి, దాని నేపథ్యం మేఘంలాగా దర్శనమిస్తుంది.

ఒకటి రెండుసార్లు చదవడంతోనే పాఠకుడి మనస్సులో ఉండిపోవడం, సందర్భానుగుణంగా జ్ఞప్తికి తెచ్చుకొని ఉదహరించగలిగేది సిసలైన కవితగా కొందరు విశ్లేషించారు. అలాంటి ఉటంకింపులనే 'ధారణ యోగ్యత' అంటారు. కవితను లయబద్ధంగా రాయడం ధారణకు ప్రధాన సాధనమని, రచన ఛందోబద్ధమైనా, గేయరూపమైనా లయబద్ధత, ఒక ఊపు ముఖ్యమని చెబుతారు. ఆ లక్షణాలు లోపించినప్పుడు, కవిత ఎంత గంభీరంగా, భావబంధురంగా ఉన్నా అంత తేలికగా మనస్సుకు పట్టదు. అనేకులు భారత భాగవతాదుల నుంచి కొన్నిటిని తరచూ ఉదహరించడానికి ఆయా కవులు పాటించిన లయబద్ధత, పాద పద్ధతులే కారణంగా చెబుతారు. కవిత ప్రజల నాలుకల పైన నాట్యమాడాలంటే వాటిని తప్పక పాటించాలని సాహితీ విమర్శకులు అంటారు.

తెలుగులో కవిత ఆవిర్భావాన్ని పరిశీలిస్తే... తెలుగు కవిత రాసేందుకు తొలి ప్రయత్నం తూర్పు చాళుక్యరాజు గంగ విజయాదిత్యుని కాలం (848–892) నాటి అద్దంకి శాసనంలో కనిపిస్తుందని ఆచార్య దివాకర్ల వెంకటావధాని వెల్లడించారు. విజయాదిత్యుని సేనాపతి పాండురంగడి జైత్రయాత్రలు అందులో వర్ణితమయ్యాయి. 'పదకొండవ శతాబ్దం వరకు శాసనాలలో కనిపించే తెలుగు కవిత దేశిపద్ధతిలోనే సాగింది (తెలుగులో మార్గ, దేశి కవితలు అనే వాటిలో.. సంస్కృత సంప్రదాయాన్ని అనుసరించినది మార్గకవిత కాగా, భాషా ఛందస్సు, ఇతి వృత్తం విషయంలో అచ్చమైన తెలుగు శైలి దేశి అని స్థూలంగా నిర్వచించారు సాహితీవేత్తలు). గూడూరు శాసనంలో తొలి మార్గకవిత కనిపిస్తుంది. నాటి కవులు సంస్కృతం నుంచి కొన్ని ఛందోరీతులను గ్రహించి మార్గశైలిలో రాసినట్లు తెలుస్తోంది. అద్దంకి తదితర శాసనాలలోని కవితలు–ఆయా రాజుల ఘనత, జైత్రయాత్రలు, వ్యక్తులకు–సంస్థలకు చేసిన భూరి విరాళాలను తెలియచెప్పేవే తప్ప సాహిత్య ప్రధాన మైనవని కావు' అని కూడా దివాకర్ల వివరించారు.

కవులు తమ భావనలను, భావోద్వేగాలను అనుభవాలను, సామాజిక సందేశాలను వ్యక్తీకరించడానికి సాధనం కవిత. 'కవిత్వమొక తీరని దాహం.. కాదేది కవితకనర్హం' అని శ్రీశ్రీ, 'అబద్ధాలాడడమంత సులభం అవదు సుమా! కవిత అల్లడం' అని దాశరథి, 'కవిత్వం చదివితే కమ్మని భోజనం చేసినట్టుండాలి' అని ఆరుద్ర.. ఇలా అనేకులు కవితల సృజన గురించి వ్యాఖ్యానించారు. కవి నిరంకుశుడు అన్నట్లే 'కవిత్వం ఎవరికి వంగి సలాం చెయ్యదు... జీవితం ఎవరికీ గులాంగిరి కాదు' అని, చెప్పాలనుకున్నది చెప్పి తీరాల్సిందే అంటారు కవి, విశ్రాంత ఆచార్యులు మాడభూషి సంపత్ కుమార్.

నవల–నవలిక, కథ, కథానిక, గల్పిక, స్కెచ్ తదితర ప్రక్రియలుగా 'నవల,కథా సాహిత్యం' అనే పేరుతో; పద్యం–గేయం, వచన కవిత, మినీ కవిత, హైకూ, నానీలు అనే రకాలుగా 'కవితా సాహిత్యం' పేరుతో స్థిరపడ్డాయి. నిగూఢమైన భావాన్ని కొన్ని పంక్తులలో పొదిగి, రసాత్మక ఖండికను చదివిన అనుభూతిని కలిగించడం కవిత.. ప్రధానంగా మినీ కవిత ప్రత్యేకత. వ్యర్థ పదం ఒక్కటీ లేకుండా చెప్పదలచిన భావం పూర్తయ్యాక అది పూర్తయ్యిందా లేదా అని చూడక అక్కడే ఆపివేయడం ఇందులో కనిపిస్తుంది.

జీవనశైలిని బట్టి కూడా సాహిత్య ప్రక్రియలలో మార్పులు చేసుకుంటాయనేందుకు కవితా ప్రక్రియను ఉదాహరణగా చెబుతారు. ఆధునిక నాగరికతలో సుదీర్ఘ రచనలు చదివి ఆస్వాదించేంత తీరిక లేనందు మినీ కవిత, నానీ, హైకూల వంటివి వ్యాప్తిలోకి వచ్చాయి. 'హైకూ' అనేది జపాన్‌లో 5,7,5 అక్షరాల పరిమితితో ఎన్నడో ప్రాచుర్యంలోకి వచ్చిన మినీ కవిత. నిరాడంబరత, సులువుగా రాయగలగడం దీని ప్రత్యేకత.

ఉప ప్రక్రియ ఏదైనా, అది విమర్శల పాలుకాకుండా నిలిచేందుకు, పదుగురి నాలుకల మీద పదికాలాల పాటు ఆడేందుకు అందులో భావపుష్టితో పాటు లోకవృత్త పరిజ్ఞానం అవసరం. అంటే రచయిత/కవి, తన చుట్టూ గల సమాజం లోని వివిధ వర్గాల జీవన విధానాలు,ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలను బాగా పరిశీలించవలసి ఉంటుంది. కవిత పాఠకుడిని కదిలించడానికి ముందు కవిని కదిలించేలా ఉండడం ప్రధానం. కవి తన అనుభవాన్ని వ్యక్తం చేయడమే కాక, దానివల్ల పాఠకులను అనుభూతులయ్యేలా ఉండడం ఉత్తమ కవిత్వ లక్షణం.

తక్కువ అక్షరాలు/పదాలలో ఎక్కువ అర్థాన్ని చెప్పాలన్న భావన కవితలకు మరింత వర్తిస్తుంది. అలాంటప్పుడు వాటిలో ఒక అక్షరం కూడా వ్యర్థంగా ఉండకూడదనే సూత్రాన్ని చాలా వరకు కవులు పాటించారు, పాటిస్తున్నారు. తొలితరం ఆధునిక రచయితలలో అగ్రగణ్యుడు మహాకవి గురజాడ వారి...

"వట్టి మాటలు కట్టి పెట్టోయ్
గట్టి మేల్ తలపెట్ట వోయ్"
"తిండి కలిగితె కండగలదోయ్
కండ గలిగిన వాడె మనిషోయ్".... కవితా పంక్తులు అందుకు ఉదాహరణ. అంతేకాదు.. కవిత్వమంటే గ్రాంథికమే కాదని, వ్యవహారిక పదాలకూ భావప్రకటన సామర్థ్యం ఉందని నిరూపించారు.

– స్వామి

తెలుసుకుందాం

రామలింగేశ్వరస్వామి దేవాలయం - సత్యవోలు

ప్రకాశం జిల్లా, రాచర్ల మండలం, గిద్దలూరు పట్టణానికి 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న సత్యవోలు గ్రామంలో ఈ ఆలయం కొలువుదీరింది. పాండవుల వారసుడైన జనమేజయుడు ఇక్కడి శివలింగాన్ని ప్రతిష్ఠించాడని విశ్వాసం. ఇక్కడ రామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు భీమలింగేశ్వర స్వామి ఆలయం కూడా ఉంది. మహాశివరాత్రి పర్వదినాల్లో ఇక్కడికి భక్తులు ఎక్కువగా వస్తుంటారు. ఆరవ శతాబ్దంలో బాదామి చాళుక్యులు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. భారత ప్రభుత్వం ఈ ఆలయాన్ని జాతీయ వారసత్వ సంపదగానూ గుర్తించింది.

కథ

మూర్ఖునితో స్నేహం!



గాంధార దేశ రాజుకు నలుగురు కూతుళ్లు. వారసుడు లేదని చింతిస్తున్న రాజుకు అయిదో సంతానంగా మగబిడ్డ పుట్టాడు.

లేకలేక మగబిడ్డ కలగడంతో ఆ పిల్లాడిని అతి గారాబం చేశాడు రాజు.

దీనివల్ల యువరాజు పెంకిగా, సోమరి పోతుగా, తెలివి తక్కువవాడిగా తయారయ్యాడు.

విద్యాభ్యాసానికి పంపినా సరిగా చదువుకోకుండా కాలక్షేపం చేసి వచ్చాడు.

ఒకరోజు ఎవరో ఒక కోతిపిల్లను రాజుగారికి కానుకగా ఇచ్చారు.

అది మాట్లాడే కోతి. దాని స్థానంలో దాన్ని ఉంచుకుండా యువరాజుకు కానుకగా ఇచ్చాడు రాజు.

అది నిత్యం రాజకుమారుడితోనే ఉండేది. రాజ్యం, ప్రజల సంగతి కూడా పట్టించుకోకుండా యువరాజు ఆ కోతితోనే ఆటలాడేవాడు. దానికి తనకొచ్చిన పనులు, విద్యలు నేర్పేవాడు.

ఒకరోజు దాని చేతికి కత్తి ఇచ్చి ఎలా వాడాలో నేర్పించాడు.

అంతేకాదు 'నువ్వు నా రక్షకుడివి, నా మీద ఈగ వాలకుండా చూసుకోవాల్సిన బాధ్యత నీదే' అని చెప్పాడు.

పద్యం

అవని విభుండు నేరుపరియై చరియించిన గొల్వువార లే
ట్లవగుణులైన నేమి పనులన్నియుఁజేకుఱు వారిచేతనే
ప్రవిమల నీతిశాలియగు రాముని కార్యము మర్కటంబులే
తమిలి యొనర్పవే? జలధి దాటి సూరారులద్రుంచి భాస్కరా!

భావం : భాస్కరా! మిక్కిలి రాజనీతిగల రాముని కార్యమును వానరులు పూనుకొని సముద్రమును దాటి లంకా నగరమును ప్రవేశించి, రాక్షసులను వధించి సీతను తీసుకువచ్చి, కార్యమును సాధించెను. అటులనే రాజు నేర్పరి యైనచో సేవకులు అల్పులైననూ వారిచే కార్యములన్నియును సాధించి తీరగలడు. కొంచం ఆలస్యంగానైనా సాధించవచ్చు.

శ్లోకం

సర్వేపి సుఖినస్సన్తు సర్వేసన్తు నిరామయా
సర్వే భద్రాణి పశ్యన్తు మాకశ్చిత్ దుఃఖమాప్నుయాత్

భావం : అందరూ సుఖంగా ఉండాలి. అందరూ ఆరోగ్యంగా ఉండాలి. అందరికి శుభాలు కలగాలి. ఎవరికి, ఎప్పుడుకొంచెమైనా దుఃఖం కలగకుండా ఉండాలి.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

లక్నో	నర్మద
రాజమండ్రి	గోమతి
వారణాసి	గోదావరి
కోల్‌కతా	గంగ
మాండ్లా	హుగ్లీ

జవాబులు : లక్నో-గోమతి; రాజమండ్రి-గోదావరి; వారణాసి-గంగ; కోల్‌కతా-హుగ్లీ; మాండ్లా-నర్మద

నిర్వహణ : నయనశ్రీ

భారత స్వాతంత్ర్య సమరయోధులు

అనంత్ లక్ష్మణ్ కన్హరే

మహారాష్ట్రకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు. జనవరి 7, 1892 న రత్నగిరి జిల్లాలో జన్మించారు. చిన్ననాటి నుంచే ఉద్యమం పట్ల ఆసక్తిగా ఉండేవాడు. నాసిక్ జిల్లా కలెక్టరు జాక్సన్ ఆగడాలను ఎలాగైనా అడ్డుకోవాలని పథకం పన్నిన అనంత్ లక్ష్మణ్ కన్హరే, కృష్ణాజీ కర్వే, వినాయక్ దేశ్‌పాండేలు జాక్సన్‌ను చంపాలని నిర్ణయించుకున్నారు. పథకం ప్రకారం 1909 డిసెంబర్ 21న ప్రాణాలకు తెగించి జాక్సన్‌ను హత్య చేసి పోలీసులకు పట్టుబడ్డారు. 1910 ఏప్రిల్ 19న జాక్సన్‌ను హత్య చేసినందుకు థానే జైలులో ఈ ముగ్గురు ఉద్యమకారుల్ని ఉరి తీశారు.

జనరల్ నాలెడ్జ్

1. బ్లీచింగ్ పౌడర్‌ను కనుగొన్న శాస్త్రవేత్త ?
2. భారత చెరకు పరిశోధన సంస్థ ఎక్కడుంది?
3. ఎగ్జిమా అనే వ్యాధి వల్ల మానవ శరీరంలోని ఏ అవయవం ప్రభావితం అవుతుంది?

సమాధానాలు : 1. టెన్నెస్సీ; 2. లక్నో; 3. చర్మం.



ఇంకేముంది అప్పట్నించి కోతి కత్తి తిప్పుతూ యువరాజు వెనుక నడిచేది.

ఓసారి యువరాజు గాఢనిద్రలో ఉన్నాడు. ఓ ఈగ అతడి మోకాలిపై వాలింది. కోతి గట్టిగా అరుస్తూ దాన్ని తోలింది. యువరాజుకు మెలకువ వచ్చి ఎందుకు అరిచావంటూ తిట్టి, మళ్లీ నిద్రపోయాడు.

ఈసారి ఈగ యువరాజు ముఖంపై వాలింది. కోతికి ఏం చేయాలో తోచలేదు. అరిస్తే యువరాజు లేచి తిడతాడు అనుకుంది. వెంటనే చేతిలోని కత్తితో ఈగపై ఒక వేటు వేసింది. ఇంకేముంది కత్తి ముఖంపై లోతుగా గాయం చేసింది.

యువరాజు అరుస్తూ లేచాడు. కోతి విషయం చెప్పింది.

కోతిలాంటి ఒక మూర్ఖునితో స్నేహం చేయడం వల్ల యువరాజు అవిటివాడు అయ్యాడు. ★

మెదడుకు మేత

ఇల్లు.. ఆ ఇల్లంతా ఎలుక బొక్కలు.. ఏమిటది?

ఇడ్లెజ : ఆలిజ

మంచిమాట

వనరులూ వసతులూ కాదు, ఎవరి విజయానికైనా ఆలోచనా విధానమే మూలం!

విందు.. వినోదం... పెండ్లి.. పేరంటం...
అన్నింటా మీ నేస్తం.
క్రేన్
వక్క పలుకులు
వీటికి సాటి మరేవి లేవు
www.craneindia.net
శ్రీ గ్రంధి సుబ్బారావు మరియు శ్రీమతి గ్రంధి లక్ష్మీనరసమ్మ
ఇప్పుడు మీ కోసం సరికొత్త ప్యాకింగ్‌లో సరికొత్త రుచులతో
Taste of India
CRANE
BETEL NUT PIECES
Since 60 Years
₹10/-
PREMIUM
₹5
SWEET BETEL NUT PIECES
TARA ◆ 9044

వారఫలాలు

17-23 మార్చి 2025

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

కొత్తవారు పరిచయం ఉత్సాహాన్నిస్తుంది. ముఖ్య కార్యక్రమాలు పూర్తి. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులు మరింత ఉత్సాహంతో సాగి లాభాలు పొందుతారు. ఉద్యోగులు ఉన్నతస్థాయి వారి ప్రశంసలు. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు మరింత అనుకూల పరిస్థితి. క్రీడాకారులు, పరిశోధకులు వివాదాల నుంచి బయటపడతారు. 21,22 తేదీలలో బంధువులతో తగాదాలు. ఆరోగ్య సమస్యలు. ఆదిత్య హృదయం పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. కాంట్రాక్టులు కొన్ని దక్కించుకుంటారు. గృహ నిర్మాణాలు చేపడతారు. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. పలుకుబడి, కొన్ని సమస్యల నుంచి ఉపశమనం. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగుల శ్రమ ఫలించి ప్రత్యేక గుర్తింపు పొందుతారు. కళాకారులకు ఊహించని అవకాశాలు. క్రీడాకారులు, పరిశోధకులు ప్రతిభ నిరూపించుకుంటారు. 17.18 తేదీల్లో శారీరక రుగ్మతలు. గణేశ్‌స్తోత్రాలు పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

స్నేహితులతో ఉత్తర(ప్రత్యుత్తరాలు సాగిస్తారు. సేవా కార్యక్రమాలపై ఆసక్తి. వ్యతిరేకులు కూడా మీకు మద్దతుగా నిలుస్తారు. వాహనాలు, భూములు కొనుగోలు. నిరుద్యోగులు అనుకోని అవకాశాలు దక్కించుకుంటారు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారులు పెట్టుబడులకు తగిన లాభాలు. ఉద్యోగులకు విశేషంగా కలిసివస్తుంది. 19,20 తేదీల్లో శారీరక రుగ్మతలు. కుటుంబంలో చికాకులు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.



కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ఎటువంటి సమస్య ఎదురైనా చాకచక్యంగా పరిష్కరించుకుంటారు. రాబడి ఆశాజనకం. ఆత్మీయులు, బంధువుల నుంచి పిలుపురావచ్చు. కొత్త కాంట్రాక్టులు. పరిచయాలు మరింత పెరుగుతాయి. వ్యాపారులు లాభాలబాటలో పయనిస్తారు. ఉద్యోగులు విధి నిర్వహణలో ప్రశంసలు. క్రీడాకారులు తమ ప్రతిభ నిరూపించుకుంటారు. 20,21 తేదీల్లో వృథా ఖర్చులు. అనారోగ్యం. దూరప్రయాణాలు. శివపంచాక్షరి పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

ముఖ్య కార్యక్రమాలు నెమ్మదిగా సాగుతాయి. దేవాలయ దర్శనాలు. ఆప్తులు కూడా శత్రువులుగా మారతారు. కుటుంబంలో ఒత్తిడులు పెరుగుతాయి. స్థిరాస్తి విషయంలో చిక్కులు. వ్యాపారులు స్వల్ప లాభాలతో సరిపెట్టుకోవాలి. ఉద్యోగులు మరింత శ్రమపడాల్సిన సమయం. 22,23 తేదీల్లో శుభ వార్తలు. ధనలబ్ధి. కుటుంబసౌఖ్యం. కనక దుర్గాదేవి స్తోత్రాలు పఠించండి.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

కొన్ని ఇబ్బందులు, సమస్యలను నేర్పుగా పరిష్కరించుకుంటారు. ముఖ్యమైన కార్యక్రమాలు పూర్తి చేస్తారు. ప్రముఖ వ్యక్తుల పరిచయం. కాంట్రాక్టర్లు ఆశాజనకంగా ఉంటుంది. గృహం, వాహనాలు కొంటారు. పారిశ్రామిక, రాజకీయవేత్తలకు అనుకూలం. కళాకారులు, క్రీడాకారులు తమ ప్రతిభ చాటుకుంటారు. 21,22 తేదీల్లో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. శివాష్టకం పఠించండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

రాబడి మరింత పెరుగుతుంది. ముఖ్య కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. నిరుద్యోగులకు ప్రభుత్వం నుంచి పిలుపురావచ్చు. తీర్థయాత్రలు.వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులు ఆశ్చర్యకరమైన విధంగా పదోన్నతులు. పారిశ్రామిక వేత్తలు విదేశీ పర్యటనలు. కళాకారులు, రచయితలకు ఆహ్వానాలు. 19,20 తేదీలలో అనారోగ్యం. కుటుంబ సభ్యులతో వైరం. విష్ణుధ్యానం మంచిది.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

శుభకార్యాలలో పాలుపంచుకుంటారు. అనుకోని ఆహ్వానాలు రావచ్చు. విద్యార్థులు విదేశీ విద్య, ఉద్యోగావకాశాలు. భాగస్వామ్య వ్యాపారాలు అనుకూలిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు దక్కవచ్చు. రాజకీయ, పారిశ్రామికవేత్తలకు మంచి గుర్తింపు లభిస్తుంది. కళాకారులు, రచయితలకు మరిన్ని అవకాశాలు. 22,23 తేదీల్లో విచిత్ర సంఘటనలు. దూరప్రయాణాలు. నవగ్రహ స్తోత్రాలు పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఊహించిన విధంగా సొమ్ము సమకూరుతుంది. యత్నకార్యసిద్ధి. మీ వ్యూహాలు అర్థంకాక ప్రత్యర్థులు కంగుతింటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉద్యోగుల సేవలకు తగిన గుర్తింపు. వ్యాపారులకు లాభాలు. పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వం ద్వారా సన్మానాలు. పరిశోధకులు, రచయితలు తమ ప్రజ్ఞాపాటవాలు చాటుకుంటారు. 20, 21 తేదీల్లో ఖర్చులు. కనకధారా స్తోత్రాలు పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

నిరుద్యోగులు అనుకున్న అవకాశాలు సాధిస్తారు. రాబడి సంతృప్తికరంగా ఉండి అప్పులు తీరుస్తారు. పరిచయాలు విస్తృతమవుతాయి. మీ ఆశయాలు కొన్ని నెరవేరతాయి. వ్యాపారస్తులకు లాభాలు తథ్యం. ఉద్యోగులకు పదోన్నతులు లభించే సమయం. రాజకీయ, పారిశ్రామికవేత్తలు నైపుణ్యతను ప్రదర్శిస్తారు. 17,18 తేదీలలో దూరప్రయాణాలు. మానసిక ఆందోళన. సుబ్రహ్మణ్యేశ్వరుని పూజించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

అనుకున్నంత రాబడి సమకూరి అవసరాలు తీరతాయి. పోటీపరీక్షల్లో నిరుద్యోగులకు విజయం. కొత్త వ్యక్తుల పరిచయం. వ్యాపారులు లాభాలు దక్కించుకుంటారు. ఉద్యోగులకు విధి నిర్వహణ ప్రశాంతంగా సాగుతుంది. రాజకీయ, పారిశ్రామికవేత్తలకు సన్మానాలు. రచయితలు, కళాకారులకు ఊహించని ఆహ్వానాలు. 18,19 తేదీల్లో ఖర్చులు. సోదరులతో విభేదాలు. నృసింహ స్తోత్రాలు పఠించండి.



మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

విద్యార్థుల శ్రమ ఫలిస్తుంది. కొత్త కాంట్రాక్టులు దక్కించుకుంటారు. తీర్థయాత్రలు చేస్తారు. ప్రముఖుల నుంచి ఆహ్వానాలు అందుతాయి. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. వ్యాపారులు భాగస్వాములతో వివాదాలు పరిష్కరించుకుంటారు. ఉద్యోగులకు విధి నిర్వహణ మరింత ఉత్సాహంగా ఉంటుంది. పరిశోధకులు విశేష గుర్తింపు రాగలదు. 19,20 తేదీల్లో అనుకోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆంజనేయ దండకం పఠించండి. ★

పదరసం - 505



ఆధారాలు

అడ్డం

1) ఇలా తినిపించడమంటే ఇష్టంగా కోరికోరి తినిపించడం (6)
4) పోళీలు, తీపి భక్ష్యాలు విరిగిపోయాయి (3)
7) అప్పు సవ్యంగా లేదు (3)
9) తీవ్రమైన చిక్కు సమస్యను కావాలని సృష్టిస్తే ఇది పెట్టడం అంటారు (5)
11) అనుసరించే జీవన విధానం (2)
13) అల్లరివాడు (3)
14) తెనాలి రామలింగనికి ఇచ్చిన "..... దోమకుత్తుక జొచ్చెన్" అనే సమస్య చాలా ప్రసిద్ధమైనది (6)
16) భూమి అదురుట/కదలుట సరిగాలేదు (3)
18) అటునుంచి వచ్చిన చిన్న పిల్లవాడు (4)
20) వీణ వాయించువాడు తిరగబడ్డాడు (4)
22) జరిగిపోయిన కాలం (2)
23) కాంతి, వెలుగు (2)
24) నేత సరిగా లేదు (4)
25) పురాతన ఆయుర్వేద గ్రంథకర్త (4)

నిలువు

1) ఉద్యోగం, పదవి (3)
2) పిల్లలు చేసేది (పైకి) (3)
3) సమస్యలు, బాధ్యతలతో కొట్టుమిట్టాడటం(4)
5) పైకొచ్చిన తిట్లు, మందలింపులు (3)
6) గంతకు తగ్గ.... అని సామెత (2)
8) పైకొచ్చిన జరీ (4)
10) లేమితనం (4)
11) బెదిరి చెదరిన నెమలి (3)
12) తవ్వుటకువాడే ఇనుప సాధనం (3)
13) ఒక గంధర్వ గాయకుడు (4)
14) ఇప్పుడు చాలామంది దీనిని వదలి "షాంపూ"ని వాడుతున్నారు (5)
15) గొడవ (3)
17) దయ్యం పడితే చికిత్స చేసేవాడు (5)
19) శాసనాలలో లభించిన మొదటి తెలుగు పదం పైకొచ్చింది (3)
21) బెల్లం, చక్కెర అందించేచెట్టు సరిగాలేదు (3)

పదరసం - 504 సమాధానాలు

పే[1]	ల	వం[2]	■	నౌ[3]	కా[4]	చ	రి[5]	త్ర	ము[6]
ద	■	త[7]	మే[8]	■	మ	■	గు	■	ప్ప
రా	■	■	లు[9]	యు	ధే	వి	■	నీ[10]	తి
శి[11]	బి[12]	రం	■	■	ను	■	న[13]	■	ప్ప
■	క్క	■	ను[14]	డు	వు	■	గు[15]	బు	లు
తు[16]	చ	■	ద	■	■	అం[17]	బా	■	■
■	చ్చి[18]	ప్ప[19]	అ	■	బే[20]	■	టు[21]	ర[22]	మొ
స[23]	■	గొ	■	బ[24]	ల	గం[25]	■	మా	■
వ[26]	ద	రు	బో	తు	■	న్న	■	ర	■
రం	■	పే	■	కు	■	ప[27]	రి	మి	తి

మళ్లీ మొదలైన రీ-రిలీజ్ హంగామా!

అన్నం ఉడికిందో లేదో తెలుసుకోవడానికి ఒక్క మెతుకు పట్టుకుని చూస్తే చాలు! అలాగే ఈ యేడాది తెలుగులో రీ-రిలీజ్ హంగామా భారీగానే ఉండబోతోందనడానికి ఇప్పటి వరకూ మళ్లీ విడుదలైన సినిమాల జాబితా చూస్తే తెలిసిపోతుంది. చిత్రం ఏమంటే... కొత్త సంవత్సరం జనవరి 1 నితిన్ 'సై' రీ-రిలీజ్‌తో మొదలైంది.

పది పదిహేనేళ్ల క్రితం విడుదలైన సినిమాలను 4కె రిజల్యూషన్‌తో, మంచి సౌండ్‌తో రీ-రిలీజ్ చేయడం అనేది కొంతకాలంగా సాగుతూనే ఉంది. గతంలో ఘన విజయం సాధించిన చిత్రాలు టీవీల్లో ప్రసారం కావడం సర్వసాధారణం. అలాగే ఇప్పుడు ఓటీటీ ప్లాట్ ఫార్మ్ వచ్చేసిన తర్వాత నిర్మాతలు వాటిని అందులోనూ స్ట్రీమింగ్‌కు ఇచ్చి, మరింత డబ్బు చేసుకుంటున్నారు. ఇలా టీవీల్లోనూ, కావాల్సినప్పుడు చేసే ఓటీటీల్లోనూ కూడా తమకు నచ్చిన సినిమాలు ఉన్న తర్వాత వాటిని థియేటర్లలో చూడాలని జనాలు కోరుకోవడమే ఓ వింత. అంటే థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను కోరుకుంటున్నారన్న మాట. నిజానికి ఓ సినిమాను ఇంట్లో చూసిన దానికి, సెల్ ఫోన్‌లో చూసి దానికి, లాప్‌ట్యాప్‌లో చూసిన దానికంటే గొప్ప అనుభూతిని థియేటర్ అందిస్తుంది. దాని కోసమే కొన్ని సినిమాలను థియేటర్లలో చూడాలని అభిమానులు, సాధారణ ప్రేక్షకులు అనుకుంటుంటారు. అయితే... చిత్రం ఏమంటే... ఘన విజయం సాధించిన సినిమాలే కాకుండా గతంలో పరాజయం పాలైన చిత్రాలను కూడా కొందరు థియేటర్లలో రీ-రిలీజ్ చేయాలని కోరుకుంటున్నారు. తమిళంలో ఘన విజయం సాధించిన 'సూర్య సన్నాఫ్ కృష్ణన్' మూవీ తెలుగులో ఆశించిన స్థాయిలో ఆడలేదు. కానీ గత యేడాది అది రీ-రిలీజ్ అయినప్పుడు, మొదటిసారి కంటే భారీ మొత్తాన్ని వసూలు చేసింది. రీ-రిలీజ్ వసూళ్ల సంగతి ఎలా ఉన్నా, తమకు బాగా నచ్చిన పాత చిత్రాన్ని, లేదా తమ హీరో చిత్రాన్ని తిరిగి థియేటర్లలో చూడాలని కొందరు కోరుకుంటున్నారు. అదే ట్రెండ్ ఇప్పుడు రీ-రిలీజ్ మూవీస్‌లో బాగా కనిపిస్తోంది.

రాజమౌళిని అందరూ ఓటమి ఎరుగని దర్శకుడు అంటారు. అందులో వాస్తవం ఉంది. ఆయన ఇంతవరకు తీసిన ఏ సినిమా పరాజయం పాలు కాలేదు. అయితే...'సై' మూవీ కాస్ట్ ఫెయిల్యూర్. ఆ సినిమా మేకింగ్‌కు అవసరమైన దాని కంటే ఎక్కువ ఖర్చు చేయడం, వాటిని కాస్తంత ఎక్కువ రేట్లకు అమ్మడంతో కొంతమంది బయ్యర్లు నష్టపోయారు. కానీ, అదేమంత చెప్పుకోదగ్గ నష్టం కాకపోవడంతో ఎవ్వరూ 'సై' ను ఫెయిల్యూర్ మూవీ కింద జమకట్టరు. ఆ సినిమా మేకింగ్ పరంగా మరో స్థాయిలో ఉంటుంది. అందుకే ఈ తరం యువత ఆ సినిమాను తిరిగి థియేటర్లలో చూడాలని కోరుకున్నారు. అలా జనవరి 1న ఎంపిక చేసిన థియేటర్లలో 'సై' ను మరోసారి విడుదల చేశారు. రెండు మూడేళ్ల క్రితం వచ్చి జనాదరణ పొందని 'చేతిలో చెయ్యేసి చెప్పు బావా' చిత్రాన్ని కూడా జనవరి 3న రీ-రిలీజ్ చేశారు. కానీ ఇది రీ-రిలీజ్ మూవీ అనేది జనాలకు తెలియకుండా జాగ్రత్త పడ్డారు. ఇక జనవరి 17న 'పుష్ప-2' మూవీని రీ-లోడ్ వర్షన్ అంటూ మరోసారి జనం ముందుకు మైత్రీ మూవీ మేకర్స్ తీసుకొచ్చారు.

ఫిబ్రవరిలో ఆ రెండు!

సహజంగా ఓ సినిమా విడుదలైన 20 ఏళ్లకో, 30 ఏళ్ళకో రీ-రిలీజ్ చేయడంలో అర్థం ఉంటుంది. కానీ వెంట వెంటనే రీ-రిలీజ్ చేసే పరిస్థితులు కూడా ఇప్పుడు వచ్చేశాయి. నిజానికి గత యేడాది వచ్చిన రామ్ చరణ్ 'ఆరెంజ్', సూర్య 'సూర్య సన్నాఫ్ కృష్ణన్' చిత్రాలను ఈ యేడాది కూడా వాలెంటైన్స్‌డే సందర్భంగా కొన్ని చోట్ల విడుదల చేశారు. అయితే... మొదటి రీ-రిలీజ్‌కు వచ్చిన బజ్ ఈసారి క్రియేట్ కాలేదు. దాంతో అసలు ఆ సినిమాలను ఫిబ్రవరి 14న ప్రదర్శించారో లేదో కూడా తెలియని పరిస్థితి ఏర్పడింది.

మార్చిలో ప్రతి వారం ఓ రీ-రిలీజ్

ఇదిలా ఉంటే... మార్చిలో ప్రతి శుక్రవారం ఓ సినిమా రీ-రిలీజ్ అవుతోంది. 7న ప్రముఖ నిర్మాత 'దిల్' రాజు పుష్కరకాలం క్రితం వచ్చిన తన సూపర్ హిట్ మూవీ 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు'ను తిరిగి విడుదల చేశారు. దీనికి మంచి ఆదరణే లభించింది. అదే వారం మరో పన్నెండు సినిమాలు విడుదలయ్యాయి. కానీ ఏదీ అనుకున్న స్థాయిలో ఆడలేదు. దాంతో కనీసం రీ-రిలీజ్ మూవీస్‌కు అయినా ఓ స్థాయిలో కలెక్షన్స్ వస్తున్నాయని నిర్మాతలు భావిస్తున్నారు. అందువల్లే మార్చి నెలలో ప్రతి వారం ఓ సినిమా రీ-రిలీజ్‌కు సిద్ధమైంది. ఈనెల 14న కార్తి నటించిన తమిళ డబ్బింగ్ మూవీ 'యుగానికి ఒక్కడు' రీ-రిలీజ్ అయ్యింది.

ఇంకో విశేషం ఏమంటే... మార్చి 21న ఒకటి కాదు రెండు సినిమాలు రీ-రిలీజ్ అవుతున్నాయి. అందులో ఒకటి పదేళ్ల క్రితం ఇదే రోజున వచ్చిన నాని, విజయ్ దేవరకొండ మూవీ 'ఎవడే సుబ్రమణ్యం'. వైజయంతి మూవీస్ సంస్థ నిర్మించిన ఈ సినిమాతోనే 'మహానటి, కల్కి 2898 ఎ.డి' చిత్రాల దర్శకుడు నాగ్ అశ్విన్ పరిచయం అయ్యాడు. ఓ చక్కని మెసేజ్ తో వచ్చిన 'ఎవడే సుబ్రహ్మణ్యం' విమర్శకుల ప్రశంసలు పొందింది కానీ కమర్షియల్‌గా భారీ విజయాన్ని అయితే అందుకోలేదు. కానీ ఆ తర్వాత నాగఅశ్విన్ తెరకెక్కించిన రెండు సినిమాలు విజయం సాధించడంతో ఇప్పుడీ సినిమాకు సహజంగానే క్రేజ్ ఏర్పడింది.

అలాగే ప్రభాస్ సినిమాను జనాలు థియేటర్లలో చూసి చూస్తుండగానే పది నెలలు కావస్తోంది. దాంతో ఆయన నటించిన 'సలార్'ను తిరిగి ఈ నెల 21న విడుదల చేయబోతున్నారు. ఇక 28న మంచు విష్ణు, శ్రీను వైట్ల కాంబోలో వచ్చిన సూపర్ హిట్ మూవీ 'ఢీ' రీ రిలీజ్ కానుంది. ప్రభాస్ 'సలార్'కు సీక్వెల్ రావాల్సి ఉంది. అలాగే 'ఢీ'కి కూడా సీక్వెల్ తీస్తామని కొంతకాలంగా మంచు విష్ణు, శ్రీను వైట్ల చెబుతున్నారు. దానికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా చేశారు. ఇలా ఈ యేడాది కనీసం ఓ పాతిక పైగా పాత చిత్రాలు రీ-రిలీజ్ కావడం ఖాయంగా కనిపిస్తోంది.

అరుణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

కడప
నిరసన ర్యాలీ
శ్రీకాకుళం
గుంటూరు
బాపట్ల
చిత్తూరు
విశ్వ హిందూ పరిషత్
పెమకొండ, శ్రీ సత్యసాయి జిల్లా
రాయచోటి శ్రీ వీరభద్ర స్వామి వారి ఉత్సవంలో
హిందువులపై దాడిని,
అక్రమ కేసులను వ్యతిరేకిస్తూ...
నిరసన కార్యక్రమము
10-3-2025: ఉదయం 10.00 గం॥లకు
శ్రీ సత్యసాయి
తూర్పు గోదావరి
విశ్వ హిందూ పరిషత్
కృష్ణా జిల్లా
రాయచోటి శ్రీ వీరభద్ర స్వామి వారి ఉత్సవంలో
హిందువులపై దాడిని,
నిరసన కార్యక్రమము
10-3-2025:
కృష్ణా

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 77 Issue : 21